ఒకప్పుడు ప్రపంచదేశాల్లో సగానికిపైగా ప్రాంతాలను పాలించిన రాజరికవ్యవస్థ ఉన్న రాజ్యం నేడు ఆర్థిక అస్థిరతతో కొట్టుమిట్టాడుతోంది. ఐదేళ్లలోనే నలుగురు ప్రధానమంత్రులను కూడా చవిచూసిన బ్రిటన్‌లో ఆర్థిక సుస్థిరత మచ్చుకైనా కనిపించడంలేదంటే ఎవ్వరికీ నమ్మశక్యంగాలేదు. కానీ వాస్తవానికి ఇదేనిజం. ద్రవ్యోల్బణం ఆ దేశంలో ప్రస్తుతం చుక్కలనంటింది. 41 ఏళ్ల గరిష్టానికి అంటే 11శాతానికిపైగా నమోదైంది. ఒక్కనెలలోనే ఇలా ఉందంటే ధరల పెరుగుదల ఏస్థాయిలో ఉందో అవగతం అవుతుంది. ప్రధానులు మారినప్పుడల్లా ఇచ్చే హామీలు కొన్ని బ్రిటన్ ఆర్థికవ్యవస్థకు చేటుతెస్తున్నాయని చెప్పడంలో ఎలాంటి అనుమానంలేదు.ఆరువారాలు మాత్రమే ప్రధాన మంత్రిగా ఉన్న మాజీ విదేశాంగమంత్రి లిజ్‌ట్రస్ హయాంలో 45శాతం పన్నుల తగ్గింపు వంటి అంశాలు ఎంతో ప్రతికూలతను తెచ్చిపెట్టాయి. మార్కెట్లు ఒక్కసారిగా కుదుపునకులోనయ్యాయి. స్టాక్‌మార్కెట్లకుసైతం భారీ నష్టాలు సంభవించాయి. గతప్రధాని ఇచ్చిన ఎన్నికల హామీ పన్నుల్లో కోతవిధిస్తామన్న భరోసా బ్రిటన్ ఖజానాకు 45 బిలియన్ పౌండ్లమేర భారంగా మారింది. అందువల్లనే ప్రస్తుత ప్రధానిగా పగ్గాలుచేపట్టిన మాజీ ఆర్థికమంత్రి రిషిసునక్ లిజ్‌ట్రస్ విధానాలన్నింటినీ నిలిపివేసారు. పన్నులకోత హామీపై యుటర్న్ తీసుకోవడంతోపాటు ప్రభుత్వ వ్యయాన్ని కూడా తగ్గించేందుకు ఉపక్రమించారు. వ్యయంలో కోత విధించడం ద్వారా 30 బిలియన్ పౌండ్లను ఖజానాకు ఆదాచేయాలన్న లక్ష్యంగా ఉంది. అలాగే పన్నులను పెంచడంద్వారా మరో 24 బిలియన్ పౌండ్లు రాబట్టేయోచనలో ఉన్నారు.ఇక ఇంధన కంపెనీలకు వచ్చే లాభాలపై విండ్‌ఫాల్‌ట్యాక్స్‌ను పెంచాలని కూడా నిర్ణయించారు. వీటన్నింటిద్వారా అప్పటికప్పుడు ఆర్థిక వ్యవస్థ స్థిరపడుతుందని కూడా చెప్పలేం. అయితే ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర కారణంగా బ్రిటన్‌కు ఇంధనభారం పెరిగింది. ఫలితంగా ధరలు ఆకాశాన్ని తాకాయి. మరోపక్క ఇన్వెస్టర్లలో విశ్వాసం కూడా సడలింది. దీనివల్ల విధిగా బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ జోక్యం అనివార్యమైంది. డాలరుతో పౌండ్ విలువలు గరిష్టస్థాయికి క్షీణించిపోవడంవల్లనే సెంట్రల్‌బ్యాంకు జోక్యం చేసుకోవాల్సివచ్చింది. దీనివల్లనే ద్రవ్యోల్బణం పెరగడంతోపాటు సామాన్య,మధ్యతరగతి ప్రజలు పిల్లలకు స్కూళ్లలోఉచిత భోజనం స్కీంను కూడా విస్తరించాలని కోరుతున్నారు. అయితే వనరులు ఇపుడు పరిమితంగా ఉండటంతో రిషి సునక్‌కు బ్రిటన్ ఆర్థికవ్యవస్థను ముందు గాడిలోపెట్టే ప్రధాన బాధ్యతలు భుజానికెత్తుకున్నారని ప్రస్తుత కార్యాచరణ చెపుతోంది. అన్నివిధాలా చర్యలు తీసుకున్నప్పటికీ బ్రిటన్ బడ్జెట్‌లో 40 బిలియన్‌పౌండ్లు లోటు కనిపిస్తోంది. ఈ లోటునుభర్తీ చేసేందుకు ఎగుమతులు పెంచాలి, ఇన్వెస్టర్లలో విశ్వాసం పెంపొందించి పెట్టుబడులను రాబట్టుకోవాల్సిన అవసరంఎంతైనా ఉంది. అలాగే విదేశీ వీసాలు పెంపుతో మేధావులను రప్పించుకోవడంద్వారా ఉత్పత్తిరంగానికి,సేవలరంగానికి మరికొంత ఊతం ఇచ్చే విధంగా సునక్ ప్రణాళికలు ఉండాలి. ప్రస్తుతం బ్రిటన్ ఆర్థిక ఉత్పత్తి అంటే రాబడులపరంగా భారీగా పతనం అయింది. మూడోత్రైమాసికంలోనే 0.2శాతంగా ఉంది. మరోరెండేళ్లపాటు మాంద్యం అంచున బ్రిటన్ ఆర్థిక వ్యవస్థ కొనసాగుతుందని సెంట్రల్ బ్యాంక్ ఇప్పటికే ప్రకటించింది. ప్రభుత్వ రుణాన్నికూడా తగ్గించాల్సిన అవసరం ఉంది.కొవిడ్ అనంతర పరిణామాలతో జిడిపిలో 98 శాతం ప్రభుత్వ రుణమేఉంది.అందువల్లనే ఇపుడు కార్పొరేట్ రంగంపై దృష్టిపెట్టారు.25నుంచి 35శాతం వరకూ పెంచేందుకు నిర్ణయించారు.2024నుంచి 2028 వరకూ పెంచితే కొంత ఊరట కలుగుతుంది. అలాగే విద్యుత్ ఉత్పత్తిదారులు కూడా కొంత తాత్కాలిక సుంకం 45 శాతం చెల్లించాల్సి ఉంటుంది.ఈపన్నుల రూపంలో వచ్చే ఏడాది 14 బిలియన్ పౌండ్లు పెరుగుతాయని అంచనా. మొత్తంగా ఆర్థికవ్యవస్థ క్రమేపీ కోలుకోవాలంటే ప్రస్తుతం బడ్జెట్‌లో మార్పులు కోతలు అనేకం రావాలి. అత్యవసరంగా 30 బిలియన్ పౌండ్లు ప్రభుత్వ వ్యయంలో కోత విధించడంతోపాటు పన్నులపెంపు ద్వారా 24 బిలియన్ పౌండ్లు రాబట్టే ప్రణాళికలతో బడ్జెట్ రూపొందించారు. ఈ పన్నులపెంపు మొత్తం సంపన్నులపైనే ఉంటుండటంతో కొంతమేర ప్రజలనుంచి ప్రస్తుత ప్రధానిపై నిరసన తగ్గే అవకాశం కూడా లేకపోలేదు. బడ్జెట్ పార్లమెంటు ఆమోదం పొందడంతోపాటు ప్రజామోదం కోసం కొన్ని సంక్షేమాలు కూడా తప్పనిసరి అవుతాయి. ఇన్వెస్టర్లలో విశ్వాసం పెరిగితేనే మళ్లీ భారీస్థాయి పెట్టుబడులను రాబట్టుకోవచ్చు.ఇపుడున్న పరిస్థితుల్లో ఇంధన కంపెనీలు మినహా బ్రిటన్‌లో మరెవ్వరికీ ఆశించినస్థాయిలో ఆర్థిక పరిపుష్టి కూడా లేదని తెలుస్తోంది. అలాగేబ్రిటన్ గడచిన 15ఏళ్లుగా రుణభారం తగ్గించుకోవాలని చూసినా ఎక్కడా తగ్గలేదు. ఆదేశ జిడిపిలో రుణనిష్పత్తి 98శాతానికి చేరిందంటే ఎంతమేర రుణభారం పెరిగిందో అవగతం అవుతోంది. గతపాలకుల నిర్వాకాలవల్ల కొంత యూరోపియన్ యూనియన్ దేశాలనుంచి బ్రిటన్ నిష్క్రమించడం ద్వారా మరికొంత ఆర్థిక వ్యవస్థ కుదేలయిందని చెప్పాలి. బ్రెగ్జిట్ అనంతర పరిణామాలు బ్రిటన్ ఆర్థికవ్యవస్థను మరింత కృంగదీసాయని చెప్పకతప్పదు.వీటితోపాటు కొవిడ్ పర్యవేక్షణ అనంతరం ప్రభుత్వ విధానాలుకూడాకొంతకారణం అయితే రాజకీయ అనిశ్చితికూడా ఆర్థికమాంద్యం ఏర్పడటానికి కొంత తోడైంది. ఈనేపథ్యంలో ప్రధాని రిషిసునక్ రూపొందించే బడ్జెట్ దేశ ఆర్థిక వ్యవస్థ స్థిరత్వానికి దోహదంచేసేదిగా ఉండాలి. ఆర్థికరంగంలో అనుభవజ్ఞుడైన సునక్ ఆ దిశగా త్వరత్వరగా అడుగులువేస్తేనే ప్రపంచదేశాల్లో బ్రిటన్ ప్రతిష్టను కూడా ఇనుమడింపచేసుకున్నవారవుతారనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు.

ప్రపంచంలోని అన్ని మతాల వారూ తమ ఉమ్మడి లక్ష్యమైన శాంతికోసం ఏకమైతే, మనం కోల్పోయేది పక్షపాత వైఖరే తప్ప మరేదీకాదు.



ఎల్.ఎం.సింఘ్వి

ఎంత సారవంతమైన క్షేత్రమైనప్పటికీ దున్నకపోతే గుట్టలు, ముళ్లపొదలే మొలుస్తాయి. మానవుని మనస్సు కూడా అంతే.



అవిలా సెయింట్ థెరిస్సా

## ప్రజావాక్కు

### అనర్హులకు పథకాల అమలు ఆపాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం అనేకసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది. రాష్ట్ర బడ్జెట్‌లో అధికభాగం సంక్షేమ కార్యక్రమాలకే కేటాయిస్తున్నారు. దీంతో గతమూడేళ్లుగా ప్రజల స్థితిగతులను కొంతమేర మెరుగుపడ్డాయి.అర్హులకు సంక్షేమపథకాలు అందించడంలో అధికారులు,ఉద్యోగులూ, ప్రజాప్రతినిధులు పనిచేస్తున్నారు. కానీ కొంత మేర అనర్హులు కూడా సంక్షేమ పథకాలు అందుకోవడానికి ప్రయత్నించడం జరుగుతుంది. దీంతో ఆసలైనఅర్హులకు సంక్షేమపథకాలు అందకుండా బోగస్ సర్టిఫికెట్లు సమర్పించిన వారికి, అధికార పార్టీకి చెందిన పలుకుబడి కలిగిన వారికి అడ్డదారిలో సంక్షేమ పథకాలు అందుతున్నాయి. ఇటువంటి వాటిని ప్రభుత్వంపటిష్టమైన చర్యలు తీసుకొని అనర్హులకు సంక్షేమ పథకాలు అమలు ఆపాలి. దీనిలో భాగంగా దివ్యాంగ పెన్షన్లను పరిశీలించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.అయితే దివ్యాంగపెన్షన్లు అర్హులకే అందుతున్నాయా? లేదా? అనేది ఆరా తీయనున్నారు. సంక్షేమ పథకాలు అవసరమైన వారికి మాత్రమే అందేలా చూడాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు

### పాలకులకు తగునా?

దేశ ప్రధాని విశాఖ పర్యటన సందర్భంగా జరిగిన బహిరంగ సభకు రాష్ట్రపాలకులు వేలాదిజనాన్ని బలవంతంగా బస్సులు ఏర్పాటు చేసి మరీ తరలించారు. అలా వచ్చిన జనానికి పాచిపోయిన బిర్యాని సరఫరా చేయడం, వారు తినలేక రోడ్ల మీద పారేయడం పత్రికలోచూశాం. ప్రజల నేతల సభలకు స్వచ్ఛందంగారావాలి. కానీ ఇలాభయపెట్టి, ప్రలోభపెట్టి తీసుకురావడం ఎంతవరకు సబబు? రెక్కాడితే గానీ డొక్కాడని పేద ప్రజలనుపథకాలను రద్దుచేస్తామని బెదిరించి తీసుకురావాల్సిన అవసరం ఏముంది? ప్రధానిని ప్రసన్నం చేసుకోవడం కోసం ఈ విధంగా ప్రజలను ఇబ్బందులపాలు చేస్తారా? ఇలాంటి తప్పుడు పనులకా ఓట్లు వేసి గెలిపించింది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### టిఆర్టీకి ఆర్థికశాఖ మోక్షమెప్పుడు?

పన్నెండువేల ఉపాధ్యాయ ఖాళీలనుభర్తీచేస్తామని పదేపదే ప్రకటనలు ఇచ్చినప్రభుత్వం టెట్‌ముగిసి ఐదునెలలు పూర్తి అయినా టిఆర్టీ నోటిఫికేషన్‌కి ఇంతవరకు ఆర్థికశాఖ అనుమతి ఇవ్వకపోవడం శోచనీయం. నాలుగు లక్షల మంది అభ్యర్థులుటిఆర్టీనోటిఫికేషన్ కొరకుఎదురు చూస్తున్నారు. వివిధ ఉద్యోగాలకు అనుమతులు ఇస్తూ టిఆర్టీని పక్కన పెట్టడం సరికాదు. ఆర్థికశాఖ ఉత్తర్వులు జారీ చేయాలి.

-రావుల రామ్మోహన్ రెడ్డి, వెల్దండ, జనగాం జిల్లా

### క్యూఆర్‌కోడ్‌తో అక్రమాలు ఆగేనా?

డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లపై క్యూఆర్ కోడ్‌ను తీసుకువస్తున్నట్లు కేంద్రం కీలకనిర్ణయం తీసుకుంది. ఈనిర్ణయంతో గ్యాస్ బ్లాక్ మార్కెటింగ్, సిలిండర్లదొంగతనాలకు అడ్డుకట్ట వేయవచ్చునని ప్రభుత్వంభావిస్తుంది.క్యూఆర్‌కోడ్‌ను సెల్‌ఫోన్ సాయంతో స్కాన్‌చేసి వెంటనే స్క్రీన్‌పై సిలిండర్లకు సంబంధించిన పూర్తి సమాచారం అనగా సిలిండర్ బరువు,గడువు తేదీ, పంపిణీదారుడు, డెలివరీ బాయ్ తదితర వివరాలను చూడవచ్చు. క్యూఆర్ కోడ్ విధానం అక్రమ వినియోగాన్ని కొంతవరకు అడ్డుకుంటుంది. కానీ అక్రమవినియోగాన్ని పూర్తిస్థాయిలో అడ్డుకోవాలంటే సంబంధిత అధికారులు తరచుగా దాడులు నిర్వహించి అక్రమ వినియోగదారులపై కేసులు నమోదు చేయడం, సంబంధిత సిలిండర్ల పంపిణీ చేసిన గ్యాస్ ఏజెన్సీ గుర్తింపును రద్దు చేయడం లాంటి కఠిన నిర్ణయాలు తీసుకోవాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ద్వంద్వ ప్రమాణాలు తగదు!

అమరావతి రైతుల పాదయాత్ర నుంచి ప్రతిపక్ష నేతల పర్యటనల వరకు రాష్ట్ర పోలీసులు పలురకాల ఆంక్షలు విధించడం, అనుమతుల్లేవని కేసులు నమోదుచేయడం చూస్తున్నాం. అయితే పోలీసుల అనుమతితో,కోర్టుఆదేశాలతో చేస్తున్న యాత్రలకు, పర్యటనలకు అధికారపక్షంవారు అడ్డంకులు సృష్టిస్తుంటే పోలీసులు మౌనం వహిస్తున్నారు. నందిగామలో ప్రతిపక్ష నేత పైకి రాళ్లు విసిరినా చోద్యంచూస్తూ, ఎటువంటి చర్యలు తీసుకోకపోగా వక్రభాష్యాలు చెబుతున్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు.ఇలా ద్వంద్వప్రమాణాలు పాటిస్తే మూల్యం చెల్లించుకునే రోజు వస్తుంది. అప్పుడు ప్రస్తుత పాలకులు వీరిని కాపాడగలరా? బాధితులు ప్రైవేటు కేసులు పెడితే ఉద్యోగాలు కూడా పోతాయన్న వాస్తవాన్ని పోలీసులు గుర్తెరగాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### మహనీయుల చిత్రపటాలను ఏర్పాటు చేయాలి

దేశవ్యాప్తంగా,రాష్ట్రవ్యాప్తంగా ఎందరో మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలు జరుపుకోవడం మన సాంప్రదాయం.ఈవేడుకలు ప్రభుత్వసంస్థలు, పాఠశాలలు, పోలీసు స్టేషన్లు, వివిధశాఖాపరమైన కార్యాలయాల్లో కూడా వేడుకలు నిర్వహించుకోవడం ఆనవాయితీ. గాంధీ జయంతి, అంబేద్కర్ జయంతి వేడుకలు ఇలాచెప్పుకుంటూపోతే ఎందరో మహనీయులు స్వాతంత్ర్య సమరయోధులజయంతి వర్ధంతి వేడుకలు నిర్వహిస్తారు.మరి పూర్తిస్థాయిలో అన్ని కార్యాలయాల్లో ఆ మహనీయుల చిత్రపటాలు ఉన్నాయా? అనేసందేహం అందరిని విస్మయానికి గురిచేస్తోంది.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆకస్మిక నిరసనలతో సామాన్యుల పాట్లు!

*ప్రధానమంత్రికే ఇలాంటి సంఘటన జరిగిందంటే మామూలు జనం పరిస్థితి ఏమిటి?తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడంలో తప్పులేకపోవచ్చు. కానీ అందుకుఒక పద్ధతి ఉండాలి. దాన్ని ఆచరించాలి. అంతేకాని తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తామనడం సమంజసంకాదు. ప్రజలను ఇబ్బంది పెట్టడం ఏరకంగా చూసినా న్యాయం కాదు. పేద, మధ్యతరగతి ప్రజల్లో ఈ ఆకస్మిక రాస్తారోకోలపట్ల అసహనం పెరుగుతున్నది. వినడానికి కటువుగా అనిపించినా ఇది వాస్తవం.*

**దామెర్ల సాయిబాబ**

ఎందరో నాయకులు, మహానుభావులు ఆత్మబలిదానంతో, త్యాగాలతో నిర్విరామకృషితో సాధించిపెట్టిన సమ్మె, రాస్తారోకో,ధర్నాలాంటి నిరసన కార్యక్రమాలు జరిపే హక్కు సామాన్యుల జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నది. ఒక నియమ నిబంధనలు అంటూ లేకుండా ఎవరికివారు, ఎక్కడపడితే అక్కడ, ఎప్పుడు పడితే అప్పుడు ఈ కార్యక్రమాలు చేపడుతుండడంతో మామూలు ప్రజలు అల్లాడిపోతున్నారు. అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యల పరిష్కారంకోసం ముందుగా ప్రకటించి సమ్మెలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించడంలో కొంత అర్థం ఉంది. చర్చల ద్వారా తమ సమస్యల పరిష్కారం కానప్పుడు మరో దారి లేనప్పుడు సమ్మె మార్గాన్ని ఎంచుకోవడంలో తప్పులేకపోవచ్చు. కానీ చెప్పాపెట్టకుండా అకస్మికంగా ఇలాంటి కార్యక్రమాలు చేపడితే సాధారణ ప్రజలు ఎంతటి ఇబ్బందులకు గురవుతున్నారో పట్టించుకోవడం లేదు.ఈ సంస్కృతి గతంలో నగరాల్లోనే ఉంది. ఇప్పుడు గ్రామాలకు కూడా పాకిపోయింది. తమ గ్రామంలో వీధి లైట్లు వెలగడం లేదని, మురికి కాలువ నిర్మించలేదనో రోడ్లపైకి వచ్చేస్తున్నారు. గంటల తరబడి జాతీయ రహదారులపైనే ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. ఇందువల్ల ప్రయాణికులు పడుతున్న కష్టాలు,ఇబ్బందులు పట్టించుకోవడం లేదు. అత్యవసరంగా ఆస్పత్రులకు వెళ్లేవారు, సుదూర ప్రాంతాలకు, దూరప్రాంతాలకు వెళ్లేందుకు టిక్కెట్లు ఎంతో ముందుగా బుక్ చేసుకొని సకాలంలో రైల్వే స్టేషన్‌కు చేరుకోవాలని తపన పడుతున్నవారు, విమాన ప్రయాణికులు, కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు, విద్యాలయాలకు వెళ్లే విద్యార్థులు ఇలా ఒక్కరేమిటి రాస్తారోకోలో ఇరుక్కున్న లక్షలాది మంది పడే మానసిక ఒత్తిడి వర్ణనాతీతం. గతంలో కేరళ హైకోర్టు,సుప్రీంకోర్టు కూడా ఈ ఆకస్మిక ఆందోళనపట్ల అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఇక ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయినప్పుడు ఇలాంటి సంఘటనలు జరుగుతుంటాయి. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై ప్రభుత్వందృష్టికి తీసుకువెళ్లితే చర్యలు తీసుకుంటుందన్న నమ్మకం ఉంటే బాధితులు అలా వ్యవహరించరు. ఇలాంటి దాడులు జరగడంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందన్న నమ్మకం డాక్టర్లలో ఉన్నా సమ్మెదారి తప్పదు. సమ్మె చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తే తప్ప తమకు భద్రత లేదని, భవిష్యత్‌లో దాడులు మరింత పెరిగి ఉద్యోగం చేయడం కూడా కష్టం అవుతుందని, భయాందోళనలే వారిని సమ్మెలకు దించుతున్నాయి.ప్రభుత్వ ఆస్పత్రుల పరిస్థితి అలా వుంటే ప్రైవేట ఆస్పత్రులు కొన్ని తమ డాక్టర్లను రక్షించుకునేందుకు రక్షణ వల యాలను ఏర్పాటు చేసుకున్నాయి. బౌన్సర్లను నియమించు కున్నారు. ప్రభుత్వ అనుమతితో నియమించారా లేక వారికై వారు నియమించుకున్నారా అనేది వేరే విషయం.అక్కడ వారి అవసరం వారిది. ఇక ఈ సమ్మెలు, నిరసన కార్యక్రమాల ఆవిర్భావానికి ఎంతో సుదీర్ఘ చరిత్ర ఉంది.రాజులు, సంస్థానాలు, పెత్తందారుల, దోపిడీలకు గురవుతూ కట్టుబానిసలుగా జీవనం సాగిస్తున్న రోజు ల్లో 1853లో ఆంగ్లేయులు ఇండియాలో రైలుమార్గాన్ని వేయ డంతో పరిశ్రమలు, వ్యాపార సంస్థలు ఆరంభమై వాటితోపాటు కార్మికవర్గం పుట్టింది. 1857లో విద్యుత్‌తోపాటు పారిశ్రామికీకరణ కార్మికవర్గం కూడా ఊపిరి అందుకుంది. అప్పట్లో కార్మికులు ప్రయోజనాలను ఉద్దేశించిన చట్టాలు ఏమీ లేవు. యజమాని చెప్పిందే వేదం. పదహారు నుంచి పద్దెనిమిది గంటలు చేయాల్సిందే. 1858లో దేశంలో బ్రిటిష్ ప్రత్యక్ష పాలన ప్రారంభం

**ఒక్క మాట**

కావడంతో భారతీయ కార్మికుల కోసం 1859 వర్క్‌మెన్ బ్రీచ్ ఆఫ్ యాక్ట్ , 1881, ఫ్యాక్టరీ చట్టాలు అమలులోకి వచ్చాయి. ఇది భారతదేశానికి సంబంధించినంతవరకు తొలికార్మిక చట్టం. దీంతో కార్మికులకు కొంత స్వేచ్ఛ లభించింది. కానీ ఆశించిన మేరకు పరిస్థితులు మెరుగుపడలేదు. 1890లో బెర్లిన్‌లో జరిగిన అంతర్జాతీయ కార్మిక మహాసభ భారతదేశంలో ఉన్న కార్మికుల పరిస్థితులను మెరుగుపరచాలని తీర్మానించింది. అప్పటికే చట్టపరంగా సంఘాలు ఏర్పాటు చేసుకునే అవకాశం లేకపోయినా లోకమాన్య బాలగంగాధర్ తిలక్‌కు బ్రిటిష్ పాలకులు ప్రవాస శిక్ష విధించడంతో ముంబాయిలో కార్మిక లోకం సంఘటితమై తీవ్ర నిరసన తెలిపింది.సంఘటిత నిరసన సమ్మె అలా ఆరంభమైంది. ఆ తర్వాత ధరలు విపరీతంగా పెరిగినా, జీతాలు పెంచకపోవడంతో 1919లో దేశంలో మొదటిసారి వేతనాల కోసం సమ్మె ప్రారంభమైంది.1920లో 'ట్రేడ్ ఆఫ్ డిస్‌ప్యూట్ యాక్ట్' అమలులోకి వచ్చింది. అదే యేడాది అక్టోబరు 30 లాలాలజపతిరాయ్ నాయకత్వంలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏర్పాటు అయింది. 1926లో కొత్త కార్మిక చట్టానికి రూపకల్పన చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇదే చట్టం పారిశ్రామిక వివాదాల చట్టంగా రూపాంతరం చెందింది. ఇలా ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా సమ్మె ఇతర నిరసన కార్యక్రమాలు చేపట్టి హక్కులు అందించింది. కానీ ఆనాటి సమ్మెలు కానీ, నిరసనలకు కానీ, ధర్నాలకు కానీ ప్రజా మద్దతు ఎంతో ఉండేది. కానీ రానురాను పరిస్థితి మారిపోతున్నది. ఈ హక్కును కొందరు దుర్వినియోగం చేస్తున్నారేమోనని పిస్తున్నది. నలుగురు కూడి సొంత సమస్యల కోసం రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహిస్తున్నారు. మొన్న ఈ యేడాది జనవరిలో ఊహించని విధంలో ఏకంగా దేశప్రధాని నరేంద్రమోడీ ఈ ఆకస్మిక రాస్తారోకోలో ఇరుక్కుపోయారు.జనవరి మొదటివారంలో పంజాబ్‌లోని కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న మోడీకి అనూహ్యపరిణామం ఎదురైంది. బహుశా భారతదేశ చరిత్రలో ఏ ప్రధానికి ఇలాంటి అనుభవం జరిగి ఉండకపోవచ్చు. పంజాబ్‌లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు బఠిండా విమానాశ్రయంలో దిగారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో ఫిరోజ్‌పూర్‌లోని హుసేనీవాలాకు వెళ్లాల్సి ఉంది. అక్కడ ర్యాలీలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించాల్సి ఉంది. అయితే ఆయన హెలికాప్టర్ ప్రయాణానికి వాతావరణం అవరోధంగా నిలిచింది. ఇరవై నిమిషాల పాటు విమానాశ్రయంలోనే వేచిచూశారు. వాతావరణం ఏమాత్రం మెరుగుపడకపోవడంతో రోడ్డుమార్గంలోనే హుస్సేనీ వాలాకు వెళ్లాలనిభావించారు. ప్రధాని భద్రతా అధికారులు ఈ సమాచారాన్ని పంజాబ్ పోలీసులకు అందించారు. ఆ రాష్ట్ర డిజిపి నుంచి రోడ్డుమార్గం భద్రతా ఏర్పాట్లకు సంబంధించిన అనుమతులు (క్లియరెన్స్) రావడంతో ప్రధాని బయలుదేరారు. గమ్యస్థానం మరో ముప్పై నిమిషాల్లో చేరుకుంటుందన్న దశలో ప్రధాని కాన్వాయి సమీపంలోని వంతెనపైకి చేరుకున్నది. ఆ సమయంలో ఆకస్మాత్తుగా వందమందిపైగా రైతులు ఆ మార్గాన్ని దిగ్బంధించారు. ఎంతకీ పరిస్థితి మెరుగుపడకపోవడంతో పదిహేను, ఇరవైనిమిషాలు రోడ్డుపైనే వేచి చూసిన ప్రధాని తిరిగి విమానాశ్రయం చేరుకొని కార్యక్రమాలు రద్దు చేసుకొని తిరిగి ఢిల్లీకి వెళ్లిపోయారు. ఈ సంఘటనపై కేంద్రహోంశాఖ తీవ్రంగా స్పందించింది. ఇప్పటి వరకు దర్యాప్తు ఏమైందో, ఎవరిపై చర్యలు తీసుకున్నారో తెలియదు. ప్రధానమంత్రికే ఇలాంటి సంఘటన జరిగిందంటే మామూలు జనం పరిస్థితి ఏమిటి?తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడంలో తప్పులేకపోవచ్చు. కానీ అందుకుఒక పద్ధతి ఉండాలి. దాన్ని ఆచరించాలి. అంతేకాని తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తామనడం సమంజసంకాదు. ప్రజలను ఇబ్బంది పెట్టడం ఏరకంగా చూసినా న్యాయం కాదు. పేద, మధ్య తరగతి ప్రజల్లో ఈ ఆకస్మిక రాస్తారోకోలపట్ల అసహనం పెరుగుతున్నది.

# జి20.. శాంతిని సాధించగలదా?

**కనుమ ఎల్లారెడ్డి**

జి20 దేశాల కూటమి అతిపెద్ద కూటమి. ఇందులో అభివృద్ధి చెందిన చెందుతున్న దేశాలు ఉన్నాయి. వీటిలో అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా,ఫ్రాన్స్, జర్మనీ, భారత్, ఇండోనేషియా, ఇటలీ, జపాన్, దక్షిణకొరియా, మెక్సికో, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణ ఆఫ్రికా, టర్కీ,బ్రిటన్, అమెరికా, యూరోపియన్ యూనియన్ ఉన్నాయి. దీనిలో భారత్, టర్కీ, మిగిలిన దేశాల కంటే వెనుకబడి ఉన్నాయి. ఈ కూటమిలో అత్యంత ధనిక దేశం అమెరికానే. ఇటీవలే జి-20 దేశాల సదస్సు ఇండోనేషియాలో జరిగింది.ఇండోనేషియా రాజధాని బాలిలో జి-20 దేశాలు కొలువు తీరాయి. జి.-20దేశాలు ఒక హోదాలో పోటీపడతాయి. కాని నిర్ణయాలు ఎంతవరకు అమలు అవుతాయో చెప్పలేం. వివిధ నాయకుల ప్రసంగాలు వింటుంటే ఈ సదస్సు సహకారం బాగుందేమో అనిపిస్తుంది. అయితే ఈ సదస్సుకు రష్యా అధ్యక్షుడు పుతిన్‌రాకపోవడం పెద్దలోటు. ముఖ్యంగా భారత్, చైనా, అమెరికా దేశాల ప్రసంగాలే ఆలోచించదగ్గవిగా ఉన్నాయి. మిగతా దేశాలు ఐక్యతతో జి-20 విధానాలు అన్నీ అమలు పరుస్తాం అని ఉద్ఘాటించారు బాగానే ఉంది. అయితే తొమ్మిది నెలలుగా సాగుతున్న రష్యా, ఉక్రెయిన్ యుద్ధంపై కేవలం భారత్ ఒక్కటే గళం విప్పింది. తన అభిప్రాయాన్ని దృఢంగా చెప్పింది.మిగతా దేశాలు యుద్ధం పరిసమాప్తి కావాల్సిందేనని తీర్మానించాయి. ఇక్కడ చైనాపోకడ నమ్మేటట్టుగా లేదు. అంతర్జాతీయ సహకారం ఉండాలని నినదించడం మంచిదే కానీ ఆచరణలో ఎక్కడ? అందరితో మంచి సంబంధాలు, పరస్పర సహకారం కొనసాగించడం మా లక్ష్యం అని చెబుతూనే ఇరుగుపొరుగు దేశాలపై విషం చిమ్మడం దానికి అలవాటే. జి-20 సదస్సులో చైనా పిలుపు ఎవరు పట్టించుకోలేదు. ఎందుకంటే చైనా ఒకటి చెప్పి మరొకటి చేస్తుందని సభ్య దేశాలకు తెలుసు. సదస్సులో పర్యావరణ పరిరక్షణకు అందరూ బద్దులు కావాలనే అభిప్రాయంగా ఉంది. అదే కోవలో రష్యాని భారత్ తప్ప ఏ దేశం హెచ్చరించకపోవడం, యుద్ధాన్ని మనమంతా ఆపాలని ఉక్రెయిన్,రష్యా శాంతి అవలంభించాలని గట్టిగా దృఢంగా పిలుపు ఇచ్చి ఉంటే బాగుండేది. జి-20 సదస్సు అంతా కేవలం మొక్కుబడిగా సాగినట్లు ఉంది. ఒక్కో దేశం ఒక్కో అభిప్రాయాలను వెలువరించాయి. కరోనా నుంచి ఇప్పుడిప్పుడే ప్రపంచం బైటపడుతోందని, కరోనా సమయంలో




దేశాలు ఆర్థిక అస్థిరత పొందాయని వాటి అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు బాగానే ఉంది. అయితే ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధక్రీనీడలు అలుముకున్నాయి. ప్రపంచం వినాశకర రీతిలో పయనిస్తోందని చెప్పాయేకాని, యుద్ధం ఆగాలని చెప్పలేదు. భారత్ ఒక్కటే నేటి యుగం యుద్ధాలదికాదు అని పుతిన్ హితవు పలకడం దానికి విశేష ప్రాధాన్యత లభించడం గొప్ప విషయం. అసలు జి-20 దేశాలన్నీ యుద్ధాన్ని గర్హించి ఉంటే బాగుండేది. జి-20లో ఇది అత్యంత ప్రాధాన్యమైన విషయం. మిగతా దేశాలు పర్యావరణ పరిరక్షణకు నినదించాయి. పర్యావరణానికి తమవంతు కృషి కొనసాగిస్తామని జి-20 దేశాలు ఐక్యంగా ప్రకటించాయి. బైడెన్ మాట్లాడుతూ ఏ దేశంతో పోటీ అయినా అది ఆరోగ్య పరంగా సాగాలని, సంక్షోభానికి దారితీయకూడదని ఉద్ఘాటించారు. ప్రచ్ఛన్నయుద్ధం అనేది నేటి కాలానికి తగదని దేశాలు సూటిపోటి మాటలు విసురుకోకుండా ఐక్యంగా ఉండాలనేదే మా అభిమతం అని బైడెన్ చెప్పినా అది ఒక నీటిమూటగా ఉంది. కానీ సరైన స్పందన లేదు. సదస్సులో నాయకులు చెప్పిన మాటలు ఎంత వరకు అమలు అవుతాయో చూడాలి. కేవలం సదస్సు ఆర్భాటంగా జరిగితే దానికి విలువ ఉండదు. బాలిలో ఎక్కువగా భారత్ చెప్పిన అంశాలే కీలకమైనవి. ఆహార భద్రత, ఎరువుల కొరత, ఉగ్రవాదదాడులు వీటికి దేశాలు అన్నీ మద్దతు ప్రకటించడం ముదావహం. భారత్ ఎప్పుడూ ఏ దేశాన్ని ఆక్రమించాలని, దాడులు చేయాలనే ఆలోచనలతో ఉండదని శాంతి భారత్ లక్ష్యం అని దానికి కట్టుబడి ఉంటుందని, ఆ మాట అలుసుగా తీసుకొని దాడులు చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, గట్టిగా హెచ్చరించి, పరోక్షంగా చైనాకు చురకలు అందించింది. దేశాల సార్వభౌమాధికారం కాపాడటంలో భారత్ ముందువుంటుందని చెప్పింది. వచ్చే యేడాది జి-20 అధ్యక్ష బాధ్యతలు భారత్ స్వీకరించడంలో గురుతర బాధ్యత ఉందని అన్ని దేశాలతో సమన్వయంతో ముందుకు సాగుతూ, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని భారత్ వక్కాణించింది. ఈ దిశలో బైడెన్ మాట్లాడుతూ నాయకుడు మంచి ఉత్తమ రాజనీతిజ్ఞుడు అయితే ఆ దేశం ఎదుర్కొనే సమస్యలు పరిష్కరించి వాటికోసం కృషి చేయాలని చెప్పారు. ప్రస్తుతం ప్రపంచం ముందు ఎన్నో సవాళ్లు ఉన్నాయి. ప్రతిదేశం ఏదో ఒక సమస్యను ఎదుర్కొంటూనే ఉంది. వీటికి పరిష్కారం ఆలోచించాలి. ముందు రష్యా, ఉక్రెయిన్ యుద్ధం నిలుపుదల చేయాలి అని సభ్యదేశాలు ఒకే మాటమీద నిలబడిఉంటే బాగుండేది. ఈ దిశలో భారత్ ఒక్కటే యుద్ధం ఆగాలని చెప్పడంచూస్తే భారత్‌కు ఉన్న తెగువ,ధైర్యం ఇతర దేశాలకు లేదా అనే సమస్య ఉత్పన్నమవుతోంది.బాలి సదస్సుమొక్కుబడిగా ఉంటే తదుపరి జి-20 దేశాల సదస్సుకు భారత్ నాయకత్వం ఓ విజయ సూచికగా ఉంటుంది. ●

# ప్రమాద ఘంటికలు మోగిస్తున్న పర్యావరణం

**రావుశ్రీ**

మానవుడి స్వార్థం చివరికి మానవుని మనుగడకే ప్రమాదం తెచ్చే పరిస్థితి కనిపిస్తోంది. హ్యూమన్ ఓవర్ నాన్-హ్యూమన్ (జంతువులు)పై చేస్తున్నస్వారి ప్రతిఫలమే పర్యావరణ వ్యవస్థను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. 'ది వరల్డ్ వైల్డ్‌లైఫ్ ఫండ్ లివింగ్ ప్లానెట్' రిపోర్టు -2022 ప్రకారం 1970 నుంచి నేటివరకూ సుమారు 69శాతం వివిధ జంతుజాతులు అంతర్థానం అయినట్లు తెలిపింది. దీనికంతటికి కారణం మానవుని చేష్టలే. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నివాసాలు, నిర్మాణాలు,రోడ్ల విస్తరణ, రైల్వేలైన్ నిర్మాణం, పర్యాటకం అభివృద్ధి పేరుతో రకరకాల రిసార్ట్స్ నిర్మాణాలు, పారిశ్రామికీకరణ పేరుతో పలు ప్రాంతాల్లో పరిశ్రమలు స్థాపించడానికి ఎన్నోవేల ఎకరాల అడవులను ధ్వంసంచేయడంతో అనేకరకాల జంతుజాలం, మొక్కలు, పక్షులు,సహజ సౌందర్య ప్రాంతాలు కనుమరుగు అవుతున్నాయి. మానవుని భవిష్యత్తు పెనుప్రమాదంలో పడేస్తున్నాయి. ఇప్పటికే గ్లోబల్ వార్మింగ్ కారణంగా శీతల దేశాలుకూడా అధిక ఉష్ణోగ్రతలతో సతమతం అవుతున్నాయి. తాజాగా కెనడా, అమెరికా దేశాల్లో ప్రజలు ఈ బాధలు అనుభవించిన సంఘటనలుచూశాం. అదేవిధంగా ఉత్తరాఖండ్‌లో వరదలు, ఇటీవల కేరళ,తమిళనాడు, తెలంగాణాలో వరదలు, అకాల వర్షాలు చూస్తూనే ఉన్నాం. ఇక తరచూ వడివడిగా వాతావరణ మార్పులు జరుగుతున్నాయి. అప్పటికిఅప్పుడే కుంభవృష్టి వానలు, వరదలు. కాలాలతో నిమిత్తం లేకుండా ఎండలు, వర్షాలు ఇదీ నేటి ప్రపంచంలోని వాతావరణ పరిస్థితి. దీనికంతటికి కారణం మానవుని స్వార్థం కోసం, అభివృద్ధి పేరుతో సృష్టిస్తున్న పర్యావరణ విధ్వంసం. ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాలు అభివృద్ధి పేరుతో, ఆధిపత్యం కోసం పర్యావరణ వ్యవస్థను ప్రమాదంలో పడేస్తున్నాయి.తరచూ వివిధ దేశాల మధ్యఘర్షణలు తాజాగా రష్యా,ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్ దాడులు అనేక చోట్ల బాంబులవర్షం, తుపాకీ కాల్పులు, క్షిపణులు ప్రయోగం, దాడులు, పండుగలు పేర బాణాసంచా కాల్చుట, పంటపొలాల్లో మిగులు చెరకును కాల్చుట, విద్యుత్ ఉత్పత్తిలో బొగ్గువాడుట, వివిధ ప్లాస్టిక్ వ్యర్థాలను కాల్చడం, వాహన వినియోగం,ఎలక్ట్రానిక్ పరికరాలు వాడుట ద్వారా ఉత్పత్తి అయ్యే రేడియేషన్, ఆహార పదార్థాలు వృధా ఇటువంటి అంశాలు అన్నీ మొత్తం పర్యావరణాన్ని సర్వనాశనం చేస్తూ భవిష్యత్తులో మానవుని, సమస్త జంతుజాలం మనుగడను ఈ భూమి మీద లేకుండా చేస్తున్నారు. ఇప్పటికే అనేక మంది వివిధరోగాలతో దాదాపు అన్ని ప్రైవేట్, ప్రభుత్వ ఆస్పత్రుల చుట్టూ తిరుగుతూ



సమయాన్ని, ఆదాయాన్ని, డబ్బును ఖర్చుపెడుతున్న వైనం చూస్తూనే ఉన్నాం.అయినప్పటికీ, సరిదిద్దే చర్యలు, పాటించవలసిన జాగ్రత్తలు తీసుకోకుండా ఉండుట దేనికి సంకేతం? పౌర సమాజమా మేలుకో.నాకెందుకులే అనే సంకుచితభావాలకు స్వస్తి పలకండి.పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించాలి. వెయ్యి మైళ్ల ప్రయాణం అయినా, ఒక అడుగుతో ప్రారంభం అవుతుంది అంటారు. అలాగే పర్యావరణ పరిరక్షణ కూడా ప్రతీ ఒక్కరూ నుంచి ప్రారంభం కావాలి. బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు బోల్సోనారోఓటమికి కూడా ఒక కారణం. అమెజాన్ అడవులు ధ్వంసం చేయడంలో ఈయన పాత్ర ఉందని భావించుటయే. ప్రపంచంలో చాలాదేశాలు ఐ.పి.సి.సి నిబంధనలు, ప్యారిస్ ఒప్పందం అమలులో అలసత్వం వహిస్తున్నారు. కాప్ 26, ప్రస్తుతం జరుగుతున్న కాప్ 27 చేసే తీర్మానాలు పాటించాలి. ఇప్పటికే భారత్ జీరో ఎమిషన్ వైపు వడివడిగా అడుగులు వేస్తోంది. ఎలక్ట్రానిక్ వెహికల్ (ఈ.వి) వినియోగం భారత్‌లో పెరుగుతుంది. గ్రీన్‌టెక్, డిజిటల్ వైపు వేగంగా భారత్ ప్రయాణం చేస్తుంది.సెప్టెంబర్ 17వ తేదీన నమీబియా నుంచి తెచ్చిన ఎనిమిది చిరుత పులులనుమధ్యప్రదేశ్‌లోని 'కునో' నేషనల్ పార్కులో విడుచుట ద్వారా తిరిగిభారత్‌లో అంతరించిపోయిన చిరుతలు పునఃప్రారంభం కానున్నది. శ్వేత జాతీయులు నల్లజాతీయులపై భారత్‌లో అగ్రకులాల వారు అణగారిన వర్గాల ప్రజలపై ఎలా దాడి చేస్తూ తప్పులు చేస్తున్నారో అదేవిధంగా మానవుడు పర్యావరణ పరిరక్షణలో, జీవవైవిధ్యం కాపాడుటలో కీలకపాత్ర పోషిస్తున్న జంతువులు, పక్షులు, మొక్కలపై దాడులు చేయడం అంత అమానుషమైన అంశంగాచూడాలి. ఈ భూమి మీద మనుషులు అందరికి ఎలా జీవించేహక్కుఉందో, జంతువులు, పక్షులు, మొక్కలకు కూడా అదే హక్కు ఉంది అనే అంశాన్ని మరువరాదు. లేనిపక్షంలో ప్రకృతి ప్రకోపానికిమానవుడు తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుంది. కొండలు, గుట్టలు, అడవులు నరికివేత ఆపాలి. ప్రకృతి వనరుల దోపిడీకి చెక్‌పెట్టండి. ప్రభుత్వాలు పర్యావరణ, అటవీ, వైల్డ్‌లైఫ్ చట్టాలు పగడ్బందీగా అమలు చేయాలి. ముఖ్యంగా గత 50సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ వేదికలు,చట్టాలు, పర్యావరణ వేత్తలు సూచనలు చాలా దేశాలు పెడచెవిన పెట్టారు. అందుకే నేడు అనేక దేశాలు వివిధ రకాల ఉపద్రవాలు ఎదుర్కొంటున్నాయి. మానవులు కూడా ఈ ప్రకృతిలో, పర్యావరణ వ్యవస్థలో ఎకోసిస్టంలో అంతర్భాగం అని మరువరాదు. జీవవైవిధ్యం కాపాడుటలోనే, పర్యావరణ పరి రక్షణ ద్వారానే ప్రపంచ మానవుని మనుగడ, పురోగతిఉంటుంది అని అందరూ గ్రహించుట, ఆచరించుట ద్వారానే మరికొన్ని సంవత్సరాలు ఈ మానవాళి మనుగడ సాగిస్తుందని అందరూగ్రహించాలి. ఇకనైనా అందరూ తమ బాధ్యతగా పర్యావరణ పరిరక్షణకు, కాలుష్యం నివారణకు నిబంధనలు ప్రకారం నడు చుకొనుట సర్వ మానవాళికి శ్రేయస్కరం. ●

# షార్‌లో 'ప్రారంభ్' ఉత్సవం

## - తొలి ప్రైవేటు రాకెట్ ప్రయోగం విజయవంతం
## - అంతరిక్ష పరిశోధనలో స్కై'రూట్' సరికొత్త మార్గం

**శ్రీహరికోట (తడ), నవంబర్ 18 ప్రభాతవార్త:** శ్రీహరికోటలో శుక్రవారం ప్రైవేటు రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. ప్రారంభ్ పేరుతో స్కైరూట్ ఏరో స్పేస్ సంస్థ ఒక రాకెట్‌ను తయారు చేసి మూడు పేలోడ్లను మన శ్రీహరికోట నుంచి ప్రయోగించింది. ఇది నిజంగా ప్రారంభ్ ఉత్సవంగా మారింది. ఇక్కడ పలువురి నోట పండగ వాతావరణం అంటూ మాట్లాడించింది. శ్రీహరికోటకు రాకెట్ ప్రయోగాలు కొత్త కాదు. అయితే ఒక ప్రైవేటు వారు తమ రాకెట్‌ను ఇక్కడి నుంచి ప్రయోగించడం విశేషం. ప్రపంచంలోనే అంతరిక్ష పరిశోధనలో మూడో స్థానం కోసం పోటీపడుతున్న భారత్ అనేక ఉపగ్రహాల ప్రయోగాలకు శుక్రవారం ఒక సరికొత్త మార్గం కనుక్కున్నట్లయింది. రాబోయే నాలుగు వారాల్లోనే రెండు ప్రైవేటు రాకెట్లు శ్రీహరికోట నుంచి నింగికి ఎగురుతాయని అంతరిక్ష పరిశోధనా పెద్దలు శుక్రవారం సగర్వంగా ప్రకటించారు. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ రెండేళ్ల ముందు ఇన్‌స్పేస్‌తో కలిసి అడుగులు వేయడం మొదలు పెట్టింది. అప్పటి నుంచి ఇస్రో, ఇన్‌స్పేస్‌ల అవగాహన ప్రైవేటు మార్గాలకు సులువైన దారి చూపించింది. ఇప్పటికే యూకేకి చెందిన ఎక్కువ ఉపగ్రహాలను మన ఎల్‌వీఎం-3 రాకెట్ల ద్వారా ప్రయోగిస్తూ వాణిజ్య లాభాలను ఆర్జించిన ఇస్రో ఇప్పుడు ప్రైవేటు రాకెట్లను ఎక్కువ సంఖ్యలో మన రాకెట్ ప్రయోగ వేదిక శ్రీహరికోట నుంచి ప్రయోగించడం ప్రారంభమైంది. ఒకవైపు అంతా ప్రైవేటీకరణ జరుగుతుందన్న ఆందోళన కనిపి స్తున్నా వరుస ప్రయోగాలతో ఇది ఇస్రోకు, అందులో పనిచేసే వేలమందికి ఉపయోగకరంగా ఉంటుందని నమ్ముతున్నారు. ఇప్పుడు కాక పోయినా పదవీ విరమణ తర్వాత కూడా తమ విజ్ఞానాన్ని ప్రైవేటు సంస్థలు ఉపయోగించు కుంటాయన్న నమ్మకంతో ఉన్నారు. పైగా ఇంజినీరింగ్, మెడిసిన్ వంటి రంగాలకు స్పేస్ టెక్నాలజీ కూడా అభివృద్ధి చెందుతుందన్న ఆశలు చిగురిస్తున్నాయి. పైగా విద్యార్థులకు కూడా ఇది ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్న నమ్మకం. శుక్రవారం ప్రైవేటు రాకెట్ ప్రయోగాన్ని శ్రీహరికోటలోని మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి జితేంద్రసింగ్ వీక్షించారు. కేంద్రప్రభుత్వం ప్రైవేటు వారికి ఎంత సహకరిస్తుందో ఈ సంఘటన ఉదాహరణగా నిలిచింది. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్, ఇన్‌స్పేస్ ఛైర్మన్ పవన్‌గోయంక కూడా ప్రైవేటు వారిని అభినందించడమే కాకుండా వెన్నుతట్టి అభినందించారు.

వీరితో పాటు షార్ డైరెక్టర్ ఎ. రాజరాజన్, వీఎస్ఎస్‌సీ డైరెక్టర్ ఉన్నికృష్ణన్ నాయర్, ఇస్ట్రాక్ డైరెక్టర్ డీఎస్ రామ కృష్ణ, ఇన్ స్పేస్ డైరెక్టర్లు రాజీవ్ జ్యోతి, డాక్టర్ ప్రఫుల్లా జైన్, స్కైరూట్ సీఈఓ పవన్‌కుమార్ చందన, స్కైరూట్ ప్రతినిధి నాగభరత్ డాకాలు పాల్గొన్నారు. పవన్, భరత్‌లను అభినందించారు.



# యుపిఎకు ఉద్ధవ్ గుడ్‌బై?

## సావర్కర్‌పై రాహుల్ వ్యాఖ్యలతో ఉద్ధవ్ వర్గం నిరసన

సావర్కర్ సిద్ధాంతాన్నే అనుసరిస్తామన్న ఉద్ధవ్ వర్గం ఎంపీలు

**ముంబయి, నవంబరు 18:** హిందూత్వ సిద్ధాంతకర్తగా పేరున్న విడి సావర్కర్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలు మహారాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. రాహుల్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన బిజెపి, శివసేన షిండే వర్గం మహారాష్ట్ర రాజకీయాల్లో హిందూత్వ అజెండాకు తామే నిజమైన వారసులమని ప్రకటించుకునే యత్నంలో ఉద్ధవ్ ఠాక్రేపైనా విమర్శలు గుప్పించాయి. కాంగ్రెస్ పట్ల ఉద్ధవ్ నేతృత్వంలోని శివసేన మెతక వైఖరి అవలంభిస్తోందని విమర్శించాయి. శివసేన వ్యవస్థాపకుడు బాల్‌ఠాక్రే హిందూత్వ సిద్ధాంతానికి వ్యతిరేకంగా ఉద్ధవ్ వెళ్తున్నారని దుయ్యబట్టాయి. దాంతో, ఉద్ధవ్ నేతృత్వంలోని శివసేన ఆత్మరక్షణలో పడినట్టయింది. సావర్కర్‌పై రాహుల్ వ్యాఖ్యలతో శివసేన ఉద్ధవ్ వర్గం కాంగ్రెస్‌తో తెగతెంపులకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్, ఎన్‌సిపితో కలిసి మహా వికాస్ అఘాడీ పేరుతో శివసేన కూటమి ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇటీవల షిండే వర్గం తిరుగుబాటు చేసేవరకూ ఉద్ధవ్ నేతృత్వంలోని కూటమి మహా రాష్ట్రలో అధికారం చెలాయించింది. సావర్కర్‌ను తమ సిద్ధాంతకర్తగా భావించే శివసేన.. రాహుల్ వ్యాఖ్యలపై మండి పడుతోంది. శివసేన ఉద్ధవ్ వర్గానికి చెందిన ఎంపి సంజయ్‌రౌత్ ఇప్పటికే తాము కూటమిలో కొనసాగలేమని అన్నారు. మరో ఎంపి అరవింద్ సావంత్ కూడా ఆయనతో గొంతు కలిపారు. అయితే, దీనిపై తుది నిర్ణయం ఉద్ధవ్‌దేనని వారు స్పష్టం చేశారు. సావర్కర్ సిద్ధాంతాన్ని తాము విశ్వసిస్తామని సంజయ్ రౌత్ తేల్చి చెప్పారు. అందుకు తాము ప్రాధాన్యత ఇస్తామని కూడా ఆయన అన్నారు. ఇదే అంశంపై ఉద్ధవ్ కుమారుడు ఆదిత్య ఠాక్రేను ప్రశ్నించగా..ఉద్ధవ్, సంజయ్‌రౌత్ ఏం చెప్పారో అదే తమ విధానమని స్పష్టం చేశారు. సావర్కర్ విషయంలో ఉద్ధవ్‌ఠాక్రే గురువారమే తన వైఖరిని స్పష్టం చేశారు. విడి సావర్కర్ అంటే తమకు అపార గౌరవం ఉందని మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్‌ఠాక్రే అన్నారు. అలాంటి వ్యక్తిపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను సమర్థించబోనని తెలిపారు. అదే సమయంలో బిజెపిపైనా విమర్శలు చేశారు. స్వాతంత్ర్య సమరయోధుడైన సావర్కర్‌కు కేంద్రం ఎందుకు భారత రత్న ఇవ్వడం లేదని ప్రశ్నించారు. రాహుల్ చేసిన ఈ వ్యాఖ్యలను ఉద్ధవ్ ఠాక్రే తప్పుబట్టారు. సావర్కర్‌పై ఆయన చేసిన వ్యాఖ్యలను అంగీకరించబోనని చెప్పారు. సావర్కర్ అంటే తమకు ఎనలేని అభిమానం ఉందని, అది ఎన్నటికీ చెదిరిపోదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా బిజెపి విమర్శలనూ తిప్పికొట్టారు. తమను విమర్శించే ముందు, జమ్మూకశ్మీర్‌లో పిడిపితో కలిసి అధికారం ఎలా పంచుకున్నారో సమాధానం చెప్పాలని బిజెపిని డిమాండ్ చేశారు. పిడిపి నేతలు ' భారత్ మాతాకీ జై' అని ఎప్పటికీ నినదించరని, అలాంటివారితో ప్రభుత్వాన్ని ఎలా ఏర్పాటు చేశారని బిజెపిని ఠాక్రే ప్రశ్నించారు. మహారాష్ట్రలో ఈ ఏడాది జూన్ వరకు కాంగ్రెస్, ఎన్సీపీతో కలిసి ఉద్ధవ్ ప్రభుత్వాన్ని నడిపిన విషయం తెలిసిందే.



## ఇకపై సుప్రీంకోర్టులో నిత్యం బెయిల్ విచారణ

**న్యూఢిల్లీ, నవంబరు 18:** పెండింగ్‌లో ఉన్న బెయిల్, బదలీ పిటిషన్లను వేగవంతంగా విచారించేందుకు సుప్రీంకోర్టు సిజె జస్టిస్ డివై చంద్రచూడ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. సుప్రీంకోర్టులో ప్రస్తుతం పనిచేస్తున్న 13 బెంచ్‌లు, ప్రతి రోజు కోర్టు కార్యకలాపాలు ప్రారంభం కాగానే, 10 బెయిల్, 10 బదలీ పిటిషన్లను విచారించాలని సూచించారు. క్రిస్మస్ నాటికి ఈ విభాగాల్లో పెండింగ్ పిటిషన్ల విచారణ పూర్తిచేయాలన్నారు. అందరు న్యాయమూర్తులతో సమావేశమైన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు. ట్రాన్స్‌ఫర్ పిటిషన్లలో అత్యధికంగా కటుంబ, వివాహ బంధానికి సంబంధించిన వివాదాలు ఉన్నాయి. వీటిల్లో లిటిగెంట్లు సాధారణంగా ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి కేసును బదిలీ చేయాలని కోరుతుంటారు. ఈ కేసుల్లో న్యాయ సంబంధమైన చిక్కులు పెద్దగా ఉండవు. కానీ సుప్రీంకోర్టులో పెండింగ్ పడిపోతాయి. ఈ నేపథ్యంలో సిజె డివై చంద్రచూడ్ మాట్లాడుతూ "3వేలు ట్రాన్స్‌ఫర్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. 13 బెంచ్‌ల్లో ఉన్న ప్రతి ఒక్కరూ నిత్యం 10 కేసులను విచారిస్తే వారానికి 650 పూర్తిచేయవచ్చు. ఐదు వారాల్లో ట్రాన్స్‌ఫర్ పిటిషన్లు ముగిసిపోతాయి" అని పేర్కొన్నారు. బెయిల్ పిటిషన్లనూ అదే విధంగా విచారించాలని ఆయన సూచించారు.

## ఇన్‌స్టాగ్రామ్ ఫొటోలతో ఎన్నికల విధుల నుండి డిబార్ అయిన ఐఎఎస్ అధికారి



**గాంధీనగర్, నవంబరు 18:** తన విధులకు సంబంధించి సోషల్‌మీడియాలో పోస్ట్ పెట్టి ఇబ్బందుల్లో పడ్డారో ఐఎఎస్ అధికారి. ఆ పోస్ట్ కారణంగా ఆయనను కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల విధుల నుంచి తప్పించినట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్ కేడర్‌కి చెందిన ఐఎఎస్ అధికారి అభిషేక్ సింగ్‌ను ఇసి గుజరాత్ ఎన్నికలకు పరిశీలకుడిగా నియమించింది. అహ్మదాబాద్‌లో బాపునగర్, అసర్వా అసెంబ్లీ నియోజకవర్గాలకు ఆయన జనరల్ అబ్జర్వర్‌గా వెళ్లారు. అయితే ఈ విషయాన్ని తెలియజేస్తూ అభిషేక్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. దీంతో పాటు అధికారిక వాహనం పక్క నిలుచున్న ఫొటో, తన బృందంతో కలిసి ఉన్న రెండు ఫొటోలను సోషల్‌మీడియాలో పోస్ట్ చేశారు. ఇది కాస్తా ఎన్నికల సంఘం దృష్టికి చేరడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన ఇసి అభిషేక్‌పై చర్యలు చేపట్టింది. ఆ ఐఎఎస్ అధికారి ఇన్‌స్టా పోస్ట్‌ను తీవ్రంగా పరిగణిస్తున్నాం. అధికారిక హోదాను ఆయన పబ్లిసిటీ స్టంట్‌గా ఉపయోగించుకున్నారు. ఆయనను తక్షణమే అబ్జర్వర్ విధుల నుంచి తొలగిస్తున్నాం అని ఇసి వెల్లడించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అంతేగాక తదుపరి ఆదేశాలు వచ్చేంతవరకు ఎన్నికల సంబంధిత విధుల్లోకి తీసుకోకుండా అభిషేక్‌ను డీబార్ చేసినట్లు తెలుస్తోంది. తక్షణమే నియోజకవర్గాన్ని వదిలి వెళ్లిపోవాలని ఇసి ఆదేశించింది. అబ్జర్వర్‌గా ఆయనకు కేటాయించిన ప్రభుత్వ సదుపాయాలను కూడా తొలగించినట్లు సమాచారం. అభిషేక్ స్థానంలో మరో ఐఎఎస్ అధికారిని నియమించినట్లు ఇసి వర్గాలు పేర్కొన్నాయి.

## ఆప్ ప్రభుత్వంతో ముదిరిన వివాదం



### ప్రభుత్వ కార్యాలయానికి ఎల్‌జి సీల్ !

**న్యూఢిల్లీ, నవంబరు 18:** దేశ రాజధాని ఢిల్లీలో లెఫ్టినెంట్ గవర్నర్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం మధ్య విభేదాలు నానాటికీ ముదురుతున్నాయి. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారంటూ ఢిల్లీ ప్రభుత్వ మేధో సంస్థ డైలాగ్ అండ్ డెవలప్‌మెంట్ కమిషన్ ఆఫ్ ఢిల్లీ (డిడిసిడి) వైస్ ఛైర్మన్ జాస్మిన్ షా విధులు నిర్వర్తించకుండా ఎల్‌జి వికె సక్సేనా ఆంక్షలు విధించారు. లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశాల మేరకు షా కార్యాలయాన్ని సీల్ చేశారు. డిడిసిడి వైస్ ఛైర్మన్ షా, ఆమ్ ఆద్మీ పార్టీ అధికారిక ప్రతినిధిగా వ్యవహరిస్తూ, రాజకీయ ఉద్దేశాలతో తన ప్రభుత్వ కార్యాలయాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణలపై బిజెపి ఎంపి పర్వేశ్ వర్మ ఎల్‌జికి ఫిర్యాదుచేశారు. దీంతో ఈ ఆరోపణలపై స్పందించాలంటూ ప్రణాళిక విభాగం డైరెక్టర్ ఆయనకు షోకాజ్ నోటీసులు జారీచేశారు. కానీ రెండు సార్లు అవకాశాలిచ్చినా ఆయన నుంచి ఎలాంటి స్పందన రాలేదు. అయితే ఈ నోటీసులకుగానూ జాస్మిన్ షా తన సమాధానాన్ని ప్రణాళిక విభాగ డైరెక్టరుకు బదులుగా ఆ శాఖ మంత్రికి సమర్పించినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. దీంతో షా స్పందన తెలుసుకునేందుకు ఎల్‌జి ఆఫీసు ఈ నెల 4న ముఖ్యమంత్రి కార్యాలయానికి లేఖ రాసింది. ఈ లేఖకు సిఎం ఆఫీసు నుంచి ఇప్పటి వరకు సమాధానం రాకపోవడంతో లెఫ్టినెంట్ గవర్నర్ ఆగ్రహానికి గురైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే డిడిసిడి వైస్ ఛైర్మన్ షా తన బాధ్యతలు నిర్వర్తించకుండా ఆయనపై ఆంక్షలు విధిస్తూ ఎల్‌జి ఆదేశాలు జారీచేశారు. ఆయనకు కేటాయించిన సిబ్బందితోపాటు ఇతర సదుపాయాలను ఉపసంహరిస్తున్నట్లు ఎల్‌జి ఆదేశాల్లో పేర్కొన్నారు. ఈ ఉత్తర్వుల మేరకు జాస్మిన్ షా కార్యాలయాన్ని సీల్ చేశారు.

## ఖండాంతర క్షిపణి పరీక్ష నిర్వహించిన ఉత్తరకొరియా

- అమెరికా ప్రధాన భూభాగాన్ని తాకగలదన్న జపాన్
- అణ్వాయుధాలను మోసుకువెళ్లగలదన్న దక్షిణ కొరియా

**సియోల్, నవంబరు 18:** ఉత్తర కొరియా శుక్రవారం ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి(ఐసిబిఎం) పరీక్ష నిర్వహించింది. అది అమెరికా ప్రధాన భూభాగాన్ని తాకగలదని జపాన్ రక్షణశాఖమంత్రి యసుకజు హమదా తెలిపారు. ఆ క్షిపణి 15,000 కిలోమీటర్ల లక్ష్యాలను ఛేదించగలదని ఆయన పేర్కొన్నారు. ఆ క్షిపణి జపాన్‌కు చెందిన హొక్కయిదో దీవి ఉత్తరాన, ఒషిమా ఒషిమా దీవి పశ్చిమాన 200 కిలోమీటర్ల దూరంలో ల్యాండైంది. అది తమ సముద్ర జలాల్లో పడిందని జపాన్ ప్రధాని ఫ్యూమియో కిషిదా ప్రకటించారు. తాము సహజంగానే తీవ్ర నిరసన తెలుపుతున్నామని, అయినా ఉత్తరకొరియా మాత్రం పదేపదే రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోందని ఆయన అన్నారు. దక్షిణ కొరియా రక్షణశాఖ కూడా ఉత్తర కొరియా పరీక్షించింది ఐసిబిఎం అయి ఉంటుందని పేర్కొంది. అది అణు వార్‌హెడ్‌ను మోసుకు వెళ్లగలదని కూడా తెలిపింది. గురువారం స్వల్పశ్రేణి క్షిపణిని పరీక్షించిన ఉత్తర కొరియా ఆ తర్వాత వెనువెంటనే ఐసిబిఎంను పరీక్షించడంతో పొరుగు దేశాలైన జపాన్, దక్షిణ కొరియా ఆందోళన చెందుతున్నాయి. తమ ప్రాంతంలో అమెరికా సైనికుల ఉనికిని పెంచితే..అందుకు ఘాటుగా బదులిస్తామని ఉత్తర కొరియా



విదేశాంగమంత్రి చోసన్ హుయి హెచ్చరించిన మరుసటి రోజే ఐసిబిఎం పరీక్ష నిర్వహించడం గమనార్హం. గత రెండు నెలల్లో ఉత్తర కొరియా 50కిపైగా క్షిపణి పరీక్షలు నిర్వహించింది. వాటిలో అధికభాగం స్వల్ప శ్రేణివి కాగా, కొన్ని దీర్ఘశ్రేణివి కూడా ఉన్నాయి. అమెరికా లోని ప్రతి అంగుళాన్నీ తాకేలా అణ్వా యుధాలను మోసు కు వెళ్లే క్షిపణులను తయారు చేయాలన్న లక్ష్యంతో ఉత్తర కొరియా పదేపదే క్షిపణి పరీక్షలు జరుపుతున్నట్లుగా భావిస్తున్నారు.



## విమానం కూల్చివేత కేసు ఎనిమిదేళ్ల తర్వాత న్యాయం

**ఆమ్‌స్టర్‌డ్యామ్, నవంబరు 18:** ఒకరు కాదు, ఇద్దరు కాదు ఏకంగా 298 మంది మృతికి కారణమైన నిందితులకు ఆలస్యంగా అయినా కఠిన శిక్ష పడింది. ఎంహెచ్17 మలేషియా ఎయిర్‌లైన్స్ ఫ్లైట్ ఘటనలో నెదర్లాండ్స్ కోర్టు ఇద్దరు రష్యన్లు, ఒక ఉక్రెయిన్ వేర్పాటువాదికి యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. 2014 జులై 17న నెదర్లాండ్స్‌లోని ఆమ్‌స్టర్‌డ్యామ్ నుంచి మలేషియాలోని కౌలాలంపూర్‌కు బయలుదేరిన బోయింగ్ 777 విమానాన్ని రష్యా అనుకూల ఉక్రెయిన్ వేర్పాటువాదులు బక్ మిస్సైల్ ప్రయోగించి, కూల్చేశారు. విమానం ఉక్రెయిన్ భూభాగంలో కూలిపోయింది. ఈ ఘటనలో ప్రయాణికులు, సిబ్బందితో పాటు మొత్తం 298 మంది మరణించారు. ఈ కేసుకు సంబంధించి మరో వ్యక్తిని నిర్దోషిగా విడుదల చేసింది డచ్ కోర్టు. కోర్టు తీర్పుపై ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ హర్షం వ్యక్తంచేశారు. ఈ ఘటనలో రష్యా పాత్ర ఉందని బాధిత కుటుంబాలు పేర్కొంటు న్నాయి. నెదర్లాండ్స్‌కు చెందిన 196 మంది, 43 మంది మలేషియన్ వాసులు, 38 మంది ఆస్ట్రేలియా,10 దేశాల ప్రయాణికులు దుర్మరణం పాలయ్యారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 654, ఐదుగురు మృతి
## దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,46,67,967

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్18:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 654 కేసులు నమోదయ్యాయి. ఐదుగురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,67,967కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,30,380 మంది కోలుకోగా 7034 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,553కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,34,891కి చేరగా,79,85,630మంది వరకు కోలుకున్నారు.1,48,402మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,24,839కి చేరింది.అందులో 67,51,383మంది కోలుకున్నారు.71,443మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,70,642కి చేరింది. అందులో 40,28,731మంది కోలుకున్నారు.40,302మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,93,713కి చేరింది.అందులో 35,55,086మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

## రాహుల్ గాంధీని బాంబు పెట్టి చంపుతాం
## ఇండోర్‌లో లేఖ కలకలం

**ఇండోర్, నవంబరు 18:** రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా కాంగ్రెస్ అగ్రనేత, ఎంపి రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా భారత్ జోడో యాత్ర చేపట్టిన విషయం విదితమే. కన్యాకుమారి నుంచి మొదలైన ఈ యాత్ర కశ్మీర్ వరకు సాగనుంది. ఇప్పటికే తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహా రాష్ట్రల్లో ముగిసి ప్రస్తుతం మధ్యప్రదేశ్‌కు చేరుకుంది. రైతులు, కూలీలు, విద్యార్థులు అందరిని కలుసు కుంటూ, వారి కష్టాలను తెలుసుకుంటూ రాహుల్ గాంధీ ముందుకు సాగుతున్నారు. ఇప్పటి వరకు పాదయాత్ర జరిగిన అన్ని రాష్ట్రాల్లో రాహుల్ గాంధీ జోడో యాత్ర ఎలాంఇ ఆటంకాలు లేకుండానే ప్రశాంతంగా సాగింది. కానీ ఇటీవల మహారాష్ట్ర నుంచి ఈ యాత్ర మధ్యప్రదేశ్‌కు చేరుకుంది. ఈ తరుణంలో మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఓ స్వీట్ షాప్‌లో సంచలన లేఖ బయటపడింది. రాహుల్ గాంధీని బాంబు పెట్టి చంపుతామంటూ ఓ లేఖ స్వీట్‌షాప్లఓ దొరకడం కలకలం రేపుతోంది. బెదిరింపు లేఖ బయటపడడంతో వెంటనే పోలీసులు అప్రమత్తమయ్యారు. రాహుల్ గాంధీకి భద్రత కట్టుదిట్టం చేశారు. ఈ లేఖ ఎవరిక్కడ పెట్టారని, స్వీట్ సాప్ దాని పరిసర ప్రాంతాల్లోని సిసి కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అయితే ఈ నెల 24వ తేదీన ఇండోర్‌లోని ఖల్సా స్టేడియంలో రాహుల్ గాంధీ రాత్రి బస చేయనున్నారు. అయితే ఎవరో కావాలనే ఈ లెటర్ పెట్టారని పోలీసులు భావిస్తునారు. దర్యాప్తు మాత్రం సీరియస్‌గా చేస్తామని తెలిపారు. దీంతో 24వ తేదీ ఏం జరుగుతోంది అని ఉత్కంఠ మాత్రం నెలకొంది.



## ఉజ్జయిని మహాకాళ్ మందిర్‌లో సెల్‌ఫోన్‌ల వినియోగంపై నిషేధం

**భోపాల్, నవంబరు 18:** మధ్యప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర ప్రవేశించి ఉజ్జయిని మహాకాల్ ఆలయం దారిలో వెళ్లడానికి వారం రోజుల ముందే రాజకీయంగా ఓ వివాదం భగ్గుమన్నది. అదేమంటే.. మహాకాళ్ మందిర్ అధికార యంత్రాంగం కొన్ని రోజుల ముందే ఆలయం గర్భగుడిలో సెల్‌ఫోన్ల వాడకాన్ని నిషేధించింది. ఆలయం లోపల భాగాన్ని చిత్రించడాన్ని నిరోధించడానికే ఆలయం అధికారయంత్రాంగం ఈ విధమైన నిషేధాన్ని అమలు చేసింది. అయితే ఈ వ్యవహారాన్ని రాహుల్‌గాంధీ యాత్రతో ప్రతిపక్ష కాంగ్రెస్ ముడిపెట్టింది. పైగా ఉద్దేశపూర్వకంగానే ఆలయం లోపల సెల్‌ఫోన్ వినియోగాన్ని నిషేధించారని కాంగ్రెస్ పార్టీ అంటున్నది. భారత్ జోడో యాత్రలో భాగంగా రాహుల్‌గాంధీ వచ్చేనెల మొదటివారంలో మహాకాళ్ ఆలయాన్ని సందర్శించి పూజలు చేయాల్సి ఉన్నది. మహాకాళ్ మందిర్‌లో తమ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రార్థనలు, పూజలు జరపకుండా ఉండేందుకే రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఒత్తిడి కారణంగానే దేవాలయం మేనేజ్‌మెంట్ ఆలయం గర్భగుడిలో సెల్‌ఫోన్‌లను ఉపయోగించారదని నిషేధం విధించిందని మాజీ న్యాయశాఖమంత్రి, కాంగ్రెస్ ఎమ్మెల్యే పిసి శర్మ ఆరోపించారు. ఇంతెందుకు వారం రోజుల క్రితం తాను అదే ఆలయానికి వెళ్లి దర్శనం చేసి పూజలు చేసినప్పుడు ఇటువంటి నిషేధం ఏదీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీకి ఆలయంలో జరిపే పూజలు, ప్రార్థనల సందర్భంగా ఎటువంటి ప్రచారం లభించకూడదనే ఇటువంటి తక్షణ నిర్ణయం బిజెపి ప్రభుత్వం తీసుకున్నదని స్పష్టమవుతున్నది. అలాగే మరో మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సజ్జన్‌సింగ్ వర్మ మాట్లాడుతూ.. ఆకస్మాత్తుగా మహాకాళ్ మందిర్ అధికార యంత్రాంగం తీసుకున్న నిర్ణయం వెనక బిజెపి ఉద్దేశమేమిటో స్పష్టంగా అర్థం అవుతున్నదని అన్నారు. అయితే బిజెపి ఎత్తుగడలేవీ భారత్ జోడో యాత్రపై, కాంగ్రెస్ పార్టీపై ప్రభావం చూపబోవని సజ్జన్ సింగ్ అన్నారు. ఇదిలా ఉండగా.. మహాకాల్ మందిర్‌లో సెల్‌ఫోన్‌ల వినియోగంపై నిషేధం విధించింది మందిర కమిటీ అధికార యంత్రాంగమే తప్ప రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం కాదని, అయితే దీన్ని రాజకీయంతో ముడిపెట్టడం చాలా తప్పని రాష్ట్ర హోంమంత్రి నరోత్తం మిశ్రా అన్నారు.

## రాజీవ్‌గాంధీ హంతకుల విడుదలపై రివ్యూ పిటిషన్ వేసిన కేంద్రం

న్యూఢిల్లీ: మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ హత్య కేసులో ఆరుగురు దోషులను విడుదల చేయడాన్ని సవాల్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేసింది. దోషులను విడుదల చేయడంపై తమ వాదన వినిపించేందుకు అవకాశం కల్పించాలని, తీర్పును సమీక్షించాని పిటిషన్‌లో కోరింది. వాదనలు వినకుండా దోషులను విడుదల చేయడం..సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని పిటిషన్‌లో పేర్కొంది. రాజీవ్ హత్య కేసులో దోషులందరినీ విడుదల చేస్తూ సుప్రీంకోర్టు ఈ నెల 11న జారీ చేసిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ కేంద్రం సమీక్ష పిటిషన్ వేసింది. కేంద్ర ప్రభుత్వ వాదన వినకుండానే తీర్పు వెల్లడించడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. విషయం దేశ మాజీ ప్రధానికి సంబంధించినదని, ఆదేశాలు జారీ చేసే ముందు కేంద్రం తరఫు వాదనలను వినాల్సిన అవసరం ఉందని సమీక్ష పిటిషన్‌లో పేర్కొంది. సుప్రీంకోర్టు ముందు దాఖలైన పిటిషన్ల విషయంలో ఎక్కడా కేంద్ర ప్రభుత్వాన్ని కక్షిదారుగా చేర్చకపోవడాన్ని ప్రస్తావించింది. రాజీవ్ హత్య కేసులో జీవిత ఖైదు అనుభవిస్తున్న ఆరుగురు దోషులు..నళిని, మురుగన్, సంథన్, రాబర్ట్ పయాస్, ఆర్‌పి రవిచంద్రన్, జయకుమార్‌లను విడుదల చేయాలని జస్టిస్ గవాయి, జస్టిస్ బివి నాగరత్నంలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ నెల 11న ఆదేశించిన విషయం తెలిసిందే. ఇతర కేసులేవీ వీరిపై విచారణలో లేనిపక్షంలో విడుదల చేయవచ్చునని ధర్మాసనం సూచించింది. దాంతో, వారంతా ఇటీవలే జైళ్ల నుంచి విడుదలయ్యారు. విడుదలైన ఆరుగురు దోషుల్లో నలుగురు శ్రీలంక జాతీయులని, మాజీ ప్రధానిని హత్యగావించిన విదేశీ తీవ్రవాదులకు శిక్ష తగ్గించడం అంతర్జాతీయంగా ప్రభావం చూపుతుందని పేర్కొంది. ఇది భారత సార్వభౌమత్వానికి సంబంధించిన అంశమని తెలిపింది.

**రిజిస్ట్రారు వారి కార్యాలయము, అసాంఘిక కార్యకలాపాల (నియంత్రణ) ట్రిబ్యునల్, ఛాంబర్ నెం.15, గ్రౌండ్ ఫ్లోర్, బ్లాకు 'ఎ' ఢిల్లీ హై కోర్టు, న్యూఢిల్లీ-110503**

RE: ప్రకటన నెం.S.O.4559(E) తేది: 27వ సెప్టెంబరు 2022 యందు అసాంఘిక కార్యకలాపాలు (నియంత్రణ), 1967 విభాగం 3 ఉపవిభాగము (1) మరియు (3) ల యందు నోటిఫికేషను నెం.S.O.4758(E) తేది: 06 అక్టోబరు, 2022 ద్వారా చదువదగు విధంగా గల చట్టాల ద్వారా ఇవ్వబడిన అధికారాలను వినియోగిస్తూ పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (PFI) మరియు దాని యొక్క సహచర సంస్థలు లేదా అనుబంధ లేదా ఫ్రంట్‌లు రిహాబ్ ఇండియా ఫౌండేషన్ (RIF), క్యాంపస్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (CFI), ఆల్ ఇండియా ఇమామ్స్ కౌన్సిల్ (AIIC), నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ (NCHRO), నేషనల్ ఉమెన్స్ ఫ్రంట్, జూనియర్ ఫ్రంట్, ఎంపవర్ ఇండియా ఫౌండేషన్ అండ్ రీహాబ్ ఫౌండేషన్, కేరళలను 28వ సెప్టెంబరు 2022 యందు ప్రకటిస్తుంది.

To,

**పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (PFI) మరియు దాని సహచర సంస్థలు లేదా అనుబంధ సంస్థలు లేదా ఫ్రంట్‌లు**

కేంద్ర ప్రభుత్వము అసాంఘిక కార్యకలాపాలు (నియంత్రణ) చట్టము, 1967 (37 ఆఫ్ 1967) యందలి విభాగము 3 ఆఫ్ ఉప విభాగము (1) మరియు (3)ల యందు ఇవ్వబడిన అధికారాలను వినియోగిస్తూ (ఇక మీదట "ది యాక్టు"గా వ్యవహరింపబడునది) పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (PFI) మరియు దాని సహచరులు లేదా అనుబంధములు లేదా ఫ్రంట్‌లను నోటిఫికేషను నెం. S.O.4559(E), తేది: 27వ సెప్టెంబరు, 2022 (భారత అధికార రాజపత్రము, ఎక్స్ట్రార్డనరీ పార్టు-(ii) విభాగము 3(ii) ద్వారా ప్రకటించినది.

మరియు ఇదిలాఉండగా, గెజిట్ నోటిఫికేషన్ నెం.S.O.4758(E), తేది: 6వ అక్టోబరు, 2022 (భారత అధికార రాజపత్రము, ఎక్స్ట్రార్డనరీ పార్టు-(ii) విభాగము 3(ii) యందు చట్టపు విభాగము 5 ఉప విభాగము (1) యందు చట్టపు విభాగము 4 ఉప విభాగము (1) యందు ఇవ్వబడిన అధికారాలను వినియోగిస్తూ, కేంద్ర ప్రభుత్వము గౌ॥ Mr. జస్టిస్ దినేష్ కుమార్ శర్మ, ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తితో ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయడం జరిగింది మరియు పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (PFI) మరియు దాని యొక్క సహచర సంస్థలు లేదా అనుబంధ సంస్థలు లేదా ఫ్రంట్‌లు అయిన రీహాబ్ ఇండియా ఫౌండేషన్ (RIF), క్యాంపస్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (CFI), ఆల్ ఇండియా ఇమామ్స్ కౌన్సిల్ (AIIC), నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ (NCHRO), నేషనల్ ఉమెన్స్ ఫ్రంట్, జూనియర్ ఫ్రంట్, ఎంపవర్ ఇండియా ఫౌండేషన్ అండ్ రీహాబ్ ఫౌండేషన్, కేరళలను "అసాంఘిక సహచర సంస్థలు"గా తెలుపబడిన చట్టపు విభాగము 4 ఉప విభాగము (1) ద్వారా సరైన కారణములు గలవిగా ప్రకటించేందుకు న్యాయ నిర్ణేతగా నియమించడమైనది. కావున ప్రస్తుతం, చట్టపు విభాగము 4 ఉప విభాగము (2) క్రింద ఈ ప్రకటన సర్వీసు తేదీ నుండి 30 రోజులలోపుగా మీ యొక్క సహచార సంస్థలను చట్టపు విభాగము 4(3) క్రింద న్యాయనిర్ణేత ద్వారా ఎందుకు ఇట్టి ప్రకటనను నిర్ధారిస్తూ ఉత్తర్వులను జారీ చేయకూడదో తెలుపగలరని పిలుపునివ్వబడుచున్నది.

ఒకవేళ, ఏవేని అభ్యంతరములు/ప్రత్యుత్తర అఫిడవిట్లు ఉన్నట్లయితే, వాటిని ట్రిబ్యునల్ యొక్క తదుపరి విచారణ తేదీకి ముందుగా దిగువ సంతకందారు కార్యాలయము ఛాంబర్ నెం.15, గ్రౌండ్ ఫ్లోర్ 'ఎ' బ్లాకు, ఢిల్లీ హైకోర్టు, షేర్‌షా రోడ్డు, న్యూఢిల్లీ-110503 వారి ఎదుట ఫైల్ చేయవచ్చును/సమర్పించవచ్చును. ఒకవేళ అట్టి అభ్యంతరములు/ప్రత్యుత్తరములు మరియు పత్రాలు ప్రాంతీయ భాషల్లో ఉన్నట్లయితే, ఆంగ్లంలో తర్జుమా చేసిన కాపీలను జతపరచవలెను.

మీరు 08.12.2022న సా.4.00 గం.లకు ట్రిబ్యునల్ ఎదుట కోర్టు గది నెం.24, గ్రౌండ్ ఫ్లోర్ 'ఎ' బ్లాకు, ఢిల్లీ హైకోర్టు, షేర్‌షా రోడ్డు, న్యూఢిల్లీ-110503 వారి ఎదుట తదుపరి విచారణ ప్రక్రియ నిమిత్తం అధీకృత వ్యక్తి ద్వారా హాజరు కావచ్చును.

31వ అక్టోబరు, 2022 తేదీన అసాంఘిక కార్యకలాపాలు (నియంత్రణ) ట్రిబ్యునల్, ఢిల్లీ హైకోర్టు, న్యూఢిల్లీ యందు నా యొక్క చేవ్రాలు మరియు సీలు వేయబడి జారీ చేయబడినది.

(రితేష్ సింగ్)
రిజిస్ట్రారు
అసాంఘిక కార్యకలాపాలు (నియంత్రణ) ట్రిబ్యునల్

DP/9403/2022

## హెచ్ఐవి, ఎయిడ్స్ పట్ల ప్రజల్లో అవగాహన

పాడేరు, నవంబర్18, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పాడేరు మండలం కిందంగి పంచాయితీలో హెచ్ఐవి, ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆదేశానుసారం శుక్రవారం కిందంగి గ్రామంలో హెచ్ఐవి, ఎయిడ్స్ పట్ల ప్రజల్లో అవగాహనపై కళాజాత కార్యక్రమం నిర్వహించడం జరిగింది. హెచ్ఐవి, ఎయిడ్స్ ఎట్ల వస్తుంది. హెచ్ఐవి సోకిన వ్యక్తి పట్ల సమాజంలో ఆదరించడం, హెచ్ఐవి యాక్ట్ 2017, టోల్ ఫ్రీ నెం.1097, రోగుల పట్ల అంటరానితనంపై వీధి నాటకాలు ద్వారా ప్రజ లను చైతన్య పరచ్చుటకు కళారూపాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జమాల్ బాషా అడిషనల్ డిఎం అండ్ హెచ్ఓ సుబ్రహ్మణ్యం, జెండా ఊపి ప్రారం భించారు. ఎయిడ్స్ కంట్రోల్ సంస్థ సూపర్వైజర్ బద్రి, గ్రామ సర్పంచ్ కూడా శ్రీలక్ష్మి, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థులకు రక్షణ కలిపించండి:ఎస్ఎఫ్ఐ

పాడేరు, నవంబర్18, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువు తున్న పాంగి నవీన్ మరణంతో విద్యార్థుల సంఘాలు, ప్రజాసంఘాలు రెండు రోజుల నుండి పాఠశాల, ఐటీడీఏ ఎదురుగా ఆందోళన చేప ట్టారు. కేవలం పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు నిర్లక్ష్యం కారణంగానే ఈ ఘటన చోటు చేసుకుందని విద్యార్థుల నాయకులు మండిపడ్డారు. అయితే ఐటీడీఏ పీఓ, సంబంధిత అధికారు లు విద్యార్థి కుటుంబనికి న్యాయం జరిగే విధంగా స్పష్టమైన హామీ ఇవ్వాలని, ఆందోళనకు దిగారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రభు మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాలలో అధికారులు పర్యవేక్షణ లేకపోవడం వలనే గిరిజన విద్యార్థులు మృత్యువు వాతకు గురువ్వుతున్నారని చెప్పారు. ఈ ఘటనకు కారకులైనా వారిని సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం ఆదుకో వాలని, ఎక్స్గ్రేషియా 20లక్షలు ఇవ్వాలని, ఉద్యోగ ఉపాధి కలిపించాలని కలెక్టర్కు ఐటీడీఏ అధి కారులు డిమాండ్ చేశారు. ఈ భాగంగా కలెక్టర్ చర్చలు జరపడంతో విద్యార్థుల తల్లిదండ్రు లు సామరస్యంగా ఉండడంతో ఆందోళన విరమించి, పోస్ట్మార్టం అంగీకరించారు. ఈ కార్య క్రమానికి విద్యార్థులు, ప్రజా సంఘాలు, పాల్గొన్నారు.

## జగనన్న క్రీడా సంబరాలు పోస్టర్ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

పాడేరు నవంబర్ 18 ప్రభాతవార్త



జగనన్న క్రీడా సంబరాలు 2022 పోస్టర్ను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శుక్రవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గిరిజన విద్యార్థిని విద్యార్థు లు జగనన్న క్రీడా సంబరాలలో పాల్గొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని చెప్పారు. క్రీడల్లో గెలుపొం దిన విద్యార్థులకు ప్రభుత్వం నగదు బహుమతులను అందించనుందని చెప్పారు. గిరిజన యువ తకు జగనన్న క్రీడాసం బరాలపై అవగాహన కల్పించాలన్నారు. క్రీడల అధికారి జగన్మోహన్ మాట్లాడుతూ వాలీబాల్, బ్యాడ్మింటన్, క్రికెట్ క్రీడలను నిర్వహిస్తారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు డిసెంబర్ 21న రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా పోటీలు నిర్వహిస్తారని చెప్పారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు, జోనల్ స్థాయిలోను, జోనల్ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు రాష్ట్రస్థాయిలోనూ పాల్గొనే అవకాశం కల్పిస్తు న్నారు. ఈ కార్య క్రమంలో సబ్ కలెక్టర్ వి.అభిషేక్, డిఆర్ఓ బి.దయానిధి, గిరిజన సంక్షేమ శాఖ డిడి ఐ.కొండల రావు, పీఏవో వివస్ ప్రభాకర్ క్రీడ అధికారి జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటెన్సివ్ పేరుతో గిరిజన యువతకు ఇబ్బందులు : గిరిజన విద్యార్థి సంఘం

పాడేరు, నవంబర్18, ప్రభాతవార్త



ఆదివాసి ప్రాంతంలో ఉన్నటువంటి గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో అనగా, చింతపల్లి, పాడేరు, అరకువేలి, మర్రిపాలెం కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఇంటెన్సివ్ అనే పేరుతో వారు చదువుతున్న గ్రూపుకు సంబంధం లేకుండా వ్యాపారాలు అనగా జిరాక్స్ షాప్, మెకానిక్ షాప్, రెస్టారెంట్, వాటర్ ప్లాంట్, టైలరింగ్, ఫోటోషాప్, ఫైన్ మిల్లు, జిసిసి పెద్మాపురం గార్డెన్, కిరాణా షాపుల లో అలాగే గ్రామ సచివాలయాల పేరిట వ్యాపారాలు చేయించే విధంగా వ్యవహరిస్తున్నారు. ఒక డిగ్రీ చదువుతున్న విద్యార్థికి ఇప్పుడు ఇస్తున్నటువంటి ఇంటెన్సివ్ పద్ధతి వలన వారికి చదువుల నిమిత్తం ఎటువంటి ఉపయోగం లేదని భావిస్తున్నాము. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఉద్యోగ అవకాశాలు లేక చాలామంది యువత టెన్త్, ఇంటర్, డిగ్రీ, పిజి, బిఈడి చదువులు చదువుకున్న టువంటి నిరుద్యోగ యువత చాలా మంది ఖాళీగా ఉన్నారు. అలాంటి వారికోసం ఒక ఇన్స్టిట్యూట్ పెట్టి ఇటువంటి వ్యాపారాల నేర్పిస్తే చాలావరకు నిరుద్యోగిత తగ్గుతుందని అలాగే అల్లూరి జిల్లాలో గల సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) తరఫున గిరిజన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేలా ఇటువంటి ఇన్స్టిట్యూట్లను ఏర్పాటు చేయాలని గిరిజన విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. కావున తక్షణమే డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని, విద్యార్థు లను తమ ఇంటెన్సివ్ విధానాన్ని రద్దుచేసి విద్యార్థులను యధావిధిగా తమ తరగతులను నిర్వ హించి వాళ్లకి మంచి భవిష్యత్తు చూపించాలని గిరిజన విద్యార్థి సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. లేకపోతే దీన్ని దీర్ఘస్థాయిలో ఉండించి ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లడానికి గిరిజన విద్యార్థి సంఘం వెనకాడదని హెచ్చరిస్తున్నారు. గిరిజన విద్యార్థి సంఘం నాయకులు బి. మాధవ్రావు (సెక్రెటరీ) ఎం.బాబుజీ, వి.రవీంద్ర, వి.నానిబాబు, సూరి, ప్రభాకర్ పాల్గొన్నారు.

## పదివేల ఎకరాలలో పండ్ల తోటలు పెంపకం

చోడవరం నవంబర్ 18 ప్రభాతవార్త



దండకారణ్య సమాఖ్య ఆధ్వర్యంలో విశాఖ ఏజెన్సీలో 10వేల ఎకరాలలో పండ్ల తోట లు పెంపకానికి సంబంధించి ఢిల్లీ కంపెనీ ప్రతి నిధులు సుప్రియ చిన్నా సింగ్తో అల్లూరి జిల్లాలో పనిచేస్తున్న దండకారణ్య రైతు ఉత్పత్తి దార్ల సంఘం సమాఖ్య శుక్రవారం చర్చించారు. సభ్యత్వ సం ఘాల ప్రతినిధులు అనంతగిరి, డుంబ్రి గూడ, హుకుంపేట, పాడేరు, జి.మాడుగుల, చింతపల్లి, జీకే వీధి మండలాల నుండి ప్రతినిధులతో నాన్ స్కెడ్యూల్ ఏరియాలో స్కెడ్యూల్ ప్రాంతం నుండి కొన్ని సంస్థలు 10వేల హెక్టార్లలో కలప, కలపేతర, పండ్ల తోటల పెంపకానికి సంబంధించిన ప్రాజె క్ట్ ఆర్ట్ సంస్థ ద్వారా అమలు చేయుటకు ముందుకు రావడం జరిగింది. చింతూరు, రంపచోడ వరం ప్రాంతాలను కూడా ఈ ప్రాజెక్ట్ లో అభివృద్ధి చేయనుంది. ముఖ్య ప్రతినిధులతో ఆర్ట్ సెంట్రల్ ఆఫీస్ చోడవరంలో ఆర్ట్ ప్రసాద్ అధ్యక్షతన సమావేశం జరిగింది. అటవీ శాఖ వారి ప్రతిపాదనతో ముఖ్యంగా డిఎఫ్ఓ, ఎఫ్ఆర్ఓ, బిల్లింగ్ రామ్ నరేష్ చొరవతో దీర్ఘ కాల ప్రాజెక్ట్ అమలుకు అంగీకారం తెలపడం జరిగింది. ఆదివాసి ప్రజా సంఘాలు, లైక్ మైండెడ్ సం స్థల అధినేతలు టీమ్గా ఏర్పడి ఈ దీర్ఘ కాలిక మెగా ప్రాజెక్టును అమలు చేయుటకు ఆర్ట్ సంస్థ, చైతన్య సంస్థలు ముందుకు రావడం జరిగింది. అల్లూరి సీతారామ రాజు జిల్లా, అనకాపల్లి జిల్లా ఆదివాసి గ్రామాల మండలాలలో కార్యక్రమం అమలు జరుగుతుంది. ఈ కార్య క్రమంలో అల్లూరి జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ సరస్వతి, మాలిని, త్రినాథ్, రవి, గాసి నాయుడు, రాజకుమార్, దమయంతి, పడాల్, రమేష్, సోమరాజు,సేతురాజు,పార్వతి, రాణి, వెనేష్, సూరిబాబు, జగ్గారావు, శ్రీను, విజయ లక్ష్మి సుమారు 50మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముక్క పోటీలు

మాడుగుల నవంబర్ 18 ప్రభాతవార్త



జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మాడుగులలో శుక్రవారం మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. గత నెల 28న పాఠశాలల స్థాయి పోటీలు నిర్వహించగా సుమారు వెయ్యి మంది విద్యార్థులు ఈ పోటీ పరీక్షలో పాల్గొన్నారు. ఇందులో అర్హత సాధించిన మాడుగుల, చీడికాడ, బుచ్చయ్య పేట మండలాలకు చెందిన 300 మంది విద్యార్థులకు స్థానిక వీనస్ కోచింగ్ సెంటర్లో పోటీలు నిర్వహించారు. పాఠశాలల స్థాయిలో పాల్గొన్న విద్యార్థులకు జన విజ్ఞాన వేదిక సభ్యులు ధృవపత్రాలుతో పాటు, నమ్మకాలు వాస్త వాలు, సైన్స్ నిజాలు, స్టీఫెన్ హాకింగ్ జీవిత చరిత్ర పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక డివిజన్ కమిటీ అధ్యక్షులు సురేష్ శాంతో, ప్రధాన కార్యదర్శి తాళపు రెడ్డి నాగచంద్ర, కార్యదర్శి గౌరీపట్టపు మహేష్, ఉపాధ్యక్షులు జాగాని ఈశ్వర రావు, కోశాధికారి గొట్టాపు చిన్నం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ పంటను ప్రోత్సహించండి

### దిగుబడి తక్కువైతే క్రాఫ్ ఇన్సూరెన్స్ పొందండి -దళారీలు తూకం తక్కువ చూపిస్తే క్రిమినల్ కేసులు -జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, నవంబర్ 18, ప్రభాతవార్త



వరిపంట కోతకు వచ్చినందున గిరి రైతులను రెండవ పంటకు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. రైతులకు మేలు చేకూరేలా వ్యవసాయాధికారులు కృషి చేయాలన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగిన జిల్లా వ్యవసాయ సలహా సంఘం సమావేశంలో కలక్టర్ మాట్లాడుతూ బెంగాల్ గ్రామ్ విత్తనాలను సబ్సిడీపై సర ఫరా చేయటానికి ప్రతిపాదనలు పంపిం చాలని, అదేవిధంగా, ఆవాలు, కూరగాయలను రెం డవ పంటగా ప్రోత్సహించాలని సూచించా రు. కాఫీ గింజలు కోతకు వచ్చినందున మార్కెట్లో కాఫీకి ఉన్న డిమాండ్, ధరలను దృష్టిలో ఉంచుకొని మధ్యవర్తులు ధర తగ్గించి కొనుగోలు చేయరాదని ఆదేశించారు. క్రాఫ్ ఇన్స్యూరెన్స్ చేయించుకున్న వారు దిగుబడి తగ్గితే సంబంధిత మండల వ్యవసాయాదికారిని సంప్రదించి ఇన్స్యూరెన్స్ పొందాలని సూచించారు. దళారీలు తూకంలో తక్కువ చూపిస్తే అందుకు సంబం ధిత వ్యవసాయ సహాయకులు భాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. 30 కోల్డ్ స్టోరేజ్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ఉద్యాన, వ్యవసాయ సహాయకులకు లక్ష్య నిర్దేశం గావించి లబ్దిదారులను ఎంపిక చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

### మన పంట -ధరలపై నియంత్రణ మనదే

మన పంటకు మనమే ధర నిర్ణయించాలని, ఇందులో మధ్యవర్తుల ప్రమేయం ఉండరాదని కలెక్టర్ సూచించారు. కాఫీ రైతులను ఒక త్రాటిపైకి తీసుకు వచ్చి పండు స్థాయిలో కిలో రూ.60లు, చెర్రీ స్థాయిలో రూ.180లు, పార్చ్మెంట్ స్థాయిలో 330లకు తక్కువ కాకుండా అమ్మకాలు జరిగేలా చూడాలన్నారు. మధ్యవర్తులు వ్యాపారులు సహకరించాలని కోరారు. మధ్యవర్తులతో సమావేశమై వారికి అవగాహన కల్పించాలని ఆదేశించారు. అదేవిధంగా పసుపు అమ్మకాలు కూడా జరగాలని, మంచి నాణ్యమైన పసుపు అందించాలని, అందులో ఎటువంటి మిక్సింగ్ లేకుండా చూడాలని ఆదేశించారు. రైతు భరోసా కింద 4900 మంది రైతులు పెండింగ్ లో ఉన్నందున వారికి వెంటనే ఇ కేవైసి పూర్తిచేసి తదుపరి రైతు భారోశా నాటికి లబ్ది చేకూర్చాలని కలెక్టర్ ఆదేశించారు. పిఎం కిషాన్ క్రింద 13000 మందికి కూడా కేవైసి అప్డేట్ చేయాలన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగులు ఫ్లెక్సీలను కలెక్టర్ ఆవిష్కరించారు.

### రూ.1946.10కోట్లతో ఫొటన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ 2023-24 ఆవిష్కరణ

నాబార్డ్ ఆధ్వర్యంలో ఫొటన్సియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ 2023-24 పుస్తకాన్ని ఆవిష్కరించారు. 2023-24 ఆర్దిక సంవత్సరంలో రూ.1946.10 కోట్ల రుణాలు వ్యవసాయ, వ్యవసాయేతర రంగాలకి అందించటానికి అంచనా వేసి, అందులో పంటలు పెంచుకోవటానికి రూ.1272.29 కోట్లు, భూ అభివృద్ధి, వ్యవసాయ యాంత్రీకరణ, పండ్ల మొక్కలు పెంపకం,పాడి పరిశ్రమలకు రూ.165.14 కోట్లు, సూక్ష్మ, చిన్న, మధ్య, పరిశ్రమలకు రూ.177 కోట్లు, గృహనిర్మాణంకు రూ. 66కోట్లు, స్వయం సహాయక బృందాలకు రూ.187.32 కోట్లు, ఎగుమతి రంగానికి రూ.2.40 కోట్లు, విద్యా రంగానికి రూ.6.20 కోట్లు కేటాయించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ సరస్వతి, నాబార్డ్ డిజిఎం శ్రీనివాసరావు, ఎల్డిఎం రవితేజ, జల వ్యవసాయ, ఉద్యాన శాఖాధికారులు బి.ఎస్.నందు, రమేష్, మార్కెటింగ్ ఎడి రాకేశ్, పౌర సరఫరాల సహాయ మానేజర్ సాయి, డిఆర్డిఎ పిడి మురళి, వ్యవసాయ శాస్త్రవేత్త సందీప్, వ్యవసాయ సహాయ సంచాలకులు, వ్యవసాయాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దీపోత్సవ కార్యక్రమం

**చోడవరం నవంబర్ 18 ప్రభాతవార్త**



కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి చోడవరం స్వయంభు గౌరీశ్వరస్వామి వారి సన్నిధిలో నిర్వహించిన దీపోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. వేల మంది భక్తులు పాల్గొని స్వామివారి సన్నిధిలో దీపాలు వెలిగించుకున్నారు. ఈ ఏడాది 31,000 దీపాలు వెలిగించాలని లక్ష్యంగా పెట్టుకొని కార్యక్రమం నిర్వహించారు. 2019లో 11000 దీపాలతో ప్రారంభించి 2021లో 21వేల దీపాలు వెలిగించగా ఎడది 31వేల దీపాలు వెలిగించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేశారు. దేవాది శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.

## భీమిలి బీచ్లో ఇద్దరు విద్యార్థులు గల్లంతు

భీమునిపట్నం, నవంబర్ 18, ప్రభాతవార్త

సరదాగా సముద్రంలో స్నానానికి దిగిన ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులను మృత్యువు కబళించింది. అనిట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు శుక్రవారం ఉదయం కాలేజ్ నుంచి బయలుదేరి భీమిలి బీచ్ కి చేరుకున్నారు. అక్కడ దిగిస్నానం చేద్దామని ప్రయత్నించారు. ఇంతలోనే పెద్ద ఎత్తున అలలు ఎగసే పడటంతో మధురవాడ కార్ షెడ్ కి చెందిన కుడితి సాయి(19), పెందుర్తి ప్రాంతానికి చెందిన ఏమల సూర్య(19) సముద్రంలోనికి కొట్టుకు పోయారు. ఈ సంఘటనను కళ్లారా చూసిన తోటి విద్యార్థులు వెంటనే భీమిలి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి గల్లంతయిన ఇద్దరు విద్యార్థులు ఆచూకీ కోసం వెతుకులాట ప్రారంభించారు. ఆరుగురు గజ ఈత గాళ్ళు వీరి కోసం విస్తృతంగా వెతుకుతున్నారు. అలాగే భీమిలి ఐ.ఎన్.ఎస్. కళింగ గాలింపు చర్యలు చేపట్టారు. ఏరియల్ చర్యలు చేపట్టారు. ఘటన గురించి తెలిసిన వెంటనే ఈ విద్యార్థుల కుటుంబీకులు భీమిలి బీచ్కి చేరుకున్నారు. కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు శోక హృదయంతో రోదిస్తున్నారు. కేసు నమోదు చేసి మధురవాడ ఏసిపి చుక్కా శ్రీనివాసరావు నేతృత్వంలో భీమిలి సిఐ కె. లక్ష్మణమూర్తి దర్యాప్తు చేస్తున్నారు.

## గంజాయి విక్రయాలపై టాస్క్ ఫోర్స్ కొరడా

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

గంజాయి విక్రయాలపై టాస్క్ ఫోర్స్ పోలీసులు కొరడా ఝుళిపించారు. విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో పలు ప్రాంతాల్లో దాడులు నిర్వహించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పోలీస్ కమిషనర్ శ్రీకాంత్, స్పెషల్ బ్రాంచ్ ఏడిసిపి ఆనంద రెడ్డి ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఏసీపీ త్రినాథ్రావు సూచనల ప్రకారం విశ్వసనీయ సమాచారంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు.

### ఎయిర్పోర్ట్ పిఎస్ పరిధిలో..

ఎయిర్పోర్ట్ పిఎస్ పరిధిలో డీ-మార్ట్ దగ్గర అనకాపల్లికి చెందిన గండి జగదీష్, గుమ్మలి కుమారిలను అదుపులోకి తీసుకొని వారి నుండి 140 కేజీల గంజాయి, రెండు ఫోన్లు, ఒక బైకు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను ఎయిర్పోర్ట్ పోలీసులకు అప్పగించారు.

### కంచరపాలెం పరిధిలో...

కంచరపాలెం పీఎస్ పరిధి సాయిరాం నగర్ ప్రాంతంలో గంజాయి విక్రయాలు చేస్తున్న జీకే వీధికి చెందిన పంగి మహేంద్రం, పంగి రాజేంద్రలను అదుపులోకి తీసుకొని వారి నుండి 10 కేజీల గంజాయి, మూడు సెల్ ఫోన్లు, రూ.2120లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కంచరపాలెం పోలీసులకు అప్పగించారు. అలాగే అదే పిఎస్ పరిధి జ్ఞానపురంలో యువతకు గంజాయి విక్రయిస్తున్న జెండా చెట్టు, బుపేష్ నగర్కు చెందిన ఇసురు రెడ్డి అలియాస్ సాదువును అదుపులోకి తీసుకొన్నారు. అతని నుండి 1.1 కేజీ గంజాయి, రూ.840లు,సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.

## ఆన్లైన్లో వివాహితను వంచించి ప్రేమ పేరుతో మోసం

### మోసగాడు అరెస్ట్.. రిమాండ్కి తరలింపు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఆన్లైన్లో పరిచయం, ప్రేమ, బ్లాక్మెయిల్, జైల్, ఇది నేటి యువత అనుసరిస్తున్న ధోరణి, ఇన్స్టాగ్రామ్లో ఫ్రెండ్ రిక్వెస్ట్ పెట్టి పరిచయం చేసుకొని ప్రేమ పేరుతో మచ్చిక చేసుకుని తర్వాత డబ్బులు డిమాండ్ చేసిన వ్యక్తిని సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే నగరానికి చెందిన వివాహితకి ఇన్స్టాగ్రామ్లో ఫ్రెండ్ రిక్వెస్ట్ వచ్చింది. దీంతో యాక్సెప్ట్ చేయగా సదరవ్యక్తి పరిచయం చేసుకుని తర్వాత మంచి మాటలు చెప్తూ వివాహితను వంచించాడు. ప్రేమ పేరుతో మోసం చేసి, ఆ రికార్డ్స్, వాట్సాప్ చాట్, రికార్డు చేసిన వీడియోకాల్స్ని సోషల్ మీడియాలో పెడతాం అని బెదిరించి డబ్బులు డిమాండ్ చేయడం, సెక్సువల్ హెరాస్మెంట్ చేయడం కూడా మొదలు పెట్టాడు. దీంతో సదరు మహిళ చాలా సార్లు డబ్బులు పంపించింది. మోసగాడు ఆ తర్వాత కూడా డబ్బులు, సెక్సువల్ హెరాస్మెంట్ చేయగా వేధింపులని తట్టుకోలేని సదరు మహిళ సైబర్ క్రైమ్ పోలీసులని ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన ఇన్స్పెక్టర్ కే.భవాని ప్రసాద్, సాంకేతికత సహాయంతో నేరస్తుడు తిరుపతి జిల్లా, గూడూరులో ఉన్నాడని తెలుసుకొని తన సిబ్బందిని గూడూరుకి పంపించి నిందితుడ్ని అరెస్ట్ చేసి కోర్టులో హాజరపరచి రిమాండ్కి తరలించారు. నేరస్థుడిపై గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్లో రౌడీషీట్ ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. గతంలో ఒక మర్డర్ కేసులో ఏ-2గా ఉన్నట్టు గుర్తించారు. తెలియని వ్యక్తుల నుంచి సోషల్ మీడియాలో ముఖ్యంగా ఇన్స్టాగ్రామ్ ఫేస్బుక్ వాట్సప్ నందు రిక్వెస్ట్ వచ్చిన యాక్సెప్ట్ చేయకుండా ఉండాలని, అపరిచిత వ్యక్తులు పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తులతో సాంగత్యం పనికి రాదని, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ కే భవాని ప్రసాద్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## నౌకాదళ అధికారులకు గీతం ఎమ్డిపి

రుషికొండ, నవంబర్ 18, ప్రభాతవార్త



భారత నైకాదళం అధికారులకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో కార్యాలయం నిర్వమణ మరియు నాయకత్వ లక్షణాలపై గత అయిదు రోజులుగా జరుగుతున్న మేనేజ్మెంట్ డవలప్మెంట్ ప్రోగ్రామ్ (ఎమ్డిపి) శుక్రవారం ముగిసింది. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి నౌకాదళ అధికారులు ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ అమిత్భద్రా మాట్లాడుతూ క్రమశిక్షణ, నాయకత్వ పటిమకు భారత నౌకాదళం పెట్టింది పేరని అయితే పరిపాలనా పరంగా గమనించాల్సిన నూతన అంశాలపై వారికి గీతం నిపుణుల ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. కార్యక్రమ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎమ్ ఎస్ వి ప్రసాద్ మాట్లాడుతూ గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ద్వారా కార్పొరేట్ రంగంలోని వారికి వివిధ విభాగాలలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లుగా విధులు నిర్వహిస్తున్న వారి అవసరాలకు తగిన విధంగా ఎమ్ డి పి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ సీనియర్ ప్రొఫెసర్లు కె అశోక్న, వైవివిఎస్ఎస్ ఎస్ ప్రసాద్,డా. కృష్ణకుమారి రిసోర్స పర్సన్లుగా వ్యవహరించారు.

## ఎపి రేడియాలజిస్ట్లకు యుకె నిపుణుల మార్గదర్శకం

### జిమ్సర్లో మూడు రోజుల శిక్షణ ప్రారంభం

రుషికొండ, నవంబర్ 18, ప్రభాతవార్త



రాష్ట్రంలోని రేడియోలజిస్ట్లకు వివిధ అంశాలపై మార్గదర్శకం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ఇండియన్రేడియోలాజికల్ అండ్ మేనేజింగ్ అసోసియేషన్ (ఏపిఐఆర్ఐఏ) దేశంలో మొదటి సారిగా యుకెకు చెందిన రాయల కాలేజ్ ఆఫ్ రేడియోలజిస్ట్స నిపుణుల సహకారంతో నిర్వహిస్తున్న మూడురోజుల శిక్షణ కార్యక్రమాలు శుక్రవారం గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్సర్) ప్రారంభం అయ్యాయి. యుకెకు చెందిన ప్రముఖ రేడియాలజీ నిపుణులు డా.రాదేష్ లాలం డా. హరుణ్గుప్తా, డా. యారోన్బెర్క్విజ్, డా. డానూబ్ దలిలి వైద్య రంగంలో రేడియాలజీకి సంబంధించిన నూతన విధానాలపై శిక్షణ ఇవ్వనున్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి రేడియోలజిస్ట్ పెద్ద ఎత్తునే హాజరయ్యారు గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రిసెర్చి (జిమ్సర్) ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి గీతాంజలి ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభిస్తూ రేడియాలజీ రంగంలో మార్పులపై లోతైన అవగాహనకు శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. యుకె రేడియాలజీ నిపుణుడు డా.రాజేష్ లాలం మాట్లాడుతూరాయల్ కాలేజ్ ఆఫ్ రేడియాలజిస్ట్ రెండేళ్ళ అంతర్జాతీయ ఫెలోషిప్లను నిర్వహిస్తోందని శిక్షణ పూర్తి చేసుకున్న వారికి రాయల్ కాలేజ్ ఆఫ్ రేడియాలజి సర్టిఫికేట్లను అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో ఏపిఐఆర్ఏ అధ్యక్షుడు డా.ఎస్ ఎస్ గురుప్రసాద్, కార్యదర్శి డా. బి సురేష్, జిమ్సర్ కళాశాల ప్రిన్సిపాల్ డా. జ్యోతి పద్మజ, అసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రామాజనేయులు జిమ్సర్ రేడియోలజీ విభాగ అధిపతి బి కె దుర్గాప్రసాద్ డా. వివి ఎల్ నరసింహరావు, గీతం కార్యదర్శి ఎమ్ భరద్వాజ తదితరులు పాల్గొన్నారు.

## 20న భారత్వికాష్ పరిషత్ క్విజ్ పోటీలు

### -విద్యార్థి ని విద్యార్థులకు ఆహ్వానం

అల్లిపురం, నవంబర్ 18, ప్రభాతవార్త

విశాఖ శాఖ ఆధ్వర్యంలో భారత్ కో జానో క్విజ్ పోటీలను ఈనెల 20వ తేదీన ఆదివారం ఉదయం 10గంటలకు ద్వారకానగర్ శ్రీకృష్ణ మందిరం లో నిర్వహిస్తున్నాము ఆరో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు జూనియర్సగాను తొమ్మిది పది తరగతుల వారిని సీనియర్స్ గా పరిగణించడమైనది. మీ పాఠశాలలోనే జనలర నాలెడ్జ్ పై మేధోశక్తి పరీక్ష నిర్వహించి విజేతలైన జూనియర్కి ఇద్దరు విద్యార్థులను సీనియర్ కు ఇద్దరు విద్యార్థులను పంపించవలెను ఉదయం విశాఖపట్నం స్థాయిలో క్విజ్ పోటీలు జరుగుతాయి అందులో విజేతలైన వారు పైన పేర్కొన్న పాఠశాలలో రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీల్లో కూడా పాల్గొంటారు తమ విద్యార్థులను క్విజ్ పోటీలకు పంపించి కార్యక్రమాన్ని విజయవంతం చేయమని మనవి చేయుచున్నామని ప్రోగ్రాం కన్వీనర్ ఎం వి రాజశేఖర్ భారత్ వికాస్ పరిషత్ విశాఖ నందు సంప్రదించాలని క్విజ్ పోటీల ప్రవేశం ఉచితము అని తెలిపారు. 9849582405 సంప్రదించాలని కోరారు.

## దివి గ్రాండ్బే హోటల్ ఘనంగా రాజౌపచారం మందుతున్న పుల్లని ఆరు రుచుల విందు

అల్లిపురం, నవంబర్ 18, ప్రభాతవార్త

వెల్కమ్ హోటల బై ఐటిసి హోటల్స్ దివీ గ్రాండ బే హోటల్ నందు ఈనెల రాజౌపచారం రాజుల విందు ఒకప్పటి రోజుల్లో రాజుల భోజనం అంటే అక్షరాలా విందు అని నిర్వహింస్తున్నట్లు హోటల్ యాజమాన్యం తెలిపింది. ఉప్పు, తీపి, చేదు, ఆస్ట్రిజెంట్ మందుతున్న పుల్లని ఆరు రుచులను కలిగి ఉంటుంది. ప్రకృతి ని ప్రభావితం చేసిన ఐదు అంశాలను కూడా కలిగి ఉండాలి శరీరంలోని ఏడు చక్రాలు దోషాలు లేదా ఇల్ను ప్రేరేపించకుండా ఉంటాయని ఆరోగ్యం మరియు సంపూర్ణ సంతృప్తిని అందిస్తాయి దక్షిణ్లతోని రాజౌపచారం మీ కోసం ఒక స్నీక్ పీక్ను తెస్తుంది. దక్షిణ భారతదేశంలోని పూర్వ సామ్రాజ్య రాజుల వంటకాలు ఇది జరిమానా కాంప్లెక్స్ కలయిక ద్వారా భోజన అనుభవం కలయక ద్వారా భోజన అనుభవం మీకు అందించబడింది.శాఖాహారం, ఆసైవం కింద ప్యాక్ చేసిన పదార్థాల మిశ్రమం మాంసాహారం, మత్స్యం భోజన అనుభవాలు రండి రాజులా చూసుకోండి రాజాపచారం యొక్క ఆనందాలలో మునిగిపోండి అని గోల్డెన్ హేట్ అవార్డు గ్రహీత సౌత్ ఇండియా చీఫ్ అసోసియేషన్ 2010 చీఫ్ ఆఫ్ ది ఈయర్ 2016 చీఫ్ ప్రవీన్ ఆనంద్ ఈ వివరాలను ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రతి నియోజకవర్గానికి ఒక్కొక్క కోటి రూపాయలు నిధులు

### -చర్చిల నిర్మాణం, మరమ్మత్తులకు ప్రభుత్వం 175కోట్ల రూపాయలు రపతిపాదనలు -ఏపీ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పరేషన్ చైర్మన్ జాన్వెస్లీ



అల్లిపురం, నవంబర్ 18, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా చర్చిల నిర్మాణం, మరమ్మత్తులకు ప్రభుత్వం 175కట్లో రూపాయలు ప్రతి నియోజకవర్గానికి ఒక్కొక్క కోటి రూపాయలు చొప్పున విడుదల చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేసిందని ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ జాన్వెస్లీ అన్నారు. కొత్త చిర్చిల నిర్మాణం , పాతవి మరమ్మత్తులు చేసుకొనుటకు చర్చి నిర్వహించే సంస్థలు స్మశాన వాటికల ఆధునికరణకు నిధులు ఇవ్వనున్నారు. ఈ నిధులు ఏపీ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స కార్పొరేషన్ ద్వారా విడుదల చేయబడతాయి కావున అవసరతలు ఉన్నవారు గ్రామీణ ప్రాంతాలలో అయితే ఎంపీడీవో ల ద్వారానో పట్టణ ప్రాంతాలలో జోనల్ ద్వారానో పట్టణ ప్రాంతాలలో జోనల్ కమిసనర్ ద్వారానో అప్లికేషన్లు ప్రభుత్వానికి పంపవవలసిందిగా ఏపీ స్టేట్ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్వెస్లీ కోరడం జరిగింది. జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చిన తరువాత క్రైస్తవులందరూ నవరత్నాలు పాస్టార్ గౌరవ వేతనం మరియు చర్చి నిర్మాణాలకు సంబంధించి అనేక రూపాలలో లబ్ధి పొందడం జరిగిందని తెలిపారు.

## గాయత్రి విద్యాపరిషత్లో కేన్సర్పై అవగాహన కార్యక్రమం

పియంపాలెం నవంబర్ 17 ప్రభాతవార్త



గాయత్రి విద్యాపరిషత్ డిగ్రీ,పిజీ కోర్సుల కాలేజీ ద్వారకానగర్ ప్రాగణం నందు కేన్సర్పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ అవగాహనా సదస్సులో మహాత్మగాంధీ కేన్సర్ హాస్పిటల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ వై.రజనీప్రియా బీకామ్ విద్యార్దులకు క్యాన్సర్పై అవగాహన కల్పించి, నివారణ వ్యాక్సినేషన్ గురించి తెలిపారు. ఈ అవగాహనా కార్యక్రమంలో హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ కె. గౌరిశంకర్, అధ్యాపకులు, మహాత్మగాంధీ క్యాన్సర్ హాస్పటల్ బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ యం.శ్రీరాంమూర్తి, ఏరియా బిజినెస్ మేనేజర్ జి.దినేష్ పాల్గొన్నారు.

## ఫ్రైడే-డ్రైడే కార్యక్రమంలో పాల్గొన్న డియంహెచ్ఓ

పియంపాలెం నవంబర్ 18 ప్రభాతవార్త



చినగంట్యాడ గ్రామం, గాజువాక ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిదిలో ఫ్రైడే-డ్రైడే సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లావైద్య శాఖాదికారి డాక్టర్ కె.విజయలక్ష్మి పాల్గొని ప్రజలకు నీటిగుంటలు లేకుండా చూసుకోవాలని, ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని స్దానిక ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిదంగా డెంగ్యూ నిర్మేలన, మలేరియా నివారణ పద్దతులు తెలియజేస్తూ దోమ లార్వా పెరటకుండా ఓపెన్ డ్రైనేజిలు శుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కలుగజేసారు. ఇదే ప్రాంతంలో ఎల్సిడిఎస్, లెప్రసీ కేసు డిటెక్షన్ సర్వే గాజువాకలో ఏవిదంగా జరుగుతుందో పరిశీలించి తగుజూచలను ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో స్దానిక వైద్యులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త







# 24 నుంచి మార్గశిరమాసోత్సవాలు

## భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలి-జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్

ప్రభాతవార్త, విశాఖపట్నం

మార్గశిరమాసోత్సవాల్లో భక్తులకు ఎటు వంటి ఇబ్బందులు తలెత్తకుండా అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ తెలి పారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మార్గశిరమాసోత్స వాలు సందర్భంగా శ్రీకనకమహాలక్ష్మి దేవ స్థానంలో జరుగు ఏర్పాట్లుపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిగతా11లో



చంద్రబాబుకు అధికార దాహం

# తప్పు చేసిందేమీ లేదు

## ట్వీట్టర్ వేదికగా విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, నవంబర్ 18, ప్రభాతవార్త



2024లో రాష్ట్ర ప్రజలు తనను ఎన్నుకోకపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని చంద్రబాబు చేసిన ప్రకటన అతని స్వార్ధ ప్రయోజనాలకు, అధికార దాహానికి అద్దం పడుతోందని రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం టీట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. చంద్రబాబు నాయకత్వంలో టీడీపీ స్వార్ధ ప్రయోజనాల కోసం, అధికారం కోసం ప్రాకులాడటం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదనిఅన్నారు. 2014 ఎన్నికల్లో టీడీపీ ఓటు వేయడమంటే ఓటు వృధా చేయడమేనని అన్నారు. కుప్పం ప్రజలు తరిమి కొట్టికప్పుడే చంద్రబాబుకు చివరి ఎన్నికలు అని అర్ధమయ్యిండాలని, అది మర్చిపోయి ఇప్పుడు 2024 చివరి ఎన్నికలు అని చెప్పుకోవడం అతని అవివేకమని అన్నారు. 40 సంవత్సరాల ఇండస్ట్రీ చంద్రబాబుకు ఇప్పటికైనా అర్ధమవ్వడం గొప్ప విషయమేనని అన్నారు. పది రోజులకోసారి రాష్ట్రానికి వచ్చిపోయే టూరిస్టు చంద్రబాబుకు గెలుపు ఓటములతో పనేముందని ఎద్దేవా చేశారు.

### అభివృద్ధి పథంలో నర్సాపురం

నర్సాపురంలో పలు అభివృద్ధిపనులకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రారంభిస్తున్నారని విజయసాయిరెడ్డి తెలిపారు. వంద పడకల ఆస్పత్రి, ఫిషింగ్ హార్బర్, ఆక్వా యూనివర్సిటీ, ఆర్టీసీ బస్‌స్టాండ్‌లు ప్రారంభించనున్నాని వివరించారు. నర్సాపురం అభివృద్ధికి సీఎం చిత్త శుద్ధితో కృషిచేస్తున్నారన్నారు. స్థానిక ఎంపీ మాత్రం నియోజకవర్గాన్ని పట్టించుకోకుండా, ఢిల్లీలో సంబంధంలేని కార్యక్రమాల్లో పాల్గొని, అక్రమంగా తాను సంపాదించుకున్న ధనాన్ని లెక్కపెట్టుకుంటూ కాలం గడుపుతున్నాడని పేర్కొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో ఆంధ్రప్రదేశ్ ముందంజ

## పరిశుభ్రతలో విశాఖ నగరం అద్భుతం-ఐఐపిఏ డైరెక్టర్ జనరల్ సురేంద్రనాథ్ త్రిపాఠి

ప్రభాతవార్త, విశాఖపట్నం

కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలులో ఆంధ్రప్రదేశ్ అందరికంటే ముందు వరుసలో ఉందని డైరెక్టర్ జనరల్, ఐఐపిఏ సురేంద్రనాథ్ త్రిపాఠి పేర్కొనా న్నరు. అడ్వాన్స్‌డ్ ప్రొఫెషనల్ ప్రోగ్రాం ఇన్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ (ఏపిపిపిఏ) 48వ విజిట్‌లో భాగంగా 38 మంది సభ్యులున్న ఈ బృందం రెండవ రోజు పర్యటనలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్, జీవీఎంసీ కమిషనర్ పి. రాజాబాబుతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో డైరెక్టర్ జనరల్ సురేంద్రనాథ్ త్రిపాఠి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అందరికంటే ఎక్కువగా సద్వినియోగం చేసుకుంటోందన్నారు. సచివాలయ వ్యవస్థ, గ్రామ వాలంటీర్ల ద్వారా గ్రామస్థాయిలో పనితీరు చాలా అద్భుతంగా ఉందని కొనియాడారు. రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్ల పనితీరు చాలా బాగుందని తెలిపారు. ఎస్‌హెచ్‌జీ, అంగన్వాడీ వ్యవస్థ చాలా బాగా పనిచేస్తున్నాయని అన్నారు. డీబీటీ ద్వారా ప్రజలకు ఆర్థికంగా లబ్ధిచేకూర్చుట ద్వారా వారి జీవన స్థితి మెరగుపరచడానికి ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. అదే విధంగా స్వచ్ఛతలో విశాఖ నగరం ఎంతో అద్భుతంగా ఉందని కొనియాడారు. జీవీఎంసీ కమిషనర్ పి. రాజాబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జిల్లాలో అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. విశాఖ జిల్లాలో 5స్టార రేటింగ్ జిల్లాగా నమోదయిందని





పేర్కొన్నారు. రోజుకు సమారు 900 మెట్రిక్ టన్నుల చెత్తను సేకరించడం జరుగుతుందన్నారు. ప్లాస్టిక్,ను రిసైకిల్ చేయడానికి రీసైక్లింగ్ ప్లాంట్ కూడా అందుబాటులో ఉందన్నారు. జిల్లాలో ఎక్కడా మంచి నీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సుమారు 80 నుంచి 90 లక్షల బహిళలకు ద్వారా రుణాల ద్వారా లబ్ధి పొంతున్నారన్నారు. జెసి కె.ఎస్.విశ్వనాధన్ మాట్లాడుతూ పేదలందరికీ ఇళ్ళు అందించడంలో ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. నాడు నేడు ద్వారా 11వందల పాఠశాలలు నిర్మించామని , కొత్తగా 321 నిర్మాణం జరుగుతున్నాయని చెప్పారు. అమ్మఒడి ద్వారా తల్లుల ఖాతాలో నేరుగా సొమ్ము జమ అవుతుందన్నారు. డ్రాపౌట్లను అరికట్టడంలో ఈ పథకం ఎంతగానో ఉపయోగపడిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన పీఎంఏవై, ఎస్ఎస్ఏ, ఎంజీఎన్‌ఆర్ఈజీఏ, ఎన్ఆర్ఎల్ఎం, మిషన్ అంత్యోదయ, ఎస్‌బీఎం,ఎన్ఆర్ హెచ్ఎం పథకాల అమలుకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జాయింట్ కలెక్టర్ సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి.ఎన్.అలోక్, ప్రోగ్రాం డైరెక్టర్ ఐఐపిఏ, అడిషనల్ డైరెక్టర్ ఐఐపిఏ కుసుమ్ లతా, బృందంలోని కేంద్రంలోని వివిధ శాఖల అధికారులు, త్రివిధ దళాల ఉద్యోగులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పరిశ్రమల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

## జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి

అనకాపల్లి, ప్రభాతవార్త

పరిశ్రమల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడంలో మరింత జాగ్రత్తలు తీసుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఇండస్ట్రీయల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐఎస్ఐ అనుమతి పొందిన వాటినే వాడాలని, దానికి సంబంధించిన అవగాహన కొరకు బ్యూరో ఆఫ్ ఇండస్ట్రీయల్





స్టాండర్స్, ప్రతినిధి వివరిస్తారని చెప్పారు. అచ్యుతాపురం పారిశ్రామిక వాడలో అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటు చేఇస సిఎస్ఆర్ నిధులతో దాన్ని నిర్వహించాలని ఆదేశించారు. పరవాడ ఫార్మసిటీలో సబ్ స్టేషన్ ఏర్పాటు కొరకు ఆరు ఎకరాల భూమిని మంజూరు చేసినట్లు చెప్పారు. అచ్యుతాపురం, ఎస్పీజెడ్‌కు బస్సులు నడపాలని ఆర్టీసీ ఆర్ఎంను ఆదేశించారు. అంతకు ముందు ఆయన పెండింగ్ అప్లికేషన్స్ గురించి చర్చించారు. 25 పరిశ్రమలకు 680 లక్షలు ఇంటెన్సివ్ ఇచ్చినట్లు డిఐసి జనరల్ మేనేజర్ శ్రీధర్ తెలిపారు. అచ్చుతాపురం అనకాపల్లి రోడ్డు అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఈఎస్ఐ ఆసుపత్రి పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్స్ ప్రతినిధి కృష్ణన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఐఎస్ఐ మిగతా11లో

# నాడు-నేడు ద్వారా విద్యాలయాల్లో ఉన్నత ప్రమాణాలు

## సాంఘీక సంక్షేమ శాఖామాత్యులు డాక్టర్ మేరుగ నాగార్జున



ప్రభాతవార్త, విశాఖపట్నం

నాడు-నేడు పతకం ద్వారా పాఠశాలలు, రెసిడెన్సియల్ స్కూల్స్, రెసిడెన్సియల్ కాలేజీలకు నూతన భవనాలతోపాటు అనేక మౌలిక వసతులు అందుబాటులోకి వచ్చాయని సాంఘీక సంక్షేమశాఖామాత్యులు డాక్టర్ మేరుగ నాగార్జున అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక ప్రభుత్వ అతిధిగృహంలో ఎస్‌సి రెసిడెన్సియల్ స్కూల్స్, కాలేజీల ప్రిన్సిపాల్‌తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన విద్య, మధ్యాహ్నం భోజనం, విద్యార్థులకు వసతి తదితర అంశాలపై చరి ్చంచారు. అదే విధంగా నాడు-నేడు ద్వారా చేపట్టిన పనులపై సమీక్షించారు. అనంతరం మంత్రి చినగదిలి మండలంలో సాంఘీక సంక్షేమశాఖ బాలుర వసతి గృహంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వసతి గృహంలో రమాభాయి అంబేద్కర్ లై బ్రరీతోపాటు విద్యార్థులకు ఏర్పాటు చేసిన ప్యూరిఫై వాటర్ ఫిల్టర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విఎంఆర్‌డిఏ ఛైర్మన్ అక్కరమాని విజయనిర్మల, రెల్లి కార్పొరేషన్ ఛైర్మన్‌వడ్డాది మధుసూదనరావు, ఎస్‌సి కార్పొరేషన్ జనరల్ మేనేజర్ సునీల్ రాజ్‌కుమార్, సోషల్ వెల్ఫేర్ జాయింట్ డైరెక్టర్ రమణమూర్తి, రమాభాయి అంబేద్కర్ వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు, జి అర్జున, డాక్టర్ బి. ఉదయకుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.





### గంజాయి విక్రయాలపై టాస్క్‌ఫోర్స్ కొరడా

పలు పోలీస్ పరిధిలో దాడి

ఐదుగురు అరెస్ట్.. 151.1 కేజీల గంజాయి స్వాధీనం

వార్త 6లో

### భీమిలీ బీచ్‌లో ఇద్దరు విద్యార్థులు గల్లంతు

ఇద్దరూ అనిట్స్ కాలేజీ ఇంజనీరింగ్ విద్యార్థులే-సరదాగా సముద్రంలో దిగితే మృత్యువు కబళించింది

ఆచూకీ కోసం విస్తృతంగా వెతుకులాట

వార్త 6లో



# గడపగడపకు సంక్షేమం, సాధికారత, సామాజిక న్యాయం దిశగా పనిచేస్తున్నాం

## రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



అనకాపల్లి , ప్రభాతవార్త

చేనుల పాలెం గ్రామాన్ని మరింత సస్యశ్యామలంగ తీర్చిదిద్దే దిశగా ఆలోచన చేస్తున్నామని మంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని 120కార్డులను పరిశీలించి లబ్దిదారులను పలకరించి వారికి ప్రభుత్వం మిగతా11లో



# ఐటీ అభివృద్ధికి సహకరించండి

## విశాఖ ఎంపీ సత్యనారాయణ కేంద్ర మంత్రికి లేఖలో వినతి



విశాఖపట్నం, నవంబర్ 18, ప్రభాతవార్త

విశాఖ ఐటీగా అభివృద్ధి చెందేందుకు అన్ని అర్హతలున్నాయని, అటువంటి విశాఖకు ఐటీఐఆర్, సీడీఏసీ మంజూరు చేయాలంటూ కేంద్ర రైల్వే శాఖా మంత్రి అశ్విన్ వైష్ణవ్‌కు విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ లేఖలో విన్నవించారు. రుషికొండ ఐటీ సంస్థల అసోసియేషన్ ప్రతినిధులు ఎంపీకి విన్నవించిన నేపథ్యంలో.. ఎంపీ సత్యనారాయణ స్పందించి.. కేంద్ర మంత్రి అశ్వన్ వైష్ణవ్‌కు లేఖలో వివిధ అంశాలను పేర్కొన్నారు. ఏపీలో జీడీపీలో విశాఖ 9వ స్థానంలో వున్న పెద్ద నగరమని, అన్ని రకాలుగా అనుకూలంగా వున్న నగరమని ఆయన లేఖలోమిగతా11లో

# చెప్పాలని ఉంది చిత్ర యూనిట్ సందడి

అల్లిపురం, నవంబర్ 18, ప్రభాతవార్త



ప్రేమ , హాస్యం, ఎమోషనల్ కథాంశం తో మల్టీ జానర్ ఫిల్ మ్గా రూపొందుతున్న చెప్పాలని ఉంది సినిమా డిసెంబర్వ 9న విడుదల కానుందని ప్రేక్షకులు అందరూ విజయవంతం చిత్రం మీరో యాష్ పూరి కోరారు. చెప్పాలని ఉంది చిత్ర యూనిట్ ప్రమోషనల్ టూర్‌లో భాగంగా శు క్రవారం డాబాగార్డెన్స్‌లో ఉన్న ఒక హోటల్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా హీరో యష్ పూరి మాట్లాడుతూ ఈ సినిమా 6ఏళ్ల వయస్సు నుంచి 60ఏళ్ల వయస్సు వారు అందరూ చూడాల్సిన సినిమా అని అన్నారు. ఈసినిమాలో తాను ఓ బలమైన మెండితనం కలిగిన జర్నలిస్ట్ రోల్ ప్లే చేశాను, అన్నారు. ఈ సినిమా షూటింగ్ 80శాతం హైదరాబాద్‌లో రామోజీ ఫిల్ మ్‌సిటీ లో జరిగిందని 18రోజులు కాశ్మీర్‌లో జరిగిందని చెప్పారు. షూటింగ్ లో భాగంగా చిరంజీవి గాడ్‌ఫాదర్ సెట్‌కి వెళ్ళడం ఆయనని కలిసే భాగ్యం కలిగిందన్నారు. సూపర్ గుడ్‌ఫిల్ మ్ బ్యానర్ పై 94వ చిత్రంగా ఈ చిత్రన్ తెరకెక్కనుంది అని చెప్పారు. హీరో హీరోయిన్ స్టెఫీ మాట్లాడుతూ తాను వెన్నెల అనే క్యారెక్టర్ చేశాను, అన్నారు. కాశ్మీరులో-14సెల్సియస్‌లో షూటింగ్ లో చాలా గొప్ప అనుభూతిని ఇచ్చిందనా న్నరు. ఈ చిత్రాన్ని సూపర్ గుడ్ ఫిల్మ్స్ ప్రోడక్షన్ బ్యానర్‌పై అరుణ్‌భారతి ఎల్ దర్శకత్వం వహించారు. కథానాయుకుడు తన మాతృభాషను ఎక్కువగా ఇష్టపడేదనాన్ని మరిచిపోవడం అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. తన సమస్యను ఎప్పటికైనా అధిగమిస్తాడా అనేది ఈ సినిమా కథాంశం అన్నారు. డిసెంబర్ 9న చిత్రం విడుదల కానుంది అని ప్రేక్షకులు అందరూ విజయవంతం చేయాలని కోరారు.

## వేంపాడు విద్యార్థులకు కంటిపరీక్షలు

నక్కపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త



జిల్లాఅంధత్వ నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో గొడ్డిచెర్ల ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రం కంటి నిపుణులు మజ్జిగ ణపతి రావు, సిబ్బంది జిల్లా పరిషత్ వేంపాడు విద్యా ర్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. తరగతిగదిలో చద వడంలో ఇబ్బందులు పడుతున్న దృష్టిలోపం ఉన్న పలువురు విద్యార్థులనుగుర్తించారు. వీరికి జిల్లాఅంధత్వనిర్మూలన సంస్థ కళ్ళజోళ్ళు అందచేస్థారని నేత్రవైద్యాదికారిమజ్జిగణపతిరావు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోడిశ్రీనివాసరావు,ఉపాధ్యాయులు, ఆరోగ్య పర్యవేక్షకులు బిసత్యనారాయణ, ఎంపార్వతి, పిహెచ్‌సి సిబ్బందిఎంనాగమణి, కెవెంకటలక్ష్మి, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## కళాశాల విద్యార్థులకు క్రికెట్ పోటీలు

నక్కపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త



నక్కపల్లిలో కళాశాల, పాఠశాల విద్యా ర్థులకు శుక్రవారం గ్రంధాలయ అధికారి క్రికెట్, హాకీ పోటీలనునిర్వ హించారు. ఈపోటీలకు ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ శివయ్య, అధ్యాపకుడునాగేశ్వరరావు, అప్పారావు, రాంబాబు, రంజిత్ తదితరులు హాజరయ్యారు.

## ఉత్సవమూర్తులకు నూతన వస్త్రఅలంకరణ

నక్కపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త



అనకాపల్లిజిల్లా నక్కపల్లి మండలం ఉపమాకగ్రామంలోగల శ్రీకల్కివేంకటేశ్వరస్వామివారి ఆలయంలోగలఉత్సవమూర్తులకు శుక్రవారం ఉదయం తిరుమంజనం (అభిషేకం) అనంతరం నూతనవస్త్రఅలంకరణచేసారు.

## క్రీడలు మానసిక వికాశానికి దోహదపడతాయి

నక్కపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త



క్రీడలు మానశి కవి కాశానికి దోహ దప డతాయని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ ఎంవైఅప్పారావు అన్నా రు. నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖాగ్రంధాలయంలో 55వ గ్రంధాలయవారోత్సవాలలో భాగంగా గ్రంధాలయఅధికారి కెజనార్ధన్ ఆధ్వర్యంలోహైస్కూలు పిడి జిదేముళ్ళు విద్యార్దులకు వివిధక్రీడాపోటీలు నిర్వహించారు. ఈసందర్భంగాహెచ్ఎం వైఅప్పారావు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో రాణించిన వారికి ఉజ్వలమైనభవిష్యత్ ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయుడు వెంకటేశ్వరరావు, ఎంనీలకంఠంకుమార్, శ్రీదేవి, భవానీ విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

## వారోత్సవాలలో వ్యాసరచన పోటీలు

నక్కపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త



గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖా గ్రంధాలయంలో 55వ గ్రంధాల యవా రోత్స వాల సంధర్భంగా గ్రంధాలయ అధికా రికెజ నార్ధన్ ఆధ్వర్యంలో 6,7,8 తరగతుల విద్యార్దులకు మీకు నచ్చిన దేశనాయకులచిత్రాలు, 9,10తరగతుల విద్యార్దులకు పర్యావరణ పరిరక్షణ, మనం మనగ్రంధాలయం వ్యాసరచనపుస్తకాలు చదవడం వలన ఉపయోగాలు 9,10 తరగతుల విద్యార్దులకు సెల్‌పోన్‌లు.టివిలు, విద్యార్దులకు ఎంతవరకూ అవసరం అనే అంశాలపై పోటీలు నిర్వహించారు. 20వతేదీ ముగింపు కార్యక్రమంలో భాగంగా గెలుపొందిన విద్యార్దులకు గ్రంధాలయం వద్దగ్రామపెద్దల సమక్షంలో మెరిట్‌సర్టిపికెట్‌లతో పాటుగా బహుమతులు అందచేస్థారనిగ్రంధాలయ అధికారి జనార్ధన్ ఈసంధర్భంగా తెలియచేసారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం వైఅప్పారావు, పిడి దేవుళ్ళు, ఉపాధ్యాయుడు డినాగాచారి, వెంకటేశ్వరరావు, ఎంనీలకంఠంకుమార్, శ్రీదేవి, భవానీ, కాశీవిశ్వనాద్, విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

## శాఖాగ్రంధాలయంలో వక్తృత్వ పోటీలు

పాయకరావుపేట, నవంబర్ 18 ప్రభాతవార్త



పాయకరావుపేట వట్టణ శాఖాగ్రంధాలయంలో 55వ గ్రంధాలయ వారోత్సవాల కార్యక్రమంలోభాగంగా 5వరోజు శుకృవారం వివిధ పాఠశాలల విద్యా ర్ధులతో గ్రంధాలయఅధికారి వామాల లక్ష్మణరావు ఆధ్వర్యంలో వకృత్వ పోటీలు కార్యక్రమం జరిగింది. శ్రీపాండురంగదేవస్థానం మాజీచైర్మన్ యాళ్ళవరహాలబాబు, ఎంపీటీసి గుల్లాదివ్యనాగరాజు ఈకార్యక్రమానికి హాజరైవిద్యార్ధినీ విద్యార్దులకు అనేక అంశాలపట్ల అవగాహన కలుగచేసారు. మీకు నచ్చిన దేశభక్తునికార్యక్రమంలో భాగంగా స్వామివివేకానందుని జీవితచరిత్రగురించి కార్యక్రమంలో చెప్పిన విధానం పట్ల విద్యార్దులను వీరు అభినందించారు. 6,7,8 తరగతులకు చెందిన సబ్‌జూనియరు ్న సీనియర్లుగాఇంటర్‌మీడియట్ విద్యార్దులు 80మంది పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో జూనియర్ జడ్జిలుగా సీతారామమూర్తి, యోగావరప్రసాద్, అచ్చుతరావు, సీనియర్ అంశాలకు సంభందించి జడ్జిలుగా ఎస్‌రామకృష్ణ,కెశ్రీను, నారాయణరావు వ్యవహరించారు. ఈకార్యక్రమంలో దాడికన్నారావు, తాళారావు, డిసత్యవర్మ, సిహెచ్‌సత్యనారాయణ, కమిటీసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పిల్లలను పరీక్షించిన వైద్యాధికారులు

పాయకరావుపేటరూరల్, నవంబర్ 18 ప్రభాతవార్త



అనకాపల్లిజిల్లా పాయకరావుపేట మం డలం శ్రీరా మపురం ప్రాధమికారోగ్య వైద్య కేంద్రం పరిధి పాల్తేరు గ్రామసచివాలయం అ ంకంపేట గ్రామంలో శుకృవారం రామాలయం వద్ద వైఎస్సాఆర్ ఫ్యామిలీకాన్సప్ట క్లినిక్‌ను ఆగ్రామసర్పంచ్ గోసలకృష్ణ, ఎంపీటీసి ఇసరపుసత్యనారాయణ సెక్రటరీ షేక్‌హుస్సేన్ వీరంతా ప్రారంభించారు. దీర్ఘకాలిక వ్యాదిగ్రస్తులను వైద్యాధికారి తులసినవీన,104మెడికల్‌ఆఫీసర్ రత్నశేఖర్ పరీక్షించారు. అవసరమైన వారికి రక్తపరీక్షలు నిర్వహించి మందులు అందచేసారు.మధుమేహము, పక్షవాతం, పిట్సు గుండెజబ్బులు, ధైరాయిడ్, టిబిక్యాన్సర్, గర్భిణీలు, బాలింతలు,అంగన్వాడీ పిల్లలు దీర్ఘకాలిక వ్యాదులతో ఎంతోకాలంగా మంచానపడి ఉన్న రోగులకు కూడా క్లినిక్‌లో భాగంగా వారి ఇళ్ళకు వెళ్ళి పరీక్షించి వారికి వైద్యాధికారులు తులసినవీన, రత్నశేఖర ఇందుకు సంభందించినసూచనలు సలహాలు అందచేసారు. ఈకార్యక్రమంలో ఎంపిహెచ్ఓ ఆర్‌జెబాలాజీసింగ్, హెల్తుసూపర్‌వైజర్ డిసూర్యనారాయణ, మలేరియా ఇంచార్జి నోడల్ ఆఫీసర్ పిఎన్‌విఎస్ ప్రసాద్, ఎంఎల్‌హెచ్‌పి గ్లోరీ, హెల్తుసెక్రటరీ ఏఎన్ఎం ఉమామహేశ్వరి, 104డేటా ఎంట్రీఆఫీసర్ డిశివలక్ష్మి, 104వాహన పైలెట్ ఎంబికెరాజు, ఆశాకార్యకర్తలు, అంగన్‌వాడీటీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్పర్శలేని మచ్చలవల్ల ప్రమాదం

పాయకరావుపేట, నవంబర్ 18 ప్రభాతవార్త



స్పర్శలేని మచ్చలు ఉంటే వాటిపట్ల సకాలం లో వైద్య సేవలు పొంది నివారిం చుకో వచ్చునని పాయకరావుపేట వైద్యసిబ్బంది తెలి యచేసారు. వైద్యాధికారుల ఆదేశలమేరకు శుక్రవారం పట్టణంలో ముస్లింవీది, పండరీపురం ప్రాంతాలలో స్పర్శలేని రాగిరంగుమచ్చలు విషయంపై ఇంటింటా తిరుగుతూ ఇందుకు సంభందించిన వివరాలను సేకరించేపనిచేపట్టారు. స్పర్శలేని మచ్చలు ఉంటే తమదృష్టికి తెలియచెయ్యాలనితెలిపారు. ముస్లింవీదిలో చేపట్టిన కార్యక్రమంలో పిహెచ్ఎన్ శాంతిరత్నం, హెచ్ఎస్ నాగేశ్వరరావు ఏఎన్ఎం భారతి, ఆశానాగమణి, వాలంటీర్ ప్రీతి అలాగే పండరీపురం వీదిలో వాలంటీర్ కుందేటిధరణి, ఆశావర్కర్ వెంకటలక్ష్మి ఉన్నారు.

## అలరించిన కవి సమ్మేళనం

పాయకరావుపేట, నవంబర్ 18 ప్రభాతవార్త



గ్రంధాలయవారోత్సవాల కార్యక్రమంలో భాగంగా పాయ కరావు పేట శాఖాగ్రంధాలయంలో నిర్వహించిన కవిసమ్మేళనం కార్యక్రమం ఆద్యంతం చూపరు లను అలరించింది. గ్రంధాలయఅధికారి వామాలక్ష్మణరావు ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో విశ్రాంతప్రధానోపాధ్యాయుడు యజ్ఞవల్కశర్మ సమన్వయకర్తగా వ్యవహరించారు. పలువురు కవులుఆలపించిన స్వీయరచనలను వారి మృదుమదురకంఠస్వరాలతో వినిపించారు. కవులు పన్నీరుసాయికుమార్,చింతకాయలగిరిబాబు, జమునాకిషోర్, ఎస్‌రామకృష్ణ, వెలగాశేఖర్, వైభీమసేన, ఎన్‌విఎస్‌ఆచార్యులు, రామ్‌కుమార్, తదితరులను గ్రంధాలయసిబ్బంది సత్కరించారు.

## ఉత్సాహంగా ఆర్యవైశ్యసంఘం వనసమారాధన

పాయకరావుపేట, నవంబర్ 18 ప్రభాతవార్త



కార్తీకమాసం పుర స్కరించుకుని జగతా వారితో టలో శుకృవారం పాయకరావుపేట ఆర్య వైశ్యసం ఘంవనస మారాధన కార్యక్రమంలో ఆర్యవైశ్యులంతా ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. దాసరిన న్యాశిరావు, పచ్చిగోళ్ళరాజబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈవనసమారాధనకార్యక్రమంలో నిర్వహించిన ఆటలలో అనేకమంది మహిళలు పిల్లలు పాల్గొన్నారు.లక్కీడ్రాప్‌లు నిర్వహించారు. ఉత్సాహంతో కోలాటాలు చేసారు. అంతా కలసి మెలసిరోజంతా వనసమారాధన కార్యక్రమంలో తమ ఆనందాన్ని పాలుపంచుకున్నారు.

## ఉరిపోసుకుని యువకుడు ఆత్మహత్య

పాయకరావుపేటరూరల్, నవంబర్ 18 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం పెద్దిరాజుపాలెం గ్రామానికి చెందిన కుండలశ్రీను తనపాక ఇంట్లోదూలానికి ఉరిపోసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఏఎస్ఐ గోవిందు శుకృవారం తెలియచేసారు. మృతునికి ఆడ మగ ఇద్దరు సంతానం ఉన్నట్లు తెలిపారు. ఆటోనడుపుకుంటూజీవిస్తున్న మృతుడు కుండలిశ్రీను అప్పులబాద తాళలేక మనస్థాపంతో ఉరిపోసుకునిమృతిచెందినట్లు మృతుడు భార్య ఇచ్చిన పిర్యాదుమేరకు మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం నక్కపల్లి పిహెచ్‌సికి తరలించి కేసునమోదుచేసినట్లు తెలియచేసారు.

## అంతర్జాతీయ యోగాసన క్యాలెండర్‌లో చోడవరం విద్యార్థులకు అవకాశం





చోడవరం, నవంబరు 18, ప్రభాతవార్త

చోడవరం పతంజలి యోగ కేంద్రం యోగా గురువు పుల్లేటి సతీష్ వద్ద యోగ విద్యను అభ్యసిస్తున్న పందిరి వెన్నెల శ్రీ, గొంతిన లయవర్ధన్‌కు 2023 అంతర్జాతీయ యోగాసన క్యాలెండర్‌లో చోటు సంపాదించుకుని చోడవరానికి అంతర్జాతీయ స్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చినందుకు ఎంతో ఆనందంగా వుందని యోగ గురువు పుల్లేటి సతీష్ తెలిపారు. ఈ విద్యార్థులను యోగ కేంద్రం చైర్మన్ పసుమర్తి అశోక్ డాక్టర్ బంగారు కృష్ణ ఒరుగంటి రాంబాబు ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్ జెర్రిపోతుల రమణాజీ యోగ టీచర్స్ బోగవెల్లి గణేష్ కొట్టాపు హరి కిరణ్ చోడవరం పెద్దలు ప్రముఖులు ప్రజలు మరియు యోగ కేంద్ర సభ్యులు అభినందించారు.

## స్మశాన వాటికను శుభ్రం చేయించండి

చోడవరం, నవంబరు 18, ప్రభాతవార్త



చోడవరం అంకు పాలెం వెళ్లే దారిలో స్మశాన వాటిక పూర్తిగా ములకంచుల మొక్కలతో మరియు బురద నీటితో మరియు కోళ్ల చేపలు వ్యర్థాలతో పూర్తి స్థాయిలో దుర్వా సనతో శ్మశాన వాటికి వుండటం వల్ల చనిపోయిన వాళ్లని దహన సంస్కరణలో చేయడంలో ఇబ్బంది ఎదురవుతోంది. చాలాసార్లు పంచాయతీ అధికారులకు తెలియపరిచిన ఇప్పటివరకు పంచాయతీ అధికారులు ఎటువంటి స్పందన లేకుండా నిమ్మకనీరెత్తినట్టు అధికారం తీరు వుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు చోడవరం అంకుపాలెం దారిలో స్మశాన వాటిక పరిశీలించి అధికారులు వెంటనే స్మశాణ వాటికను శుభ్రం చేయకపోతే ఇకపై పంచాయతీ కార్యాలయం వద్ద దహన సంస్మరణ కార్యక్రమాలు చేపట్టవలసిన పరిస్థితి ఏర్పడుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, నానాజీ, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## 98వార్డు 52 లక్షలతో వివిధ నిర్మాణాలకు శంకుస్థాపన

సింహచలంప్రభాతవార్త - 98వార్డు



జిల్లా పరిషత్ పాఠశాల విజిని గిరిపాలెం ,చం దన గార్డెన్స్ పలు ప్రదేశాల్లో భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు ,వార్డు కార్పోరేటర్ పి.వి. నరసింహం శంకు స్థాపన చేశారు. జివిఎమ్సి నిధులు సుమారు 52 లక్షల రూపాయలతో జెడ్.పి.హెచ్ స్కూల్ రోడ్డు, విజినిగిరిపాలెం మెయిన్‌రోడ్డు, చందనగార్డెన్స్ రోడ్డుకు నిదులు మంజూరు అయినట్లు వార్డు కార్పోరేటర్ నరసింహం తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వైఎస్సాఆర్ నాయకలు కోలుసు. ఈశ్వరరావు ,లంక.సత్తిబాబు, కర్రి.స్వామి, టిడిపి నాయకలు వార్డు అధ్యక్షులు పంచదర్లా.శ్రీనివాసరావు ,అవినాష్ ,రాష్ట్ర యవత అధికార ప్రతినిధి సతివాడ. శంకరరావు ,సిరిపురపు. సురేష్ తదితరలు పాల్గోన్నారు.

## కార్యకర్తలకు న్యాయం జరిగేలా చూడండి:దొడ్డపురెడ్డి అప్పలరాజు

గాజువాక, నవంబర్18, ప్రభాతవార్త.



వైఎస్ఆర్‌సీపీ పార్టీ స్థాపించినప్పటినుండి నేటి వరకు కూడా పార్టీ జెండాను మోసి ఎటువంటి లాభార్జన చూడకుండా పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్న కార్యకర్తలకు తగిన న్యాయం చేయాలని మాజీ మంత్రి, జిల్లా ఇంచార్జి ముత్తంశెట్టి శ్రీనివాసరావును జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు దొడ్డపురెడ్డి అప్పలరాజు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటినుండి కార్యకర్తలను కొంతమంది ప్రజాప్రతినిధులు పట్టించుకోకుండా స్వలాభం కోసం ఇతర పార్టీల నుండి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తూ సొంత ఖర్చులతో పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న తమ లాంటి పాత కార్యకర్తలను విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను సొంతంగా ఇల్లు నిర్మించుకుంటే సొంత పార్టీ నాయకులే ప్రజాప్రతినిధులతో కలిసి నిర్మాణానికి అడ్డంకులు కలిగించారంటే సొంత పార్టీలో పాత కార్యకర్తలకు ఎంత ప్రాధాన్యత ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. ఇప్పటికైనా తమరు దృష్టి సారించి పార్టీ కోస మొదటి నుండి కష్టబడిన కార్యకర్తలను గుర్తించి వారికి తగిన ప్రాధాన్యత కల్పించాలని వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు.

## జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ విజేతలను అభినందించిన కెఎన్ఆర్

గాజువాక, నవంబర్18, ప్రభాతవార్త.



గాజువాక పాతకర్ణవానిపాలెం ఏపీసీ సభ్యులు కరణంరెడ్డి నరసింగరావు క్యాంపు కార్యాలయంలో జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారుల అభినందన సభ జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న కిక్ బాక్సింగ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, ఎయిర్ పోర్టు అడ్వైజరీ కమిటీ సభ్యులు, బీజెపి నేత కరణంరెడ్డి నరసింగరావు చేతుల మీదుగా క్రీడాకారులకు పతకాలు, సర్టిఫికేట్లు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కెఎన్ఆర్ మాట్లాడుతూ నవంబర్ నెల రెండవ తేదీ నుండి ఆరవ తేదీ వరకు ఢిల్లీ తల్కటోరా ఇండోర్ స్టేడియంలో జరిగిన అంతర్జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు ఆంధ్ర రాష్ట్రం నుండి 21మంది పాల్గొన్నారని వారిలో రెండు గోల్డ్. ఆరు సిల్వర్, నాలుగు బ్రాంజ్ మెడల్సు మెత్తం 12పతకాలు సాధించారని అన్నారు. గాజువాకకు చెందిన ఎ.శివసిద్దార్ద్ బంగారు పతకం, వి.కోమల్ కిరణ్ సిల్వర్ మెడల్ సాధించారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు టెంకి దుర్గ, కార్యదర్శి సామ్యూల్‌రాజు, సీనియర్ కోచ్ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఒకే రోజు ఒకే వ్యక్తికి కిడ్నీ, లివర్ మార్పిడి

### కిమ్స్ ఐకాన్‌లో విజయవంతంగా శస్త్రచికిత్సలు

### హాజరైన ఏపీ జీవన్‌ధాన్ కో-ఆర్డినేటర్ డా.రాంబాబు

గాజువాక, నవంబర్18, ప్రభాతవార్త.




సాధారణంగా ఒక వ్యక్తికి అవయవాల మార్పిడి చేయాలంటే రోజుల సమయం పడుతుంది. కానీ విశాఖ పట్నంలోని కిమ్స్ ఐకాన్ వైద్యులు మాత్రం ఒకే రోజు కిడ్నీ, లివర్ మార్పిడి చేసి రోగికి ఊరట కల్పించారు. ఈ కేసు సంభందించిన వివరాలను కిమ్స్ ఐకాన్ మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డా.చలపతిరావు ఆచంట, నెఫ్రాలజీస్ట్ డా.ఆర్.కె.మహేష్‌లు వివరించారు. అనకాపల్లికి చెందిన 50ఏళ్ల కనక అప్పారావు వృత్తిరిత్యా ఫొటోగ్రాఫర్. రక్తసంభంధమైన కారణాల వల్ల హైపటైటిస్-సి వైరస్ తీవ్రస్థాయిలో ఉండడంతో కాలేయం పూర్తిగా దెబ్బతింది. అలాగే మధుమేహం కూడా ఉన్న కారణంతో మూత్రపిండాలు కూడా పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ తరుణంలో అవయవాల మార్పిడి జరగకపోతే మనిషి ప్రాణాలకే ప్రమాదం ఏర్పడేది. ఈ పరిస్థితిలో 70ఏళ్ల మహిళ దాత నుండి సేకరించిన ఒక కిడ్నీ, లివర్‌ను ఒకే రోజు అమర్చడం జరిగింది. ఈ శస్త్రచికిత్సలకు సకాలంలో అవయవదాత దొరకడం, సరైన సమయంలో శస్త్రచికిత్స చేయడం వల్ల రోగి ప్రాణాలు కాపాడగిగామని చెప్పారు. ఈ అరుదైన శస్త్రచికిత్స నవంబర్ 2న విశాఖపట్నం కిమ్స్ ఐకాన్ ఆస్పత్రిలో చేసామని, ఈ శస్త్రచికిత్సలో లివర్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డా.రవిచంద్ సిద్దాచారి, డా.సచిన్‌డాగా, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డా.ఉమామహేశ్వరరావు, డా.మురళీకృష్ణ, గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డా.ఎ.చలపతిరావు, నెఫ్రాలజిస్ట్‌లు డా.ఆర్.కె.మహేష్‌లు పాల్గొన్నారని వివరించారు. రోగికి ఆపరేషన్ జరిగిన తరువాత 10రోజులలో కోలుకొని ఇంటికి వెళ్లడం జరిగింది. ప్రస్తుతం కాలేయం, మూత్రపిండం సాధారణ స్థితికి చేరుకుంది. అనంతరం కిమ్స్ ఐకాన్ ఎండీ డాక్టర్ సతీష్‌కుమార్ పెతకంశెట్టి మాట్లాడుతూ అత్యాధునిక అవయువ మార్పిడి శస్త్రచికిత్సలు కిమ్స్ ఐకాన్‌లో అందుబాటులో ఉన్నాయని తద్వారా 10మందికి కాలేయ మార్పిడి, దాదాపుగా 100కి మూత్రపిండాల మార్పిడి దిగ్విజయంగా పూర్తి చేసి ఎంతో మంది రోగుల ప్రాణాలు కాపాడగిగామని వివరించారు. ఏపీ జీవన్‌ధాన్ కో-ఆర్డినేటర్ డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ విజయవంతంగా శస్త్రచికిత్సలు చేసినందుకు కిమ్స్ ఐకాన్ యాజమాన్యాన్ని, వైద్యులను అభినందించారు. కార్యక్రమంలో రోగి, వారి కుటుంభ సభ్యులు పాల్గొన్నారు. ప్రాణాలతో దక్కదనుకున్న తమ బిడ్డ ప్రాణాలు కాపాడిన కిమ్స్ ఐకాన్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## వైఎస్సాఆర్ బీమా సామాన్యులకు ధీమా

గాజువాక, నవంబర్18, ప్రభాతవార్త.



గత నెల కిందట 59వ వార్డు గణపతినగర్ గ్రామానికి చెందిన తెలపాక సత్యారావు అనే లారీ డ్రైవర్ పశ్చిమగోదావరి జిల్లా నల్లజిర్ల వద్ద జరిగినటువంటి బస్సు ప్రమాదంలో మరణించారు. వారికి వైఎస్సాఆర్ భీమా పథకం కింద 5లక్షల రుపాయలు రానున్నవి. దానికి సంభందించినటువంటి పేపర్లన్నీ ఆన్లైన్ చేసి శుక్రవారం నమోదు చేయడం జరిగింది. అతి త్వరలో వీరికి ప్రభుత్వం తరపున సాయంగా 5లక్షల రుపాయలు వారి యొక్క భార్య తిలపాక లక్ష్మీ అకౌంట్లో వేయడం జరుగుతుంది. వారి కుటుంభానికి ప్రభుత్వం తరుపున వ్యక్తిగతంగా అన్ని విధాలుగా అండంగా ఉంటామని వార్డు వైసీపీ అధ్యక్షులు పుర్రె సురేష్‌యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ వెల్ఫేర్ సెక్రటరీ ప్రసాద్, గణపతినగర్ గ్రామ అధ్యక్షులు మీసాల అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకుడను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రాజు

చోడవరం, నవంబరు 18, ప్రభాతవార్త



చోడవరం టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు తప్పెట అవతారం అనారోగ్యంతో బాధపడుతున్నారు. మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు స్వగృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వారి కుమారులతో మాట్లాడి ఎప్పుడైనా ఏదైనా అవసరం వున్నట్టయితే తనకు తెలియజేయాలని తెలిపారు. వీరితోపాటు టీడీపీ నాయకులు మల్లునాయుడు, నాగేశ్వరరావు, ఎలక మల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం ఇష్రె చేస్తున్న కృషి అభినందనీయం

**-రైల్వే డిఆర్ఎం అనూప్ కుమార్ సత్పతి**

అల్లిపురం, నవంబర్ 18, ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణ కోసం సహజ వనరులను వినియోగించుకుంటూ పలు అవగాహన కార్యక్రమాలతో ఇష్రె ముందుకు వెళ్లడం అభినందనీయమని విశాఖ డివిజనల్ రైల్వే మేనేజర్ అనూప్‌కుమార్ సత్పతి పేర్కొన్నారు. ఇష్రె ఆఫ్ మీటింగ్, రిఫ్రిజిరేషన్ అండ ఎయిర్ కండిషనింగ్ ఇంజినీర్స్ విశాఖ చాప్టర్ ఆధ్వర్యంలో దిష 2.0 థీమ్ 2022-23 పేరిట బీచ్ రోడ్డు వైఎంసిఏ సమావేశ మందిరంలో ఉర్జావరన్ సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన డిఆర్ఎం మాట్లాడుతూ అధిక ఖర్చులకారణంగా గ్రామీణ భారతదేశంలో అధికనాణ్యత ప్రమాణాలు పాటించలేకపోతున్నారనానరు. దీనిని అధిగమించేందుకు ఇష్రె వంటి సంస్థలు గ్రామీణ ప్రజలకు ఉన్నత సేవలు అందించాలని సూచించారు. ఇష్రె విశాక చాప్టర్ అధ్యక్షులు కార్యదర్శులు ముహమ్మద్ యాసిన్ బాబా, ఎన్.రాంప్రసాద్ లు మాట్లాడుతూ సోలార్ మూవ్మెంట్ ప్రారంభమైననాటి నుంచి క్రమ క్రమంగా ప్రైవేట్ ప్రభుత్వ సెక్టార్లు సోలార్ ఆధారిత ఉత్పత్తులపై ఆధారపడుతున్నాయన్నారు. తద్వారా పర్యావరణ పరిరోణకు అవకాశం ఏర్పడుతుందన్నారు. ఉర్జావరన్ అనేది భారతదేశ అంతటా 24ప్రదేశాలలో నిర్వహించబడే వార్షిక కార్యక్రమం అని చెప్పారు. ఈసదస్సులో అత్యాధునిక టెక్నాలజీని వినియోగించి హెచ్‌వ ఇ ఏసి, స్మార్ట్ హోమ్స్, ఎలక్ట్రికల్ బిల్డింగ్ ఆటోమేషన్ వంటి వివిధ రకాల సబ్జెక్టులపై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో ఇష్రె విశాక చాప్టర్ ట్రెజరర్ వి కామేశ్వరరావు, కన్వీనర్లు దొక్కా రవీంద్రనాథ్, యుం ఎం సి పట్నాయక్, పూర్వపు అధ్యక్షులు కుమార్ రాజా విశాఖ చాప్టర్ ఫౌండర్ లీలా ప్రసాద్ గాయిత్రీ, గీతం యూనివర్సిటీ విద్యార్థులు, లోకల్ హెచ్‌విఏసి డీలర్స్ , నేషనల్ పార్టనర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అధునాతన సాంకేతికతతో యువతరానికి స్పోర్ట్స్ బైక్స్

అల్లిపురం, నవంబర్ 18, ప్రభాతవార్త



ఆధునాతన సాంకేతికతతో యువతరానికి స్పోర్ట్స్ బైక్స్ అందించేందుకు నూతన బైక్‌లు అందుబాటులోకి తీసుకువచ్చినట్టు అధీశ్వర్ ఆటో రైడ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ వికాష్ ఝుబక్ తెలిపారు. నగరంలో మోటో వాల్ట్ మల్టీ బ్రాండ్ సూపర్ బైక్ షోరూమ్ ప్రారంభం లో ఆయన మాట్లాడుతూ విశాఖ నగరంలలోని యువత ఆకాంక్షలకు అనుగుణంగా స్పోర్ట్స్ అడ్వెంచర్ ట్యూరల్, అండ క్రూయిజర్ వాహనాలను అందిస్తా మన్నారు. తమ యొక్క ముఖ్యమైన ప్రతి వినియోగదారునికి సూపర బైక్ అనుభవం అత్యుత్తమంగా వుండేలా భారతదేశం అంతటా పలు టచ్ పాయింట్లను ప్రారంభిస్తామన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న ఝుబక్ ఆటో ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అటో ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ ఝుబక్ మాట్లాడుతూ వినియోగదారుకలు నాణ్యమైన వుత్పత్తులను సరఫరా చేసి వారి మన్ననలందుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మోటో వాల్ట్ నెట్వర్క్ డెవలపర్ ఫరూఖ్ ఖాన్, స్థానిక ఏజెంట్లు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రధమ చికిత్స అవసరాలకి డెట్టాల్ యాంటీసెప్టిక్ క్రీమ్

అల్లిపురం, నవంబర్ 18, ప్రభాతవార్త

ప్రధమ చికిత్స అవసరాలకి డెట్టాల్ యాంటీసెప్టిక్ క్రీమ్ అందుబాటులో తీసుకువచ్చినట్టు రికెట్ హెల్త్ న్యూట్రిషన్ రీజనల్ మార్కెటింగ్ డైరెక్టర్ డైలెన్ గాంధీ చెప్పారు. డెట్టాల్, భారతదేశంలో అత్యంతగా విశ్వసించబడే క్రిముల నుంచి రక్షించే బ్రాండ్ , వివిధ రకాల స్వల్పమైన గాయాలు, కోతలు, గీరుకోవడం వలన కలిగే ఇన్ఫెక్షన్స్ నివారంచే తమ మల్టి యూజ్ డెట్టాల్ యాంటిసెప్టిక్ క్రీమ్ డెట్టాల్ పోర్ట్ ఫోలియోలో భారతదేశం వ్యాప్తంగా డ్రగ్ స్టోర్స్ మరయిఉ ఫార్మసీలలో ప్రత్యేకంగా లభించే ఏకైక ఉత్పత్తి ఈ మేడ్ ఇన్ ఇండియా ఉత్పత్తి భారతదేశపు వినియోగదారుల ప్రధమ చికిత్స అవసరాలకు సేవలు అందించడానికి ప్రత్యేకంగా సూత్రీకరించబడి మరియు రూపొందించబడింది. కేవలం 56శాతం వినియోగదారులు మాత్రమే బ్రాండెడ్ ప్రధమ చికిత్సా ఉత్పత్తులలో ఏదైనా రకాన్ని మాత్రమే ఉపయోగిస్తారని నీల్సన్ వినియోగదారుల పరిశోధన సూచించిందని తక్కిన 44శాతం మంది ప్రాధమికమైన గృహ చికిత్సలు ఉపయోగిస్తారు. లేదా చాలా కొద్దిమంది డాక్టర్ ను సంప్రదించడానికి ప్రాధాన్యతనిచ్చి ఏదైనా రాయడానికి అంగీకరించరని వివరించారు.

## ఎంవీడిఎం ఉన్నత పాఠశాల్లో ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

విశాఖపట్నం, నవంబర్ 18, ప్రభాతవార్త



55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 39 వ వార్డు పరిధి ఎంవీడిఎం ఉన్నత పాఠశాలల్లో క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీ నిర్వహణ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ కొండా రమాదేవి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్‌గాంధీ, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వెంకటరావు, శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఛైర్మన్ కొల్లి సింహాచలం, 39వ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు సూరాడ తాతారావు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఛైర్మన్ కొల్లి సింహాచలం ఘనంగా సత్కరించారు.

## ప్రోహిబిషన్ ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వివిధ వాహనాల బహిరంగ వేలం

**జిల్లా ఎస్పీ ఎంఎస్ గౌతమిశాలి**

అనకాపల్లి, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా వివిద పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ప్రోహిబిషన్ ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడి ప్రభుత్వానికి జప్తు చేయబడిన 139వాహనాలకు బహిరంగ వేలం వేయబడును జిల్లా ఎస్పీ ఎంఎస్ గౌతిమి శాలి వారి ఆదేశాల మేరకు అనకాపల్లి నవంబర్ 23న ఉదయం 7గంటల నుంచి ఎన్టీఆర్ గ్రౌండ్ నందు జిల్లా అదను ఎస్పీ ,సెబ్ జాయింట్ డైరెక్టర్ బి విజయభాస్కర్ ,అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట సూపరింటెండెంట్ రవికుమార్‌ల పర్యవేక్షణలో జప్తు చేయబడిన వాహనాలకు 126 ద్విచక్రవాహనాలు 12 ఆటోలు, 1కారు ) ఎం వి ఐ నిర్ధారించిన ధర నుంచి బహిరంగ వేలము వేయబడును వేలం పాడిన మొత్తంకు అదనంగా జీఎంసీ కూడా చెల్లించవలెను ఆసక్తి కల వేలంపాటలో పాల్గొనదలచిన వారు రూ. 5వేలు అడ్వాన్స్ చెల్లించి టోకెన్ లు పొంది వాహనాలు కొనుగోలు చేయవచ్చునని తెలిపారు. వేలంపాటలోవాహనాలు పొందలేని వారికి అడ్వాన్స్ నగదు వెంటనే చెల్లించి ఇవ్వబడును అని

## సెట్విస్ నిర్వహిస్తున్న యువజనోత్సవాలను ప్రారంభించిన ఎంపీ సత్యవతి

**-ఉత్సాహంగా పాల్గొన్న యువకళాకారులు**

అనకాపల్లి, ప్రభాతవార్త



యువశక్తి దేశానికి అన్ని రంగాలలో ముందంజ వేయాలని యువతలో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు యువజన ఉత్సవాలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తారని అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డా. బి వి సత్యవతి చెప్పారు. శుక్రవారం ఎన్టీఆర్ స్టేడియంలో సెట్విస్ నిర్వహించిన యువజన ఉత్సవాలను ఆమె ప్రారంభించారు ఇనుప కండరాలు ఉక్కుశరీరాలు గల యువతను తనకు ఇచ్చినట్లయితే దేశాన్ని అత్యున్నతంగా మారుస్తానని స్వామి వివేకానంద చెప్పారన్నారు. అటువంటి యువత నిస్తేజంగా లేకుండా నిత్యం ఉత్సాహవంతంగా ఉండాలంటే కళలలో ప్రావీణ్యం ఉండాలన్నారు. నేటి బాలలు, యువత మంచి గ్రాహన శక్తి కలిగి ఉన్నారని రాష్ట్ర దేశ సంస్కృతి సాంప్రదాయాలు కళాత్మకంగా అందరికీ తెలిసేలా యువజన ఉత్సవాలు చూపిస్తాయన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్రమోడీ విద్యార్థులకు ప్రతి శనివారం యోగా , నాట్యం, ఇతర కళారూపాల బోధన విద్యాలయాలలో ప్రవేశపెట్టారని దానిన రాష్ట్రంలో ముఖ్యమంత్రి కూడా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాల మూలంగా నైతిక విలువలు పెంపొందుతాయని సానుకూల దృక్పధం రూపుందిద్దుకుంటుందని చెప్పారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చెప్పినట్లుగా కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి అని పిలుపునిచ్చారు. సెట్విస్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నాగేశ్వరరావు మాట్లాడుతూ తమ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాలను గుర్చి తెలిపారు. యువజనోత్సవాల్లో వక్తృత్వం జానపద, శాస్త్రీయ నృత్యాలు సంగీతం వాయిద్యాలు బృంద గానాలు మొదలైనవి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డిఎస్‌డిఓ సూర్యారావు డిపిఆర్ఓ సాయిబాబా, వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ఈపోటీలలో అంగవైకల్యం గల బధిరులు అయిన బాలికలు నృత్యం అందరినీ ఆకర్షించింది.

## పల్లాను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన టిడిపి జిల్లా నాయకులు

అగనంపూడి , ప్రభాతవార్త



విశాఖ జిల్లా టిడిపి పార్లమెంటరీ కమిటీలో రెండో దఫా ఎన్నికలైన నూతన టిడిపి కార్యవర్గ సభ్యులు విశాఖ జిల్లా టిడిపి పార్లమెంటరీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలి శారు. నూతన సభ్యులు అందరూ శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. మా కృషిని గుర్తించి జిల్లా కార్యవర్గంలో చోటు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో గాజువాక తెలుగుదేశం పారీట ని అధికారంలోకి తీసుకువచ్చేందుకు బాగా కష్టపడి పనిచేయ్యాలని ఈ తుగ్లక్ ముఖ్యమంత్రిని సాగనంపి ప్రజలకు విముక్తి కల్పించాలని అన్నారు. అందరూ సమిష్టిగా ఉండి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని కోరారు. అధిష్టానం నూతన యువ నాయకత్వం పై దృష్టి సారించిదని భవిష్యత్తులో అంత యువతదేనని టీడిపిలో యువతకు అధికప్రాధాన్యత కల్పిస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో నూతన జిల్లా అధికార ప్రతినిధి సభ్యులు నెల్లి శ్రీనివాసరావు, కార్యదర్శులు ఎదురు గౌరి నాయుడు, పున్నగంటి వెంకటరమణ, దానబల పైడికొండ, చిమ్మిటి అర్జునరావు, పూడి సత్యరావు, విశాఖ జిల్లా టిడిపి అధికార ప్రతినిధి కసిపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గౌరీపరమేశ్వరుల లీలా మహోత్సవాలు

అల్లిపురం, నవంబర్ 18, ప్రభాతవార్త



జీవీఎంసీ 33వ వార్డు వెంకటేశ్వరమెట్ట మీద ఉన్న శ్రీ గౌరీ పరమేశ్వరుల లీలా మహోత్సవంలు 75వసంతాల సంబరాలలో భాగంగా గౌరీ సంఘం ఆధ్వర్యంలో ప్రతిరోజు నిర్వహిస్తున్న స్వామి అయ్యప్పలకు భవానీలకు తదితర మాలలు ధరించిన స్వాముల మధ్యాహ్నం బిక్షకు ముఖ్య అతిథిగా విశాఖ దక్షిణ నియోజకవర్గం సమన్వయకర్త గండి బాబ్జి పాల్గొని గౌరీ పరమేశ్వరులకు పూజ జరిపించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. అనంతరం 400మంది స్వామీలకి భవానీలకు అన్నదానం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షులు విల్లూరి డాక్టర్ చక్రవర్తి, 33వ వార్డు అధ్యక్షులు బంటుమిల్లి సూర్యనారాయణ, 33వ వార్డు క్లస్టర్ ఇన్‌చార్జి తిరుమల దేవి, గౌరీ సంఘం అధ్యక్షులు బిసెట్టి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శరగడం మోహన్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

**-44వ వార్డులో మౌలిక సదుపాయాల కల్పన -జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు**

అల్లిపురం, నవంబర్ 18, ప్రభాతవార్త



ఉత్తర నియోజవకవర్గం 44వ వార్డు పరిధిలోని ముస్లిం తాటిచెట్ల పాలెం వద్ద భూగర్భడ్రైనేజీ పనులకు ఆ వార్డు కార్పొరేటర్ జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. సుమారు రూ. 18లక్షలతో కేంద్రీయ విద్యాలయం ఎదురుగా ఉన్న ప్రధాన రహదారిలో ఈ పనులను పూర్తి చేయనున్నారు. ఇప్పటికే వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో యూజీడీ పనులు పూర్తి కావచ్చాయి. అయితే ఇక్కడ పనులు పూర్తికాకపోవడం వల్ల తరుచూ మురుగునీరు ప్రధాన రహదారిపైకి ప్రవహిస్తుంది దీంతో మేయర్ కమిషనర్‌లు దృష్టిఈసమస్యను తీసుకువెళ్లి రూ. 18లక్షల నిధులు మంజూరు చేయించి తాజాగా పనులు ప్రారంభించారు ఈసందర్భంగా బాణాల శ్రీనివాసరావు మాట్లాడుతూ వార్డు పరిధిలో ప్రజలకు మెరుగైన మౌలికసదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈప్రాంతంలో వీధి దీపాల సమస్యను పరిస్కరించడంతో పాటు అనధికార వాహనాల పార్కింగ్‌ను అడ్డుకుంటామన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు , ఏఈ రహీమ్,వార్డు అధ్యక్షుడు అబీబ్, మహిళా అధ్యక్షురాలు హీరా, సోపియా, అధికారులు గోపీ, వెంటరావుతో పాటు భార్గవీ ఎన్‌క్లేవ్ అసోసియేషన్ ప్రతినిధులు పూర్ణచంద్రరావు,నీలయ్య, సీతారామయ్య, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## పెరటితోట కూరగాయల ఉత్పత్తి మహిళలు అందిపుచ్చుకోవాలి

**రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు**

అల్లిపురం, నవంబర్ 18, ప్రభాతవార్త



చీడికాడ మండలం కోసం పంచాయితీ లోగల గుడి వాడ, గుంటి, గ్రామాల లో డిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు ఏపిసిఎన్ఎఫ్ కార్య క్రమాలను పరిశీలించారు. ప్రతి గ్రామీణ మహి ళా పెరటి తోటలో కూరగా యాలను (కిచెన్ గార్డెన్)సా గు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎలాంటి పురుగుల మందులు వాడకుండా కాషాయాలు వాడుతూ పండించిన పంటలు ఆరోగ్యకర మైనవని అటు వంటి పంటలను ఆహారంగా తీసుకోవాలని మంత్రి అన్నారు. అనంతరం గ్రామస్థులకు విధానాలను పంపిణీ చేసారు. ఈకార్యక్రమాన్ని నిర్వహజస్తున్న ఏపిసిఎన్ఎఫ్ సిబ్బంది, ఎంటి నాగమణిని మంత్రి అభినందించారు.



## 47వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కె కె రాజు

అల్లిపురం, నవంబర్ 18, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజవకవర్గం 47వ వార్డు తిక్కవాని పాలెం కప్పరాడ, రాంజీ ఎస్టేట్ సంజీవయ్య, కోలని కొండ వాలు, ప్రాంతం సచివాల యాలు పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిధులు ద్వారా ముప్పై లక్షల రూపాయల వ్యయంతో సీసీ మెట్లు రోడ్లు డ్రైన్ అభివృద్ధి పనులకు సంబంధించి శంకుస్థాపన కార్యక్రమం 47వ వార్డు కార్పొరేటర్ కంటిపాము కామేశ్వరి ఆధ్వర్యంలో జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డిఈ భరణికుమార్, ఏఈ అర్చన, వసంతల అప్పారావు, సుకుమార్, జి కృపా, విజయ్, నరసింగ్, కనకరాజు, జగజ్జీవన్ రావు, సురేష్, గురువోజి, నరేష్, గ్రామ పెద్దలు, సచివాలయం సిబ్బంది వాలంటీరీలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తర నియోజకవర్గం కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించిన కె కె రాజు

అల్లిపురం, నవంబర్ 18, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజవకవర్గం లో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్యయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్‌చైర్మన్ కె కె రాజు శుక్రవారం గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నుంచి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజుకి స్వయంగా విన్నవించారు. వారివద్ద నుంచి సంబంధిత వినతి పత్రాలు, దరఖాస్తులు తీసుకొని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిస్కరించారు. మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిస్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, కార్పొరేటర్లు అనిల కుమార్‌రాజు, పి ఉషశ్రీ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు, వార్డు అధ్యక్షులు నీలి రవి, షేక్ జుబైరు, గోవింద్, సంతోష్ అనిల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతన హోటల్ రాగా ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్

అల్లిపురం, నవంబర్ 18, ప్రభాతవార్త



ఉషాదయ జంక్షన్ వద్ద నూతన హోటల్ రాగా ను ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. ఈసంద ర్భంగా మాట్లాడుతూ పర్యాటక కేంద్రంగా విశాఖ లో హోటల్‌కు ఎంతో ప్రాధాన్యం వుందని అన్నారు. అధునాతన రూమ్‌లు, చక్కని వాతావరణంలో హోటల్ నిర్మాణం చేశారని తెలిపారు. రానున్న రోజుల్లో విశాఖ ఆర్ధిక రాజధానిగా ప్రజా రాజధానిగా ముంబై నగరానికి ధీటుగా వుంటుందని అన్నారు. కార్యక్రమంలో నిర్వహకులు, సునీల్‌రరెడ్డి, పలువురు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పైల శివతేజ జయంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు

ప్రభాతవార్త, విశాఖపట్నం



పైలశివతేజ జయంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు శుక్రవారం నిర్వహించారు. రైల్వే న్యూ కాలనీ శ్రీ శిరిడి సాయి ఆలయం వద్ద నుంచి రైల్వే స్టేషన్ రోడ్డు వరకూ రోడ్డు వక్కన ఉన్న అన్నారు ఒతలకు అల్పాహారం పంపిణీ చేసి శిరిడి సాయి ఆలయంలో అయ్యప్పస్వామి దీక్షా పరులకు మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. అనంతరం వన్‌టౌన్‌లో ఉన్న వివేకానంద వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, సంఘ సేవకులు నారా నాగేశ్వరరావు, పైల శివతేజ ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యులు దివాకర్‌రావులు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా శివతేజ జయండిని వర్ధంతిని పురష్కరించుకుని పేదలకు అన్నదానం వస్త్రదానం కార్యక్రమాలు చేస్తూ వివిధ దేవాలయాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. శివతేజ పేరుతో వివిధ ధార్మిక కార్యక్రమాలు చేపడుతున్నామని, ఉన్నత చదువుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జర్నలిస్టు పిల్లలకు శివతేజ ఎక్సలెంట్ ఎక్సలేంట్ అవార్డ్ నిస్తున్నామని చెప్పారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ఈ కార్యక్రమాలు నిర్విరామంగా నిర్వహించామని ఈ శక్తి సామర్థ్యాలు ప్రసాదించినందుకు సదా ఆ భగవంతునికి రుణపడి ఉంటామని మరిన్ని కార్యక్రమాలు చేసేందుకు తగిన శక్తి సామర్థ్యలను ప్రసాదించాలని ఆ భగవంతుడిని వేడుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యులు వెంకటరమణి, ఇరోతి ఈశ్వరరావు, డాక్టర్ వినోద్, కొప్పు నిఖిల్, సునీల్ సాయి సదరం, కొట్యాడ సూర్యనారాయణ, సత్య మహారాణా, గాజుల ప్రసాద్, జి.జెడ్. ఎస్. సునీల్, అప్పలరాజు, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిస్ట్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ట్రోపి ప్రదానం

ఆరిలోవ, నవంబర్ 18, ప్రభాతవార్త




విశాఖ జిల్లా కళాకారుల సంఘం ఆధ్వర్యంలో విశాలాక్షినగర్‌లో పోలీసు గ్రాండ్స్ లో ఎస్ఎస్ఎల్ క్రియేషన్స్ సహాకారంతో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఆర్టిస్ట్ క్రికెట్ టోర్నమెంట్ 2022 ఉపకార్ ట్రోఫీ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. విశాఖ జిల్లా నలుమూలలు నుండి పది టీములు ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్నాయి. విశాఖ సౌండ్స్ డెకరేషన్ టీమ్ విజయం సాధించగా, రెండోవ స్థానంలో ఫోటోగ్రాఫర్స్ టీమ్ నిలిచింది. మహిళా విభాగంలో రేవతి మల్లికా టీములు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఉపకార్ సంస్థల అధినేత కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ కళాకారుల ఆత్మీయ సమ్మేళనం ద్వారా కళాకారులకు తమ సంస్థ ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, కళాకారులఇతర రంగాల సంక్షేమానికి సంస్థ ఎల్లప్పుడూ తమ సేవలను అందించడానికి ముందుంటుందని గతంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. మొదటి బహుమతి 10వేలు, రెండోవ బహుమతి 5వేలు, మహిళా విభాగంలో 5వేలు బహుమతులు ఆయన చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, సినీ దర్శకులు యాదవ్ కుమార్, కళాకారుల సంఘం ప్రతినిధి క్యాలు జనార్ధన్, మూన్ పవర్ ఈవంట్ మేనేజర్ శ్రీనివాస్, ఉపకార్ సంస్థ ప్రతినిధులు పొట్టి అప్పారావు, సుధీర్, నాగ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వేకి సహకరించండి : ఎండివో

నక్కపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త



మండల కేంద్రమైన నక్కపల్లిలో ఇంటింటికి రక్తహీనతపైన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తూ సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎండీవో దెందుకూరి సీతారామరాజు సచివాలయ వాలంటీర్లు, సిబ్బందికి సూచించారు. ఈ మేరకు శుక్రవారం మరమ్మత్తులు చేసి సిద్ధం చేసిన చెత్త సంపద కేంద్రాలను పరిశీలించి కార్యదర్శి పివిపి రాజశేఖర్‌ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తక్షణమే పొదలు చెత్తను దగ్గరుండి తొలగించారు. ఈవో ఆర్పీ వెంకటనారాయణ, ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ ఆనంద్, జెఇ నాగభూషణం, తదితరులు ఉన్నారు.

## టీడీపీ నేత శేషగిరిని పరామర్శించిన టీడీపీ నాయకులు

నక్కపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త



హత్యాయత్నానికి గురై కాకినాడ జిల్లా కేంద్ర ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తుని మాజీ ఎంపీపీ ఏలూరి శేషగిరిరావును నక్కపల్లి మండలానికి చెందిన టీడీపీ జిల్లా నాయకులు శుక్రవారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని, ఇటువంటి సంస్కృతి మన ప్రాంతానికి మంచిది కాదని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు కురందాసు నూకరాజు, మాజీ ఎంపీపీ దేవర సత్యనారాయణ, జిల్లా బీసీసెల్ అధ్యక్షులు, గింజాల లక్ష్మణరావు, అ ల్లు నర్సింహమూర్తి, మాజీ వైస్ ఎంపీపీ వైయిబోయిన వెంకటరమణలు అన్నారు. అనంతరం తుని టీడీపీ ఇన్‌చార్జి యనమల కృష్ణుని కలిశారు.

ప్రభాత వార్త

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

— 35 ఏళ్ళ లోపు వయస్సు
— ఇంటర్ లేదా డిగ్రీ
— స్థానికంగా నివాసం
— ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు

ఎంవిపికాలనీ, సింధియా, పెందుర్తి, ములగాడ, స్టీల్‌ప్లాంట్, ఎన్ఏడి, కె.కోటపాడు, రావికమతం, దేవరాపల్లి,అనకాపల్లి జిల్లా ఇన్‌చార్జి

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 26-11-2022 శనివారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్ నెంబర్ 9848306312

## విద్యార్థులకు వక్తృత్వ పోటీలు



**మాధవధార, నవంబర్ 18 ప్రభాతవార్త**

గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మురళినగర్‌లో ఉన్న ఉమెన్స్ అండ్ చిల్డ్రన్స్ లైబ్రరీ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు వక్తృత్వ పోటీలు జరిగినవి ఈ పోటీల్లో బాలభావన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి లైబ్రరీ మురళి నగర్ శాఖ, వనిత వాకర్ సభ్యులు, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం బాలబాను విద్యాలయం వ్యాయామ ఉపాధ్యాయులు సిహెచ్ రమణరావు పాల్గొన్నారు.

## యోగ దృక్పథంతో సామాజిక సేవ

**మాధవధార, నవంబరు 18 ప్రభాతవార్త**



నిస్వార్థ సేవలతో కూడిన యోగజీవనమే ఆధునిక యుగంలో సామాజిక శ్రేయస్సుకు దోహద పడుతుందని, ఆ దిశగా వేలాది మందిని నడిపించిన మాస్టర్ ఇ.కె. పార్వతీకుమార్ వంటి మహనీయులు చేసిన కృషి చిరస్మరణీయమని ది వరల్డ్ టీచర్ ట్రస్ట్ జాతీయ గౌరవాధ్యక్షులు డా.కె.ఎస్.శాస్త్రి ప్రబోధించారు. తాటిచెట్లపాలెంలో నున్న మాస్టర్ ఇ.కె. సంస్కృతి సదన్ ప్రాంగణంలో జగద్గురుపీఠం 51వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నిర్వహించిన ధృవపత్రాల ప్రదానోత్సవ సభకు ఆయన అధ్యక్షత వహించారు. సామాన్య జనానీకానికి అండదండలుగా ఉండడం తమ సంస్థ ఆశయమన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో సంస్కృతి సదన్‌లో నిర్వహించిన 68 బ్యాచిలలో 1700 మంది వివిధ వృత్తి విద్యలలో శిక్షణ పొందడం జరిగిందన్నారు. ప్రాక పశ్చిమ దేశాలలో మాస్టర్ ఇ.కె.పార్వతీ కుమార్ బోధనలు విశేష ప్రాచుర్యాన్ని పొందాయన్నారు. సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జన శిక్షణ సంస్థాన్ ఛైర్మన్ సి.అచ్యుతరామరాజు మాట్లాడుతూ గత 18సం.లుగా జగద్గురుపీఠం, జన కులం ఫౌండేషన్‌తో కలిసి సంయుక్తంగా 2800 మంది యువతకు సంస్థాన్ స్వయం ఉపాధికై, అనేక వృత్తి విద్యలలో శిక్షణ మివ్వడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సద్గురువుల అడుగు జాడలలో నడవడం అదృష్టంగా భావించాలన్నారు. మచిలీపట్నం సంస్థ నిర్వాహకులు సి.హెచ్. ఎస్.ఎన్.రాజు ప్రసంగిస్తూ మహాత్ముల సంకల్పాలు వలన సమాజానికి ఎంతో మేలు చేకూరుతుంటుందని, దానికి నిదర్శనమే నేడు జగద్గురుపీఠం దేశ విదేశాల్లో విస్తృతంగా జరుపుతున్న అనేక సేవా కార్యక్రమాలే నిదర్శనమని పేర్కొన్నారు. సంస్కృతి సదన్‌లో టైలరింగ్, మెహంది తదితర కోర్సులలో శిక్షణ పొందిన 50 మంది మహిళలకు ఈ సభలో సర్టిఫికేట్లను అందించారు. సంస్థ కార్యకర్తలను నూతన వస్త్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జగద్గురు పీఠం డైరక్టర్ చింతలపాటి సత్యదేవ్, కార్యదర్శి బి.ఆర్.కె. రాజు కూడా ప్రసంగించారు. వేదమంత్రాలతో ప్రారంభించిన సభా కార్యక్రమం మాస్టర్ ఇ.కె నీరాజనంతో ముగిసింది. అనంతరం అన్న సంతర్పణ జరిగింది. ఆహ్వానితులకు తులసి మొక్కలను బహుకరించారు.

## 20న పద్మాపురం గార్డెన్‌లో బిసి, మైనార్టీల వన భోజనాలు

### కుటుంబాలతో సహా హాజరు కావాలని వినతి

**అరకులోయ, నవంబర్ 18, ప్రభాతవార్త**



అరకులోయ మండలంలోని ప్రముఖ సంద ర్శిత ప్రాంతమైన పద్మాపురం గార్డెన్‌లో 20న ఆదివారం అరకు లోయ, డుంబ్రిగుడ మండలాలకు చెందిన బిసి, మైనార్టీ కుటుం బాలతో వన భోజన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్టు ఆ సంఘాల నాయకులు గెడ్డం నర్సింగరావు, పట్నాల రాంబాబు, మురళి పట్నాయక్, కడలి శివ, ఎస్‌కే యాసీను, రాజు, మహిళ నాయకురాలు దివ్య తెలిపారు. శుక్రవారం విలేకరులతో వారు మాట్లాడుతూ ఏడాది పొడుగునా ఎవరి పనుల్లో వారు బిజీగా ఉంటున్న తరుణంలో అందరూ ఒకే చోట కలిసి ఆనందంగా గడపాలన్న ఉద్దేశంతో ప్రముఖ సంత సిత ప్రాంతమైన పద్మాపురం ఉద్యాన మన కేంద్రంలో వనభోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. అరకులోయ, డుంబ్రిగుడ మండలాలకు చెందిన బీసీ, మైనార్టీ కుటుంబాలు తప్పనిసరిగా వనభోజన కార్యక్రమానికి హాజరు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఆయుర్వేదం ఆసుపత్రికి గ్యాస్ స్టవ్ వితరణ

**ఎస్.రాయవరం, నవంబర్18, ప్రభాతవార్త**



మండలంలోని కొరుప్రోలు ఆయుర్వేద వైద్య శాలకు గ్యాస్ స్టవ్‌ను వితరణ కావించిన ట్లు వైద్యాధికారి సుజాత తెలిపారు. శుక్రవారం ఉదయం కొరుప్రోలు పిఏ సిఎస్ అధ్యక్షుడు చేకూరి శ్రీరామచంద్రరాజు, ఉపసర్పంచ్ కొర పాటి గోపాలం డాక్టర్ సుజాతకు అందించారు. అడ్డురోడ్డు సుజాత భారత్ గ్యాస్ ఏజెన్సీ యజమాని మండవ రాజశేఖర్ ఉచితంగా గ్యాస్ కనెక్షన్ను వారు అంద చేశారు. ఈ సందర్భంగా శ్రీరామచంద్ర రాజు మాట్లాడుతూ ప్రాచీన వైద్యమైన ఆయుర్వేదం మరల పుంజుకుంటుందన్నారు. కొరుప్రోలు ఆయుర్వేద వైద్యశాలలో అన్ని దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స చేస్తున్నారన్నారు. ఆసుపత్రి సేవలను గుర్తించి జిల్లాలో మొదటగా పంచకర్మ యూనిట్ ను గ్రామంలోనే ఏర్పాటు చేశారన్నారు. ప్రజలంతా వైద్య సేవలు పొందాలని సూచించారు.

## రోడ్డు భద్రతపై అవగాహనా ర్యాలీ

**ఎస్.రాయవరం, నవంబర్18, ప్రభాతవార్త**



మండలంలోని అడ్డరోడ్డు పాత నాలుగు రోడ్ల కూడలిలో రహదారి భద్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం ఉదయం వై.ఎస్.ఆర్.క్రాంతిపథం, డి.ఆర్.డి.ఏ. ఆధ్వర్యంలో కార్య క్రమం చేపట్టారు. తిమ్మాపురం శ్రీ గాయత్రి కాలేజి విద్యార్థులతో సర్పంచ్ కర్రిసత్యనారాయణ సమక్షంలో పాత నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడ్డారు. రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డి.ఆర్.డి.ఏ.ఉత్తర్వుల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామని వెలుగు సిబ్బంది అన్నారు.

## అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి జనసేన చేయూత

**కోటవురట్ల, నవంబర్18,ప్రభాతవార్త**



మండలంలోని సుంకపూర్ గ్రామంలో గురువారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూరిల్లు దగ్ధం కావడంతో సర్వం కోల్పోయిన సింగంపల్లి రమణ కుటుంబానికి జనసేన నాయకులు అండగా నిలిచారు. జనసేన నాయకులు గెడ్డం బుజ్జి బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలు, బట్టలు, దుప్పట్లు పంపిణీ చేశారు. జనసేన నాయకులు సింగంపల్లి శ్రీను, జన్నది బద్రి, పవన్, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సాగిన స్వచ్ఛతా ర్యాలీ

**పాడేరు, నవంబర్ 18, ప్రభాతవార్త**



గిరిజన ఆత్మగౌరవ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన స్వచ్ఛతా ర్యాలీ ఉత్సాహంగా సాగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న వేడుకలలో భాగంగా శుక్రవారం అంబేద్కర్ జంక్షన్ నుండి ఐటిడిఏ కార్యాలయం వరకు స్వచ్ఛతా ర్యాలీని నిర్వహించారు. పాడేరు శాసనసభ్యులు కె.భాగ్యలక్ష్మి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈనెల 15న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర చేతుల మీదుగా విశాఖపట్నంలో గిరిజన జాతీయ గౌరవ దినోత్సవం వేడుకలను ప్రారంభించి చడం జరిగిందన్నారు. గిరిజన వీరుల త్యాగాలు, పోరాటాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి.ఎస్. ప్రభాకర రావు, ఎం.వెంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకులు ఐ.కొండలరావు, ఎంపిడిఓ కే.సాయి నవీన్, డివిజనల్ పి.ఎస్ కుమార్, సహాయ గిరిజన సంక్షేమ అధికారి ఎల్.రజని, మండల విద్యాశాఖ అధికారిణి సిహెచ్ సరస్వతి, పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ రమాదేవి, పాడేరు మేజర్ పంచాయతీ సర్పంచ్ కొట్టగుళ్లి ఉషారాణి, గ్రామ పెద్ద, టిడిపి సీనియర్ నాయకులు కొట్టగుళ్లి సుబ్బారావు, ఎంపిపి రత్నకుమారి, వైస్ ఎంపిపి కనకాలమ్మ, ఎంపిటిసిలు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కోటవురట్ల ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన పెన్నాడ అప్పారావు



**కోటవురట్ల, నవంబర్18, ప్రభాతవార్త**

కోటవురట్ల మండల విద్యాశాఖ అధికారిగా పెన్నాడ అప్పారావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పలువురు ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛం అందజేసి, అభినందనలు తెలిపారు. దాసు, లచ్చబాబు, కృష్ణ ప్రసాద్, నర్సింగరావు, చిరంజీవి, గబ్బర్, సంగీత రావు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి

**చింతపల్లి నవంబరు 18 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహ నిర్మాణాలను త్వరితగతిని పూర్తి చేసుకోవాలని జడ్పిటిసి బాలయ్య అన్నారు. చింతపల్లి మండలంలోని కొత్తపాలెం పంచాయతీ గృహ నిర్మాణ సంస్థ నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఈ హౌసింగ్ లబ్ధిదారులు వేగవంతంగా గృహాలు నిర్మించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికి గృహం ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ముఖ్య మంత్రి చేపట్టడం జరిగింది అన్నారు. గిరిజన ప్రాంత పరిస్థితులను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఎప్పటిక ప్పుడు ముఖ్యమంత్రికి వివరిస్తున్నారని, ఆయన సానుకూలంగా స్పందిస్తున్నారని తెలిపారు. అదే విధంగా యూనిట్ చార్జీలు పెంచాలని కోరారని అది జరిగితే అందరికీ మంచి జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వనగల సోమరత్నం, వైస్ ఎంపీపీ గోపీనాయక్ శారద, ఎర్రబొమ్మల సర్పంచ్ లోతా పండయ్య వైసీపీ నాయకులు బెన్ని బాబు వార్డు మెంబర్లు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు



**చింతపల్లి నవంబర్ 18 ప్రభాతవార్త**

భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకను చింతపల్లి మండల పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పిసి పోతురాజు బాలయ్య, సర్పంచ్ దురియా పుష్పలత, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ తారక రామారావుల అధ్యక్షతన గిరిజన ముద్దుబిడ్డ బిర్సా ముండ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వల ఘనంగా నిర్వహించారు. బిర్సా ముండను జాతీయ గౌరవ దివస్‌గా కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేయటంతో గిరిజనులను భారత పౌరులుగా ఎనలేని గుర్తింపు వచ్చిందని, ఇటువంటి తరుణంలో చింతపల్లి మండల కేంద్రంలో బిర్సా ముండను గుర్తింపుగా జయహో బిర్సా ముండ, గిరిజన పక్షపాతి నాయకుడు జయహో, ఆదివాసి స్వాతంత్ర్య సమరయోధుడు జయహో, గిరిజన జానపద కళాలతో గిరిజనులలో చైతన్యం నింపిన జాతీయ స్వతంత్ర ఉద్యమ చరిత్రలో బ్రిటిష్ వారితో పోరాడిన మహావీరుడు బిర్సా ముండ అని నినాదాలు చేశారు. ముందుగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుంచి పాత బస్టాండ్ కూడలి వరకు విద్యార్థిని విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకుని ఆనాటి వీరుల త్యాగాలే నేటి ఫలాలు అన్నారు. 1/70 భూబదాయింపు, అటవీ హక్కుల, పీసా చట్టంతో పాటు గిరిజనుల యొక్క సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు కాపాడుతూ భావితరాలకు మంచి జీవితాన్ని అందించాలని వివరించారు. బిర్సా ముండ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు నడుం బిగించి ముందుకు సాగి భవిష్యత్తులో మంచి ఫలితాలు పొందే విధంగా కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రబొమ్మల సర్పంచ్ లోత పండయ్య, ఎంపిటిసి సభ్యురాలు చిందాడ జయలక్ష్మి, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, ఏటిడబ్ల్యూఓ నాగ జయలక్ష్మి, మండల విద్యాశాఖ అధికారి పనసల ప్రసాద్, పిఓపిఆర్డి కొరుప్రోలు శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు గోవింద్, రాజేష్, చింతపల్లి-3 సచివాలయం కార్యదర్శి కోరాబు శివకుమార్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర కాఫీ బోర్డు సమావేశం విజయవంతం

**పాడేరు, నవంబర్18, ప్రభాతవార్త**



బెంగుళూరులో జరిగిన కాఫీ బోర్డు సమావేశం విజయవంతం అయిందని కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు, బీజేపీ ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వరరావు పేర్కొన్నారు. బెంగుళూరులో డాక్టర్ కె.జగదీష్ (ఐ.ఏ.ఎస్) కేంద్ర కాఫీ బోర్డు సి.ఈ.ఓ ఆధ్వర్యంలో జరిగిన కేంద్ర కాఫీబోర్డు సమావేశం విజయవంతం అయ్యిందని కేంద్ర కాఫీబోర్డు సభ్యులు, బీజేపీ ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించి తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి అందించామన్నారు. కేంద్ర కాఫీ బోర్డు రైతులకు అందిస్తున్న సబ్సిడీని నేరుగా రైతుల ఖాతాలో జమచెయ్యాలని, గిరిజన రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని, పల్పర్ యంత్రాలు, అవగాహనా సధస్సులు కేంద్ర కాఫీ బోర్డు ఆధ్వర్యంలో అందించేలా చర్యలు తీసుకోవాలని తీర్మానం చేశామన్నారు. 2022 నుండి 2026 వరకు ఆదాయ ప్రణాళికను రూపొందించినట్లు పేర్కొన్నారు. కేంద్ర కాఫీ బోర్డు దేశంలోని ఐటీడీఏలకు అందించినా నిధులు రైతులకు అందించడంలో ఐటీడీఏలు అవకతవకలకు పాల్పడిందని ఆరోపించారు. కావున గిరి రైతులకు కేంద్రం కాఫీ బోర్డు అందించే పథకాలు కాఫీ బోర్డు ఆధ్వర్యంలోనే అందించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం అల్లూరి జిల్లా కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు గొడ్డేటి మాధవి, జైతి ప్రభాకర్, తాంగుల విశ్వనాధం, పలు రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారని తెలిపారు.

## కాఫీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**పాడేరు, నవంబర్18, ప్రభాతవార్త**

కాఫీ కార్మికుల సమస్యలపై శుక్రవారం డివిజనల్ మేనేజర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ కాఫీ కార్మికులకు ప్రతి సంవత్సరం వీడిఏ పాయింట్లు ప్రకారం పెంచవలసిన పండ్లు, అలాగే రోజువారి కూలి రేట్లు పెంచాలని అన్నారు. అలాగే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కాఫీ తోటలో పనిచేస్తున్న దిగువ స్థాయి సిబ్బంది (హెల్పర్స్)ను కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, క్షేత్రస్థాయిలో ఖాళీగా ఉన్న సిబ్బంది నియామకం చేపట్టాలని, ఈపీఎఫ్, ఈఎస్ఐ సమస్యలు పరిష్కారం చేయాలని, రోజువారి కూలి రేట్లు ప్రకారం సీజన్లో నైట్ వాచ్‌మెన్లకు వేతనం ఇవ్వాలని, సేఫ్టీ పరికారాలు ఇవ్వాలని, క్వార్టర్స్ పరిధిలో ఉన్నటువంటి కార్మికులకు మంచి నీరు, విద్యుత్ కల్పించాలని, క్వార్టర్స్ రిపేర్లు, తోటలో జరిగే ప్రమాదాలు నివారణ చేపట్టాలని, జరిగే ప్రమాదాలకు యాజమాన్యమే బాధ్యత వహిస్తూ మెడికల్, రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. అనంతరం ఏపీఎఫ్‌డిసి పాడేరు డివిజనల్ మేనేజర్ జి.కృష్ణ బాబుకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎల్ సుందర్రావు, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు పి లక్కు, కామరాజు తదితరులు పాల్గొన్నారు.



మండలంలోని సిహెచ్ఎల్ పురంలో జరిగిన గడపగడప కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్ల బాబురావుకు హారతులు ఇచ్చి స్వాగతం పలికిన మహిళలు ఉన్న దృశ్యం. ముందుగా జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే గొల్ల బాబురావు ఆయనతోపాటు వైకాపా నాయకులు సీరం నరసింహమూర్తి, కర్రి రాజబాబు, గొర్ల బాబురావు లు ఉన్నారు (నక్కపల్లి, ప్రభాతవార్త)

## తలబిరడ గ్రామంలో మంచినీటి సమస్యలు పరిష్కరించండి

### బాదుడే బాదుడు కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు

**ముంచంగిపుట్టు, నవంబర్ 18 ప్రభాతవార్త**



ముంచంగిపుట్టు మండలం దోడిపుట్టు గ్రామంలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కిలో బలరాం ఆధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం మండల అధ్యక్షుడు కిల్లో బలరాం మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అరచకపాలనా సాగిస్తోందని ఎక్కడ చూసినా అభివృద్ధి శూన్యమని వైసిపి ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలు గడిచిన గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి జరగటం లేదని దోడిపుట్టు తలభిరడా గ్రామాలలో మంచినీటి సమస్య అధికంగా ఉందని మంచినీటి సౌకర్యం లేక గడ్డ నీరు త్రాగటం వలన గ్రామంలో గిరిజనులు అనారోగ్యానికి గురై ప్రాణాలు కోల్పోయిన పరిస్థితులు ఉన్నాయని అదేవిధంగా డ్రైనేజ్ సౌకర్యం లేక వర్షం పడితే బురదనీరు వల్ల దోమలు పెరుగుతున్నాయని గతంలో ఇచ్చిన ఎన్టీఆర్ గృహాలు బిల్లులు చెల్లించలేని దుస్థితి నెలకొందని కనీసం మూడు సంవత్సరాలు గడిచిన ఇప్పటికీ ఒక్కరికి ఇళ్లులు మంజూరు చేయాలని దౌర్భాగ్య ప్రభుత్వం రాష్ట్ర వైసిపి ప్రభుత్వమని 5ఎకరాలు దాటిన వారికి పించన్ తీసేస్తున్నారని ఇలాంటి ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు ఖాయమని చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేయాలని ప్రతి ఒక్కరూ కలిసి కట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కిల్లో బలరాం, మండల జనరల్ సెక్రటరీ జగత్ రాయ్, అరకు నియోజకవర్గ మహిళ ఉపాధ్యక్షురాలు కిలో సన్యసమ్మ, మండల ఉపాధ్యక్షులు బాబు, టీడిపి సీనియర్ నాయకులు కిల్లో లైకొన్, మాజీ ఎంపి టీసీ కొండల రావు, మాజీ సర్పంచ్ రఘురాం, టీడిపి నాయకులు మజ్జి సీతారామ్, కే మోహన్, సుకదేవ్, వార్డు మెంబర్ సుకమొని, రాందేవ్, త్రినాథ్, సుభాష్, మోహన్, కుమారి, కుసుమ, హిరా తదితరులు టీడీపీ కార్యకర్తలు అభిమానులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కుమ్మరపుట్టు బ్రిడ్జి నిర్మాణానికి జెడ్పీటీసీకి వినతిపత్రం



**ముంచంగిపుట్టు, నవంబర్ 18 ప్రభాతవార్త**

ముంచంగిపుట్టు మండలం సుజనకోట పంచాయితీ కుమ్మరి పుట్టు మత్స్యగెడ్డ బ్రిడ్జి నిర్మాణం కొరకు అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి శుక్రవారం ముంచంగిపుట్టు మండలం విచ్చేసిన సందర్భంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సుభద్ర ఆధ్వర్యంలో సుజన్‌కోట సెగ్మెంట్ ఎంపీటీసీ భర్త బోరి దామోదరం వైసీపీ సీనియర్ నాయకులు జేవివిఎన్ మూర్తి గంపరాయి బాబురావు ఎంపీని కలిసి బ్రిడ్జి మంజూరు చేయాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. అలాగే బ్రిడ్జి నిర్మాణం ద్వారా సుజన్‌కోట ఏనుగురై పెద్దగూడ ఒరిస్సా రాష్ట్రం ప్రజలు ప్రతీరోజు వందలాది మంది పడవ ద్వారా ప్రయాణిస్తుంటారని గతంలో నాటు పడవ ద్వారా ప్రయాణం చేయడం ద్వారా అనేక ప్రమాదాలు జరిగి అనేకమంది మరణించడం కూడా జరిగిందని ఆమెకి వివరించడం జరిగిందని ఆమె స్పందిస్తూ బ్రిడ్జి మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సుభద్ర, వైసిపి సీనియర్ నాయకులు జేవివిఎన్ మూర్తి, గంపరాయి బాబురావు, జయదేవ్, పెదబాబు, రామ్ ప్రసాద్, ప్రసాద్ పాల్గొనడం జరిగినది.

## జగన్‌తోనే గిరిజనుల అభివృద్ధి

### జామిగూడ వంతెన శంకుస్థాపన కార్యక్రమంలో జల్లిపల్లి సుభద్ర

**ముంచంగిపుట్టు, నవంబర్ 18 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే రాష్ట్రంలో గిరిజనులకు అభివృద్ధి సాధ్యమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర పేర్కొన్నారు. పెద బయలు మండలం జామిగూడలో శుక్రవారం ఎంపీ గొడ్డేటి మాధవి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఎమ్మెల్యే శెట్టి పాల్గుణలతో కలిసి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆమె మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజనులకు ఎంతగానో మేలు చేకూరిందని తెలియజేశారు. అనేక రకాల సంక్షేమ పథకాలతో గిరిజనులకు అండగా నిలిచారని తెలిపారు. నూతన వంతెనలు రహదారుల నిర్మాణాలతో గిరిజన గ్రామాలను అత్యధిక సంఖ్యలో అనుసంధానం చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిదే అని పేర్కొన్నారు. ఆయనకు మనమంతా అండగా నిలవాలని, మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు అంతా ఐక్యంగా పనిచేయాల్సి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీ వరహాలమ్మ, జెడ్పిటిసి కె బొంజుబాబు, ఎక్స్ జెడ్పిటిసి జె గంగాభవాని, సర్పంచ్ వెంకట్రావు, ఫోరం సర్పంచ్ కే సురేష్, మాజీ సర్పంచ్ ఫోరం కేసింహాచలం, మాజీ ఎంపీటీసీ మజ్జి చంద్రుబాబు, వైసిపి మండల పార్టీ ప్రెసిడెంట్ కే ఆనంద్, ఎంపీటీసీ గడుతూరి నిర్మల, వైసీపీ సీనియర్ నాయకులు జె బాలం నాయుడు, ఎన్.రాధ, జి.సురయ్య, జె సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గండిగుండం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన నీతి అయోగ్ సభ్యులు



**ఆనందపురం, నవంబర్ 18, ప్రభాతవార్త**

గండిగుండం అంగన్వాడీ కేంద్రాన్ని నీత్ అయోగ్ సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా ఫుడ్ క్వాలిటీని, అంగన్వాడి పనితీరును పరిశీలించారు. వీరికి స్థానిక సర్పంచ్ గండెడ్డి శ్రీను వారి మాటలను తెలుగులో ట్రాన్స్లేషన్ చేశారు. వారి మాటల్లో దేశంలోని ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి పనితీరులో టాప్ టెన్‌లో ఉందన్నారు. విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారాన్ని అందించడంలో పేద విద్యార్థులు ఆరోగ్యంగా ఉండడానికి దోహదపడుతుందన్నారు చిన్నతనంలో బలవర్ధకమైన ఆహారాన్ని అందించడంలో అంగన్వాడి కేంద్రాల పాత్ర ఎంతైనా ఉందన్నారు. అటువంటి వ్యవస్థను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి సిబ్బందితో పలు విషయాలు చర్చించారు.

## హరే కృష్ణ మూవ్మెంట్ ఆధ్వర్యంలో లక్ష దీపోత్సవం

**ఆనందపురం, నవంబర్ 19 ప్రభాతవార్త**

హరే కృష్ణ మూవ్మెంట్ ఆధ్వర్యంలో లక్ష దీపోత్సవం ఈనెల 19 నుంచి 23 నవంబర్ 2022 వరకు 5 రోజుల పాటు సాయంత్రం 6 గంటలకు ఎండాడలో శ్రీ శ్రీ నితాయి గౌరగా మందిరంలో అంగరంగ వైభోగంగా జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకాశదీపం, అఖండ దీపం, తొలి దీపం, భక్తులచే లక్ష దీపోత్సవంలో సాయంత్రం 6.00 గంటల కు సాంస్కృతిక కార్యక్రమాలు, సాయంత్రం 6.30 ని.కు తులసి హారతి, సాయంత్రం 6.45 ని.కు ఆకాశ దీపం రాత్రి 7.00 గంటలకు తొలిదీపం, అఖండ దీపం, రాత్రి 7.30 ని.కు దామోదర హారతి, లక్ష దీపోత్సవం భక్తులచే 8 గం.కు ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు హరే కృష్ణ మూవ్‌మెంట్ ప్రెసిడెంట్ డాక్టర్ నిష్కించిన భక్తదాస ఆధ్వర్యంలో నిర్వహిస్తారని యదురాజా దాస సభ్యులు తెలిపారు.

## గండిగుండం గ్రామాన్ని సందర్శించిన మండల ప్రత్యేక అధికారి

**ఆనందపురం, నవంబర్ 18 ప్రభాతవార్త**



గండిగుండం గ్రామంలో మండల ప్రత్యేక అధికారి పి.శ్రీరామ్మూర్తి సచివాలయాన్ని సందర్శించి అభివృద్ధి పనులు సచివాలయ పనితీరును పరిశీలించారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రం పరిశీలించారు. అంగన్వాడి కేంద్రం, సచివాలయం సందర్శించారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తేవాలన్నారు. జగనన్న హౌసింగ్ ఇళ్లను త్వరగా పూర్తి చేయాలి అన్నారు. గ్రామాల్లో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. హైస్కూలు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి ఉపాధ్యాయుల తో మాట్లాడారు.

### ప్రత్యేక అధికార దృష్టికి పలు సమస్యలు

మండల ప్రత్యేక అధికారి శ్రీరామ్మూర్తి దృష్టికి స్థానిక సర్పంచ్ గండ్రెడ్డి శ్రీనివాసరావు తీసుకెళ్లారు. గండిగుండం జగనన్న కాలనీ 104 లేఔట్ లో కొండ ప్రాంతంలో ఉండడంతో ఎత్తు పల్లాలుగా ఉన్నందున నిర్మాణానికి అనువుగా లేదని దీని కొరకు చదును చేయాలన్నారు. నేషనల్ హైవే రోడ్డు విస్తరణలో భాగంగా గండిగుండం హైస్కూల్ ప్రహరీ గోడను తొలగించారని నష్ట పరిహారం ఇంకను అందలేదని అధికారుల దృష్టికి తీసుకెళ్లి నష్ట పరిహారం అందించి పాఠశాల అభివృద్ధికి సహకరించాలన్నారు.



## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**మాడుగుల, నవంబర్ 18 ప్రభాతవార్త**

55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించారు. గ్రంథాలయాధికారిణి ఎంఎస్ఎల్ జోగేశ్వరి, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చోడవరం బాలగణపతి పాఠశాల, చీడికాడ ఏపీ ఎంఎస్, చీడికాడ జిల్లా పరిషత్ పాఠశాల, ఖండివరం విద్యార్థులు పాల్గొన్నారు.

## 20న ఉచిత ఆధార్ క్యాంపు

గాజువాక, నవంబర్18, ప్రభాతవార్త.

ఈనెల 20వ తేదీ ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ గాజువాక, ప్లానెట్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 1గంట వరకు ఉచిత ఆధార్ క్యాంపు, ఉచిత ఈ షర్మ్ కార్డు క్యాంపు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 5సంవత్సరాల లోపు పిల్లల ఒరిజినల్ బర్త్ సర్టిఫికేట్, తల్లిదండ్రుల ఆధార్ తీసుకురావల్సిందిగా కోరడమైంది. అలాగే ఈష్రమ్ కార్డుకు కావల్సిన బ్యాంకు పాస్‌బుక్, ఆధార్ కార్డు తీసుకురావాలని ఈ పథకం 18నుండి 60ఏళ్లలోపు వారికి వర్తిస్తుందని చెప్పారు. ఈ కార్డు ద్వారా 2లక్షల భీమా పొందవచ్చుని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎల్.శ్రీధర్, రామ్, ఎంఎల్‌కెవిఎన్ అప్పారావు తదితరులు వివరాలు వెల్లడించారు.

## అంగరంగ వైభవంగా గౌరీ పరమేశ్వరుల సారె మహోత్సవం

గాజువాక, నవంబర్18, ప్రభాతవార్త.



అక్కిరెడ్డి పాలెం, నాతయ్యపాలెం శ్రీగౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న గౌరీ పరమేశ్వరుల మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారికి అంగరంగ వైభవంగా సారె మహోత్సవం జరిగింది. అమ్మవారికి భక్తులు సమర్పించిన సారెను నాతయ్యపాలెం నుండి అక్కిరెడ్డిపాలెం వరకు భారీ ఊరేగింపుగా తీసుకెళ్లారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు దాడి వెంకటరమేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సముచిత స్థానంకోసం..వ్యక్తిగత ధూషణలు తగదు

### మాజీ జెడ్పీటీసీ తారక వేణుగోపాల్

గొలుగొండ నవంబర్ 18, ప్రభాతవార్త



రాజకీయాల్లో ఆరోపణలు.. ప్రత్యారోపణలు సహజం.. వ్యక్తిగత గుర్తింపును పెంచుకోనేందుకు గొలుగొండ వైస్ సర్పంచ్ రమేష్ టిడిపి మండల పార్టీ అధ్యక్షుడుపై వ్యక్తిగత దూషణలు చేయడంపై తీవ్రంగా మండిపడిన మాజీ జెడ్పీటీసీ చిటికెల తారకవేణుగోపాల్. గ్రామ కమిటీ అధ్యక్షుడుతో కలిసి విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ..పార్టీలో దిగజారుతున్న తమ స్థానాన్ని కాపాడుకోనేందుకు వ్యక్తిగా దూషిస్తే ఏపార్టీ అయినా సహించేదిలేదన్నారు. ఇలా అనుచిత వ్యాఖ్యలు చేస్తు తీవ్ర పరిణామాలు ఏదురుకోవలసి వస్తుందని అన్నారు. 2019 మందు ఏవ్వరు నీరు ఇప్పుడు ఏస్దాయిలో ఇలా వ్యక్తిగత స్థాయిలో దూషిస్తారంటూ ప్రశ్నించారు. ఎల్లవరంలో ఒంటరి మహిళకు న్యాయం కోసం అధికార పార్టీ తప్ప అన్ని పార్టీలు తీవ్రంగా ఖండించగా వారిపై కాకుండా కేవలం మాపార్టీ అధ్యక్షుడుపై ఏందుకు ఇలా అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని అన్నారు. 2019లో రెవెన్యూ కొండ ఆక్రమించిన కేసులో అప్పటి తాహశీల్దార్ అంబేద్కర్ మీ తండ్రిపై కేసు నమోదు చేస్తున్న సమయంలో ఏవరు సహాయం పొందారు మరిచి...నేడు వైస్ సర్పంచ్ ఏమి మాట్లాడినా చెల్లుతుందని అనుకోవడం నీ అవివేకం కాదా అన్నారు. విజ్ఞులు విడిచి స్థాయి మరిచి వ్యక్తిగత ధూషణలు చేస్తే సహించేది లేదని ఖండించారు. అలాగే ఎఎల్ పురం మేజర్ పంచాయితీ అధికార పార్టీ ఆనాయుతంలో ఇంటి పట్టాలు పంచడం జరిగిందని దీంతో అనేక సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. 175మందికి ఇంటి పట్టాలు ఇస్తే అందులో 40కి పైగా అనర్హులు,ఉద్యోగస్తులు,ఒకరికే రెండు,మూడు పట్టాలు ఇచ్చారని అన్నారు. ఈవిషయంపై ఇప్పటికే కలెక్టరుకు ఫిర్యాదు చేసామని విచారణ చేస్తారని అప్పటి వరకు ఓపికపట్టాలని హితవు పలికారు. అలాగే పట్టాలు లేకుండా కేటాయించిన స్థలాల్లో ఇప్పటికే వివాదాలు వచ్చాయని తెలిపారు.కోర్టులో ఉన్న విషయాలపై మాట్లాడం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్‌కు తగదన్నారు. అయితే జరిగేషన కాల్వ ఆక్రమించి కట్టడాలు చేస్తున్న ఆరోపణలు కోర్టు ఇప్పటికే పరిశీలించదన్నారు. ఈకార్యక్రమంలో గ్రామట టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు బోడ్డు జెమీలు,ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు గుర్తింపుపై గ్రామసభ

గొలుగొండ నవంబర్ 18, ప్రభాతవార్త



మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నూతనంగా చేపట్టే పనులపై సిహెచ్ నాగాపురంలో సర్పంచ్ యలంమంచిలి రఘురామచంద్రరావు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. కొత్తగా ప్రారంభ మయ్యే పనులపై గ్రామ సభలో వివరించారు. పంటకాల్వలు,అనుబంధరోడ్లు,పంట తోటల్లో కందకాలు,చెరువుల్లో పూడిక తొలగింపుతో పాటు రైతులకు అనూకూల అవసరాలను గుర్తించి పనులు చేపట్టాలని సూచించారు. ఇసి రాధికా మాట్లాడుతూ గ్రామ సభలో ఆమోదించే ప్రతి పనికి అంచనాలు తయారు చేస్తామని తెలిపారు. అలాగే ప్రాధమికంగా పనులు గుర్తిస్తే ఆమోదించే విధంగా అన్ని అనుమతులు పూర్తిచేసే అవకాశం ఉంటుదన్నారు. అనతరం సర్పంచ్,గ్రామ ప్రజలు,రైతులు సమాలోచన చేసి పనులు గుర్తించి గ్రామ సభలో ఆమోదం తెలిపారు. ఈకార్యక్రమంలో ఫీల్డు అసిస్టెంట్ నాగమణి,శ్రామిక సంఘాల మేట్లు,వార్డు మెంబర్లు,సచివాలయం సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

## చల్లా అప్పలస్వామి, విద్యార్థులకు కంచాల వితరణ

గొలుగొండ నవంబర్ 18, ప్రభాతవార్త



విద్యార్థులు అంతా సమాన భావంలో మెలగాలని విశ్రాంతి ఉపాధ్యాయులు చల్లా అప్పలస్వామి అన్నారు. గబ్బాడ హైస్కూల్లో మధ్యాహ్న భోజన కంచాలను మాజీ చైర్మన్ కొల్లు సత్యనారాయణతో కలసి 200వందల పంపిణీ చేసారు. విద్యాలయాల్లో విద్యార్థులు అంతా సమానమేనని తోటి విద్యార్థులను స్నేహభావంతో చూసి కుటుంబంలా కలిసి ఉండాలన్నారు. ఉపాధ్యాయులకు తగిన గౌరవం ఇచ్చి బోధనా అంశాలను అవగాహన చేసుకోవాలన్నారు. అలాగే తాను సంయుక్తంగా కలసి నేడు విద్యార్థులకు భోజన ప్లేట్లు ఇవ్వాలని తలచి మీముందు ఈకార్యక్రమం ద్వారా అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గబ్బాడ సర్పంచ్ ఈగల రాజేశ్వరి,హైస్కూల్ చైర్మన్ మాకిరెడ్డి వరలక్ష్మి,ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

## దిశా చట్టంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

గొలుగొండ నవంబర్ 18, ప్రభాతవార్త



దిశా చట్టం పై ప్రతి విద్యార్థి అవగాహన చేసుకోవాలని ఉపాధ్యాయులు సుజనా అన్నారు. స్థానిక గ్రంధాలయంలో నిర్వహిస్తున్న వారోత్సవాల్లో పాల్గొన్న విద్యార్థులకు దిశ చట్టం పై వివరాలు తెలిపారు. ప్రాథమిక అవగాహన ఉన్ననాడే ఏవిధమైనా చట్టాన్నైనా సులభంగా అవగాహన చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వం కేవలం మహిళల రక్షణకై దిశ చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. అనతరం విద్యార్థులకు వలు పోటీలు ఏర్పాటు చేసారు. చెకుముకి,వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వారోత్సవాల ప్రాముఖ్యతను వివరించి గ్రంధాలయాల్లో ఏన్నోన్న పురాణ గాదలు,ప్రాచీన కాలంనాటి గాదలు,చరిత్రలు తెలిపేపే పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని అధికారి రాజబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## 24 నుంచి మార్గ శిరమాసోత్సవాలు

7వపేజీ తరువాయి

భక్తుల కోసం ఏర్పాటు చేసిన క్యూలైన్‌లు, మంచినీరు, శానిటేషన్, మెడికల్ సదుపాయాలు తదితర విషయాలపై పలు సూచనలు జారీ చేశారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట మహిళా పోలీసులను కూడా ఏర్పాటు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు నిర్వహించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రతి దుకాణం వద్ద డస్ట్ బిన్నులు ఏర్పాటు చేసి చెత్త తొలగించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు. భక్తుల సౌకర్యార్థం తాత్కాలిక మరుగు దొడ్లు అసవరమైన ప్రదేశాల్లో ఏర్పాటు చేసి వాటిని ఎప్పటికప్పుడు శుభ్రపరచాలన్నారు. భక్తులు తాగునీటికి ఇబ్బందులు లేకుండా అందుబాటులో ఉంచాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. నగరంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయాలన్నారు. 24/7 మెడికల్ క్యా ంప్‌లను నిర్వహించాలన్నారు. ప్లాస్టిక్ వినియోగం నిషేధించబడినందున దానిపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మార్గశిరమాసోత్సవాలకు సంబంధించిన గోడపత్రికను జిల్లాజాయింట్ కలెక్టర కె.ఎస్. విశ్వనాధన్ ఆవిష్కరించారు. సమావేశంలో శ్రీకనకమహాలక్ష్మి దేవస్థానం ఇఓ కె.శిరీష, ఎఇఓ వి.రాంబాబు, ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొల్లి సింహాచలం, ట్రస్ట్ బోర్డు సభ్యులు, పోలీసు, మున్సిపల్, రెవెన్యూ, ఎండోమెంట్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పరిశ్రమల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

7వపేజీ తరువాయి

ప్రమాణాల గూర్చి వివరించారు. ఐఎస్ఐ స్టాండర్డ్ గురించి వినియోగదారులకు కూడా అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, డిఆర్ఓ వెంకటరమణ, ఎమ్మెస్ ఎంఇ డైరెక్టర్ నదియా, డిఆర్డిఏ పిడి లక్ష్మీపతి, జిల్లా పంచాయితీ అధికారి శిరీష రాణి, జిల్లా వ్యవసాయ అధికారి లీలావతి, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ సురేష్, జిల్లా భూగర్భజల అధికారి శ్రీనివాస్, జిల్లా అగ్నిమాపక అధికారి లక్ష్మణస్వామి, విఎంఆర్డిఏ మేనేజర్ సత్యనారాయణ, సంబంధిత మిగిలిన శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు సంక్షేమం, సాధికారత, సామాజిక న్యాయం దిశగా పనిచేస్తున్నాం

7వపేజీ తరువాయి

అందిస్తున్న పథకాలను పొందుకున్న నగదు మొత్తాన్ని వివరించారు. గ్రామంలో ఉన్న చిన్నపాటి విద్యుత్ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. గ్రామంలోని పాఠశాలను సందర్శించి నాడు నేడు పనులను పర్యవేక్షించారు దేవరాపల్లి మండలం మారేపల్లి గ్రామ సచివాలయం పరిధి మారేపల్లి శివారు చేనులపాలెం గ్రామం లో జరిగిన ఈకార్యక్రమంలో రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడుతోపాటు మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐటీ అభివృద్ధికి సహకరించండి

7వపేజీ తరువాయి

వివరించారు. రాష్ట్ర విభజన తర్వాత ఎక్కువ భాగం తెలంగాణలో వుందని, హైదరాబాద్‌లో 97 శాతం వుండగా, ఏపీలో 3 శాతం మాత్రమే ఐటీ వ్యాపారముందని ఎంపీ సత్యనారాయణ ఆ లేఖలో వివరించారు. విశాఖలో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు అన్ని సదుపాయాలున్నాయని, అందుకు అవసరమైన సహకారం అందించాలని కేంద్రమంత్రిని కోరారు.

## ఫ్రెషర్స్‌కు స్వాగతం పలకిన డీన్

పియంపాలెం నవంబర్ 18 ప్రభాతవార్త




గాయత్రి విద్యాపరిషత్ కళాశాల (ఎ)లో యంబిఎ, యంసీఎ కోర్సుల2022-2023 విద్యాసంవత్సరం మొదటి సంవత్సరం విద్యార్థులకు డిగ్రీ,పీజీ కోర్సుల విద్యార్థులు, డీన్ ప్రొఫెసర్ పీవీ వినయ్ గురువారం స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జాయింట్ సెక్రటరీ డి.వి.కామేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు విజయవంతమైన ఉద్యోగస్తులుగా మారడానికి వారి కోర్సు అవసరాలకు అనుగుణంగా ఎలా సిద్ధం కావాలో తెలిపారు.ఉపాధ్యక్షులు డి.దక్షిణామూర్తి మెరిట్ విద్యార్థుల ప్రవర్తన గురించి మాట్లాడారు. కళాశాల ఆవరణలో కల్పిస్తున్న పలు సౌకర్యాలు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక సభ్యులు ప్రొఫెసర్ పి.వి.శర్మ, ప్రినిస్పాల్ ప్రొఫెసర్ ఎస్.రజనీ, ప్రొ.ఎస్.పల్లవి, డా၊ కె.వి.వి.సోమేశ్వరారావు, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మనందరికీ పిలిస్తే పలికే ముఖ్యమంత్రి జగనన్న ఉన్నారు

### - సమస్యల పరిష్కారంపై నా దృష్టి- గడప గడప కార్యక్రమంలో ఎమ్మెల్యే బాబూరావు





నక్కపల్లి,నవంబర్18,ప్రభాతవార్త

అక్కా . . అన్నా . . తల్లి . . సోదరుడా . . . మనందరికీ ఏమస్య వచ్చినా ఆ సమస్యను ప్రభుత్వం పరిష్కరించేంత వరకు ప్రత్యేకమైన యంత్రాంగాన్ని సిద్ధంచేసి ప్రతీ ఒక్క గడపకి మీ ప్రభుత్వం అంటూ పరిపాలన వ్యవస్థను తీసుకువచ్చిన ముఖ్యమంత్రి మన ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డని, ఆయన ఉంటుండగా, ఎవరూ ఏవిధంగా సమస్యలతో సతమతమవకుండా ఉండేందుకే ఈ గడప గడప కార్యక్రమం అని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ అసెంబ్లీ విల్ఫేర్ కమిటీ చైర్మన్, స్థానిక శాసన సభ్యులు గొల్లబాబూరావు అన్నారు. గడప గడప కార్యక్రమంలో భాగంగా మండలంలోని చుక్కలవానిపాలెం గ్రామంలోకి వచ్చిన ఆయనకు సర్పంచ్ కర్రి గీత, రాజబాబు, వైకాపా నాయకులు చుక్కల హరి, కృష్ణంరాజు, శ్రీరాములు, శ్రీనురాజు, బండేరావ్, చెక్కా అప్పలరాజు, పి.రమేష్, జగదీష్, తదితరులు స్వాగతం పలికారు. అనంతరం గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ, ఒక బుక్‌లేట్ అధజేశారు. ఈ పథకాలు అందాయా లేదా, అందకపోతే ఇంకా ఎందుకు అందలేదన్న విమయాన్ని ఆరా తీసారు. ప్రఘానంగా గ్రామంలో మంచినీటి సమస్యతో సతమతమవుతున్నామని అర్హులైన వారికి ఇళ్లు మంజూరు చేయలేదని, ఫించన్ రాలేదని తదితర సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఆ సమయంలో పూరిళ్లలో నివాసం ఉన్నవారిని చూసి ఔషింగ్ అధికారులను నిలదీశారు. తక్షణమే ఇళ్లుమంజూరు చేస్తామిన, కట్టుకోవాలని వారికి ధైర్యం చెప్పారు. ముఖ్యమంత్రి పంపించిన ప్రతినిధిని మీ ఎమ్మెల్యే అని మీకోసం పనిచేయడమే నా లక్ష్యమని చెబుతూ, మంచినీటి సమస్యలపై అధికారులతో మాట్లాడారు. ఆ సమయంలో ఒక విచిత్రం చోటుచేసుకుంది. టీడీపీ మాజీ జెడ్పిటిసి రాజిన వెంకటరమణ ఇంటికి వెళ్లగా ఎమ్మెల్యేని పలు విషయాలపై అడిగిరు. పేద కుటుంబంలోకి ఒకరికి ఉద్యోగం కుటుంబం అంతటికి ప్రభుత్వ పథకాలు అందకుండా చేయడం సబబు అని, త్రాగునీరు సక్రమంగా రావడం లేదని అడిగారు. ప్రభుత్వ నిర్ణయాన్ని ఎవరూ ఏం చేయలేరని ఎమ్మెప్య సమాధనం ఇచ్చారు. అనంతరం గడప గడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరించారు. ఆయనతోపాటు మండల స్థాయి అధికారులు వెంకటనారాయణ, కృష్ణ, ఈశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ. దవంసిగి నాగేశ్వర్రావు, వైకాపా నాయకులు శీరం నర్సింహమూర్తిమామిడిడి బాబ్జీ, గొరబూరావు, యమంచిలి తాతబాబు, ఎరిపల్లి నగేష్, ముసలయ్య, కొర్లయ్య, కొర్లయ్య, వెలగా బాబీ జ్జ, మామిడి సత్తిబాబు, అప్పలరాజు, గింజాల నాగేశ్వర్రావు, పలువురు మండల నాయకులు తదితరులు ఉన్నారు.

## పాడేరు గిరిజన సంక్షేమ బాలురు వసతి గృహాన్ని

### సందర్శించిన పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి, సుబ్బారావు



పాడేరు,నవంబర్ 18,ప్రభాతవార్త

పాడేరు గిరిజన సంక్షేమ బాలురు వసతి గృహాం(నెంబర్-1) హాస్టల్ ఏడవ తరగతి విద్యనభ్యసిస్తున్న పాంగి నవీన్ అనుమాన స్పదంగా మృతి చెందిన విషయం విధితమే.ఈ సంఘటనకు సంబందించన వివరాలను తెలుసుకోవడానికి పాడేరు మేజర్ పంచాయితీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి,టిడిపి సీనియర్ నాయకులు కొట్టగుల్లి సుబ్బారావు,పంచాయితీ కార్యదర్శి కృష్ణరావు,తెలుగుయువత నాయకులు విశ్వనాధం శుక్రవారం నెంబర్-1 వసతి గృహాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్,వార్డెన్ చిట్టిబాబు,అక్కడ ఉన్న ఉపాధ్యాయులతో సర్పంచ్ ఉషారాణి,సుబ్బారావు విద్యార్థి నవీన్ మృతిపై ఆరా తీసారు.హెచ్ఎం ప్రసాద్ విద్యార్థి నవీన్ వివరాలను సర్పంచ్‌కు వివరించారు.అనంతరం విద్యార్థి నవీన్ చదువుతున్న ఏడవ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులు చక్కగా చదువుకోవాలని పట్టుదలతో విద్యనభ్యసించి ఉన్నతశిఖరాలను అదిరోహించాలని విద్యార్థులకు సర్పంచ్ ఉషారాణి పిలుపు నిచ్చారు.క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తూ అనుకున్న లక్ష్యాన్ని విద్యార్థులు చేరుకోవాలని సర్పంచ్ ఉషారాణి,కొట్టగుల్లి సుబ్బారావులు పిలుపు నిచ్చారు.

## విద్యార్థి పాంగి నవీన్ మృతదేహానికి పోస్టుమార్టం

### ఐటిడిఏ వద్ద విద్యార్థి సంఘాల ధర్నా -జిల్లా కలెక్టర్ హామీతో విరమించిన ఆందోళన

పాడేరు,నవంబర్ 18,ప్రభాతవార్త




పాడేరు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహాం(నెంబర్-1)లో ఏడవ తరగతి విద్యనభ్యసిస్తున్న పాంగి నవీన్ అనుమాన స్పదంగా మృతి చెందిన విషయం విధితమే. అయితే విద్యార్థి నవీన్ కుటుంబానికి న్యాయం చేయాలని కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,ఎక్స్‌గ్రేషియా 20లక్షలు ప్రభుత్వం ప్రకటించాలని,బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకునే వరకూ విద్యార్థి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించవద్దని అలాగే మృతిని తల్లిదండ్రులు,కుటుంబసభ్యులు,విద్యార్థి సంఘాలు డిమాండ్ చేయడంతో పోస్టుమార్టం నిర్వహించలేదు.ఈనెల 16వ తేదీ బుధవారం పాంగి నవీన్ అనే విద్యార్థి ఆశ్రమ పాఠశాల ప్రహరీగోడ దగ్గర నవీన్ మృతదేహం ఉంది.దీంతో విద్యార్థి నవీన్‌ను హత్యచేసి అక్కడ పడేసారని దీనికి సంబందించిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సంఘాలు ధర్నా నిర్వహించాయి.విద్యార్థి నవీన్ మృతదేహాన్ని పాడేరు జిల్లా ఆస్పత్రి మార్చురీ వద్దకు పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఆరోజు రాత్రే తరలించారు.అయితే విద్యార్థి మృతికి కారకులైన వారిని శిక్షించాలని అలాగే 20 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని,కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని లేదంటే పోస్టు మార్టం నిర్వహించవద్దని కుటుంబ సభ్యులు భీస్మించారు.అంతేకాకుండా శుక్రవారం పాంగి నవీన్ తల్లిదండ్రులు పాంగి మహేంద్ర,పాంగి ఇందిరమ్మ కుటుంబ సభ్యలతో కలిసి ఎస్ఎఫ్ఐ,ఎబివిపి,గిరిజన సంఘాలు శుక్రవారం పాడేరు ఐటిడిఎ ఎదుట విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని,ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని,ఉద్యోగ అవకాశాలు కల్పించాలంటూ నినాదాలు చేస్తూ పాడేరు ఐటిడిఎ కార్యాలయం ఎదుట బైఠాయించారు.ఆందోళన కారులు ఐటిడి కార్యాలయం లోకి వెళ్లకుండా ఉండేలా బారికేండ్లను అడ్డంగా పెట్టి ముఖద్వారం పోలీసులు మూసివేసారు.న్యాయం జరిగే వరకూ ఆందోళన విరమించే ప్రసక్తేలేదని స్పష్టం చేసారు.దీంతో సిఐ సుధాకర్ ఈసంఘటనా వ్యవహారాన్ని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలియజేయడంతో వారితో చర్చలు జరపడానికి తాను సిద్ధంగా ఉన్నానని విద్యార్థి తల్లిదండ్రులను,విద్యార్థి సంఘాల నాయకులను జిల్లా కలెక్టర్ ఆహ్వానించారు.విద్యార్థి కుటుంబ సభ్యులతో సంఘాల నాయకులతో కలెక్టర్ చర్చించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రభు మాట్లాడుతూ చనిపోయిన విద్యార్థి కుటుంబానికి లక్ష రూపాయలు నష్టపరిహారం ఇవ్వనున్నామని,అలాగే విద్యార్థి మృతిపై ఎక్స్‌గ్రేషియా కోసం ప్రభుత్వానికి లేఖ రాస్తానని అలాగే కుటుంబంలో ఒకరికి గురుకులంలో ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చర్యలకు వెళ్లిన మృతిని విద్యార్థి తల్లిదండ్రులకు,విద్యార్థి సంఘాల ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హామీ ఇచ్చారు. విద్యార్థి సంఘాల నాయకులు,తల్లిదండ్రులు దీనికి సానుకూలంగా స్పందించారు.జిల్లా కలెక్టర్ ఇచ్చిన హామీతో ధర్నాను విరమించారు.దీంతో జిల్లా ఆస్పత్రి మార్చురీలో ఉన్న పాంగి నవీన్ మృతదేహానికి పోస్టు మార్టం నిర్వహించి సాయంత్రం వారి తల్లిదండ్రులకు విద్యార్థి మృతదేహాన్ని అప్పగించారు.నవీన్ మృతదేహాన్ని జి.మాడుడుల మండలం సుర్లపాలెం స్వగ్రామానికి 108 అంబులెన్స్‌లో తరలించారు. విద్యార్థి అనుమాన స్పద మృతిపై పూర్తి స్థాయిలో ధర్యాప్తు చేస్తున్నామని అన్ని కోణాల్లో విద్యార్థి మృతిపై ధర్యాప్తు చేయడం జరుగుతుందని పాడేరు పోలీస్ సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ బి.సుధాకర్ పేర్కొన్నారు.

## పల్టీకొట్టిన ట్రాక్టర్ డ్రైవర్‌కు స్వల్పగాయాలు

కొయ్యూరు, నవంబర్18, ప్రభాతవార్త

శుక్రవారం మండలంలోని కొయ్యూరుపంచాయితీ, చింతవానిపాలెంవద్ద జరిగిన ఒకరోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్‌ఇంజన్ పల్టీకొట్టడంతో డ్రైవర్‌కు స్వల్పగాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి. కొయ్యూరుకు చెందిన నర్సింహమూర్తికి చెందిన ట్రాక్టర్ రాయినిమిత్తం చింతవానిపాలెంవెళ్లి తిరిగివస్తుండగా, రోడ్డుబాగోకపోవడంతో డ్రైవర్ కించెకుశల అదికష్టంమీద ట్రాక్టర్‌ను బయటకు తీసుకువస్తున్న ప్రయత్నంలోభాగంగా ఇంజన్ పల్టీకొట్టడంతో డ్రైవర్ స్వల్పగాయాలపాలయ్యాడు. దీనితో ఇది తెలిసిన ట్రాక్టర్టయజమాని నర్సింహమూర్తి హుటాహుటిన సంంఘటనాస్తలానికి చేరుకుని డ్రైవర్‌ను రాజేంద్రపాలెం తరలించి చికిత్స చేయించారు.

## భవిష్యత్‌కోసం..భరోసాకోసం..మనింటికి మన 'ఎంవివి'..!

### వినూత్న కార్యక్రమానికి టిడిపి శ్రీకారం, పలువురు పార్టీలో చేరిక

కొయ్యూరు, నవంబర్18, ప్రభాతవార్త

భవిష్యత్‌కోసం, భరోసాకోసం రాష్ట్రంలో టిడిపి, నియోజకవర్గంలో ఎంవివిప్రసాద్ అధికారంలోనికి రావాలి' అనే నినాదంతో పాడేరునియోజకవర్గంలోని 109పంచాయితీల్లో నిర్వహించనున్న 'భవిషత్‌కోసం, భరోసాకోసం..మనింటికి మన ఎంవివి' కార్యక్రమానికి శుక్రవారం మండలంలోని రేవళ్లలో శ్రీకారం చుట్టారు. ఈ సంధర్భంగా రేవళ్లలో ఇంటింటికీ వెళ్లిన టిడిపినేతలు రాష్ట్రంలో ప్రస్తుతం సాగుతున్న అరాచక,కక్షపూరిత పాలనగూర్చి ప్రజలకు వివరించారు. ఈ సంధర్భంగా జిసిసిమాజీచైర్మన్, టిడిపిఎస్టీసెల్ రాష్ట్రనేత ఎంవివి ప్రసాద్ మాట్లాడుతూ-జగన్ ప్రతిపక్షనేతగా ఉన్నసమయంలో చేపట్టిన పాదయాత్రలో ప్రజలకిచ్చిన ఏఒక్క హామీని నెరవేర్చలేదని విమర్శించారు. అప్పట్లో ప్రజలకు ఇవ్వని మూడురాజధానులు, కూల్చివేతలు, కక్షపూరిత అరెస్టులను మాత్రం అమల్లోనికి తెచ్చినవిషయాన్ని, అలాగే అన్నక్యాంటీన్‌ల నిలిపివేత, చంద్రన్నబీమా రద్దు అంశాలనుకూడా వివరించారు. ప్రస్తుతం నిత్యావసరధరలు అంమాంతగా పెరిగిపోయాయన్నారు. మరలా మంచిపాలన రాష్ట్రంలో రావాలంటే మనభవిష్యత్ తరాలకోసం, వారికి భరోసాకోసం రాష్ట్రంలో టిడిపిని అధికారంలోనికి తీసుకురావాలని, అలాగే నియోజకవర్గంలో తనకు అండగా నిలవాలని ఎంవివికోరారు. అటుపై పలుపార్టీలకు చెందిన నేతలను, కార్యకర్తలను కండువాలుకప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. కార్యక్రమంలో టిడిపినేత గాడిశ్రీరామ్మూర్తి, అనిసెట్టిచిరంజీవి, లోతాభీమరాజు, ఉండానాగేశ్వర్రావు, ఆర్.కొత్తూరు గోవిందు, మేడిబోయిన చక్రరావు, మట్టపర్తిఅప్పలరాజు, వాసారాంబాబు, రేవళ్ల,రాజేంద్రపాలెం, కొయ్యూరుసర్పంచులు వెంకటలక్ష్మి, సింహాచలం,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపి బడుగు రమేష్‌బాబు ప్రత్యేకచొరవతో..

### రేవళ్లకాలనీలో గ్రావెల్‌రోడ్డు నిర్మాణపనులు ప్రారంభం

కొయ్యూరు, నవంబర్18, ప్రభాతవార్త

ఎంపిపి బడుగురమేష్ ప్రత్యేకచొరవతో మంజూరైన నిధులతో మండలంలోని రేవళ్లకాలనిలో శుక్రవారం గ్రావెల్‌రోడ్డు నిర్మాణానికి పనులను ప్రారంభించారు. పంచాయితీపరిధిలోని కిములు నుండి బొడ్డాలమ్మ గుడివరకు నిర్మించనున్న ఈ గ్రావెల్‌రోడ్డు నిర్మాణపనుల ప్రారంభంలో మాజీసర్పంచ్ కొండపల్లిదేముడు, వైస్‌సర్పంచ్ జన్నినాగేంద్ర, పాగిరామారావు, వారుమెంబర్ తుర్రెలక్ష్మి, దోసపాటిసుబ్బారావు, దొండ్లగడ్డయ్య, బూరుగుకుశల, లువ్వావెంకటేశులు తదితరులు పాల్గొని ప్రారంభించారు. ఈ సంధర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ-పంచాయితీలో జరుగుతున్న అభివృద్ధి తమకు ఎంతో ఆనందం కలుగజేస్తుందన్నారు. సంక్షేమం,అభివృద్ధి సమపాళ్లలో సాగడం మరవలేమన్నారు. ఎంపిపి బడుగురమేష్, ఎమ్మెల్యే కొట్టగుల్లిభాగలక్ష్మిలకు ఈ సంధర్భంగా ధన్యవాదాలు తెలియజేసారు.

## తాగునీటిఎద్దడి నివారణకే అధికప్రాధాన్యత

### జల్‌జీవన్‌మిషన్‌పనులు ప్రారంభంలో సర్పంచ్ మాదలసత్యవతి

కొయ్యూరు, నవంబర్18, ప్రభాతవార్త

పంచాయితీలోని గ్రామాల్లో తాగునీటిఎద్దడి నివారణకే అధికప్రాధాన్యతనిస్తున్నట్టు మర్రివాడసర్పంచ్ మాదలసత్యవతి అన్నారు. శుక్రవారం పంచాయితీపరిధిలోని మర్రివాడలో జల్‌జీవన్‌మిషన్‌లో భాగంగా 20వేలలీటర్ల సామర్థ్యంగల వాటర్‌ట్యాంకు నిర్మాణపనులను ఆమె పంచాయితీకార్యదర్శి ఆగూరుఅశోక్‌కుమార్, మాజీసర్పంచ్ మాదలచిన్నారావు, సచివాలయసిబ్బంది, గ్రామపెద్దల సమక్షంలో ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ-ఇంకా పంచాయితీలోని అన్నిగ్రామాల్లో తాగునీటిసౌకర్యంలేని చోట తాగునీటిసౌకర్యాన్ని కల్పించడానికి కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## విధులకు డుమ్మా ఆరోపణపై మహిళా పోలీస్‌పై విచారణ

కొయ్యూరు, నవంబర్18, ప్రభాతవార్త

ఎనిమిదినెలలుగా విధులకు డుమ్మాకొడుతున్నారన్న ఆరోపణలపై శుక్రవారం మండలంలోని సచివాలయంలో మహిళాపోలీసు ఎల్.కళావతిపై విచారణ నిర్వహించారు. సర్పంచ్ చినతల్లి అధ్యక్షతన జరిగిన ఈ విచారణలో ఎంపిడిఓ మేరీరోజ్, ఇఒపిఆర్డీ విచారణాధికారులుగా పాల్గొన్నారు. మహిళాపోలీసు విధులకు డుమ్మాకొడుతున్నారంటూ గ్రామానికి చెందిన పలువురు ఇచ్చిన ఫిర్యాదుమేరకు చేపట్టిన ఈ విచారణలో గ్రామపెద్దలు, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## స్పందనలో బూదరాళ్ల పంచాయితీ సమస్యలు!

### పాఠశాలల తీరుపై తనిఖీకి ఆదేశించిన జిల్లా కలెక్టర్?

కొయ్యూరు, నవంబర్18, ప్రభాతవార్త



శుక్రవారం పాడేరులో నిర్వహించిన స్పందనలో మండలంలోని మారుమూల బూదరాళ్ల పంచాయితీ సమస్యలను జిల్లాకలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్టు పంచాయితీసర్పంచ్ సాగినముత్యాలమ్మ తనయుడు, వార్డు మెంబర్ సాగినసంజీవ్ తెలిపారు. పంచాయితీలోని పలుగ్రామాల్లో రోడ్డు, విద్యుత్, తాగునీరుసమస్య ఎక్కువగా ఉండటాన్ని ఈ సంధర్భంగా గ్రామాలవారీగా కలెక్టర్‌కు లిఖిత పూర్వకంగా విన్నవించినట్టు సంజీవ్ వివరించారు. ఇదిలాఉండగా పంచాయితీలోని కొన్నిప్రాధమికపాఠశాలల ఉపాధ్యాయులు డుమ్మాకొడుతున్నారంటూ కలెక్టర్‌కు ఫిర్యాదుచేసిన సంజీవ్ ముఖ్యంగా అయిదుపాఠశాలలను ఉదహరించినట్టు తెలుస్తోంది. కాగా స్పందనలో అందిన ఫిర్యాదుమేరకు శుక్రవారం సాయంత్రం తహశీల్దార్ తిరుమలరావు, ఇతర రెవెన్యూఅధికారులు ఈ ఐదు పాఠశాలలతీరును తనిఖీచేసినట్టు తెలుస్తోంది.

# రెండు బైక్‌లు ఢీ.. ఐదుగురుకి గాయాలు

**ఎస్.రాయవరం, నవంబర్ 18, ప్రభాతవార్త**



మండలంలోని చిన గుమ్ములూరు గ్రామంలో రెండు బైక్‌లు ఢీకొన్న ఘటనలో ఐదుగురికి గాయాలయ్యాయి. బంధువులు అందించిన సమాచారం మేరకు గురువారం దార్లపూడి మరిడిమాంబ జాతర తిలకించేందుకు వెళ్ళిన యువకులు తిరిగి వస్తుండగా చినగుమ్ములూరు గ్రామం వద్ద అతివేగంగా ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకున్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు కాగా, ముగ్గురికి స్వల్ప గాయాలు అయ్యాయి. స్థానికులు 108 వాహనంలో నక్కపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలిం చారు. ప్రథమ చికిత్సానంతరం ఇరువురి పరిస్థితి విషమంగా ఉండడంతో విశాఖకు తరలిం చారు. ఎస్.రాయవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పాత గంజాయి నేరస్తుడ్ని అదుపులో తీసుకున్న పోలీసులు

## సంవత్సరం పాటు పోలీసులకు చిక్కని వైనం.. సిఐ అశోక్ కుమార్ చొరవతో అరెస్టు

**గూడెంకొత్తవీధి నవంబర్ 18 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండలం గంజాయి పాత నేరస్తుని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించమని గూడెంకొత్తవీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. వివరాల్లోకి వెళితే దుప్పులవాడ పంచాయితీ రాళ్లగడ్డ గ్రామానికి చెందిన గోవర్ధన్ అనే యువకుడు గతంలో గంజాయి రవాణా కేసులో ముద్దాయిగా ఉన్నాడు. పరారీలో ఉంటూ పోలీసులకు చిక్కకుండా పోలీసుల కన్నుగప్పి తిరిగేవాడు. అతని కదలికలు గమనించిన పోలీసులు సిఐ అశోక్ కుమార్ చొరవతో నిఘా వేసి చాకచక్యంగా నిందితుని పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. ఎస్ఐ అప్పలసూరి, హెడ్ కానిస్టేబుల్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 23కి వాయిదా పడిన ఆర్‌టిఎస్ నియోజకవర్గ స్థాయి సమావేశం

**చింతపల్లి నవంబర్ 18 ప్రభాతవార్త**



18న జరగాల్సిన ఆర్‌టిఎస్ (రియల్ టైం స్టేటడిస్) నియోజకవర్గ స్థాయి సమావేశం ఈ నెల23కు వాయిదా పడిందని పాడేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఈ నెల 19న పార్టీ అధినాయకుడు చంద్ర బాబు అమరావతిలో రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం నిర్వహిస్తున్నారన్నా రు. ప్రతి నియోజకవర్గం ఇన్ చార్జిలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వ హిస్తుండడం వలన ఈ 18న జరగాల్సిన సమావేశం ఈ నెల 23కి వాయిదా వేయడం జరిగిందన్నారు. ఈ సమావేశం కుమ్మరిపుట్టు పార్టీ కార్యాలయం యందు జరుగుతుందన్నారు. 23న జరిగేటటు వంటి ఆర్‌టిఎస్ (రియల్ టైం స్టేటడిస్) సమావేశానికి నియోజకవర్గ పరిధిలోని పాడేరు, జి.మాడుగుల, చింతపల్లి, జికె వీధి, కొయ్యూరు 5 మండలాల కు చెందిన పార్టీ మండల అధ్యక్షులు, మండల, సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూని ట్ ఇన్‌చార్జిలు, బూత్ కన్వీనర్లు, తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ కమిటీ సభ్యులు, కార్య కర్తలు తప్పక హాజరు కావాలని ఆమె తెలిపారు.

# గ్రామ పంచాయితీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

**చింతపల్లి నవంబర్ 18 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు చింతపల్లి గ్రామ పంచాయితీని ప్రజా ప్రతినిధులు అధికారుల సహకారంతో ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని పాడేరు డివిజనల్ పంచాయతీ అధికారి పిఎస్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం చింతపల్లి గ్రామపంచాయితీలో అమలు చేయుచున్న అభివృద్ధి పనులపై ఆయన సమీక్షించారు. అనంతరం చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ఆధునీకరణ పనులను పరిశీలించారు. షెడ్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ప్రతీ ఇంటి నుండి చెత్త సేకరణ జరిపి సేంద్రీయ ఎరువు తయారుచేసి నామమాత్రపు ధరకు రైతులకు విక్రయించాలన్నారు. పొడి చెత్త అమ్మకం ద్వారా ఆదాయం పొందాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులు నిబంధనల మేరకు ఖర్చు చేయాలన్నారు. శతశాతం పన్నుల వసూళ్లతో పాటు ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో క్లాప్ మిత్రాలు, సచివాలయ సిబ్బంది, ఈఓ ఆర్డీ కోరుప్రోలు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# చెట్లను నాటుదాం ప్రగతిని పెంచుదాం.. అవగాహన ర్యాలీ

**ముంచంగిపుట్టు, నవంబర్ 18 ప్రభాతవార్త**



ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల బాలురు 1,2 బాలికల ఆశ్రమ పాఠశాల 1,2 విద్యార్థిని విద్యార్థులతో పాఠశాలల నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. నాలుగు రోడ్ల కూడలిలో మానవహారంతో నినాదాలు చేస్తూ. చెట్లను నాటుదాం ప్రగతిని పెంచుదాం, చీపురుపట్టు చెత్తను ఊడ్చు, ఆరోగ్యమే మహాభాగ్యం, మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని పెంచుదాం, అనే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బాలురు-1 ప్రధానోపాధ్యాయులు మాణిక్యాలరావు, బాలురు-2 ప్రధానోపాధ్యాయులు లక్ష్మణుడు, బాలికల1 ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, బాలికల 2 ప్రధానోపాధ్యాయురాలు పద్మ, ఎల్ఈఓహెచ్ ఎం.రాధాకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పాఠశాల భవన నిర్మాణం నిధులు మంజూరు

**ముంచంగిపుట్టు, నవంబర్ 18 ప్రభాతవార్త**



మండల కేంద్రంలో గల కించాయిపుట్టు పంచాయతీ దారి పల్లి గ్రామంలో రెండవ విడత నాడు నేడులో భాగంగా రూ.33 లక్షలు మంజూరు చేశారు. పాఠశాల భవన నిర్మాణం కొరకు పట్నాయక్ కార్తీక్ వారి కుటుంబ సభ్యులు సాధూరు కృష్ణ మూర్తి సింహాచలాలు వారి పిత్రార్జితమైన భూమిని మూడు సెంట్లు దానం చేశారు. పాఠశాల హెచ్‌ఎం దాసు పడాల్ మాట్లాడుతూ ప్రభుత్వమిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసు కునేందుకు స్థానిక సర్పంచ్ సుభాష్ చంద్ర ప్రత్యేక చొరవతో మూడు సెంట్ల భూమిని పట్నాయక్ కార్తీక్ కుటుంబాన్ని ఒప్పించి పాఠశాల భవనం నిర్మించేందుకు కేటాయించారు. భూదానం చేసిన కుటుంబానికి పాఠశాలలో ఉపాధి అవకాశం కల్పిస్తామని తెలిపారు. పాఠశాల నిర్మాణం అనంతరం పాఠశాలలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రాధాన్యత చూపిస్తామని ఆయన అన్నారు. భూ దానం చేసిన కుటుంబ సభ్యులలో ఒకరిని ఉపాధి అవకాశం కొరకు మండల ఎంఈఓకు, ఉన్నతాధికారులకు నివేదిక సంపుతామని ఆయన తెలిపారు. స్థానిక సర్పంచ్ సుభాష్ చంద్ర, మండల ఒకటవ వైస్ ఎంపీపీ పాటు బీసు సత్యనారాయణ, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం మాణిక్యాలరావు, విద్య కమిటీ చైర్మన్ సుమన్ పలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పని చేస్తున్న ప్రభుత్వం

**యలమంచిలి, నవంబర్ 18 ప్రభాతవార్త**



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని చిననొల్లాపాలెం, వెంకటాపురం, అగ్రహారం గ్రామాల్లో శుక్రవారం ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తి రాజు (కన్నబాబు) ఇంటింటికి తిరిగి సమస్యలను తెలుసుకున్నారు. చలిని సైతం లెక్కచేయకుండా ప్రజల సమస్యలను తెలుసుకోవాలని గొప్ప సంకల్పంతో ఉదయాన్నే కార్యక్రమాన్ని ప్రారంభించి గడపగడప తిరుగుతూ ముఖ్యమంత్రి అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందు తున్నాయా లేదా అని స్థానిక ప్రజలను అడిగి తెలుసుకుంటూ మాస్టర్‌ప్లాన్ చూపిస్తూ ప్రతీ కుటుంబానికి ఎవరెవరికి ఎంతెంత లబ్ధి చేకూరిందో చెప్పి రానున్న ఎన్నికల్లో తిరిగి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలంటూ ముందుకు సాగారు. అలాగే ఇళ్ల లేనటువంటి వాళ్ళకి ఇళ్ల స్థలాలకు దరఖాస్తు చేసుకున్నారు. ప్రజాదరణ గొప్పగా కనిపిస్తుందని రాబోవు ఎన్నికల్లో మరల వైసిపి అధికారంలోకి రావడం, రాష్ట్రం అభివృద్ధి చెందే దిశగా మరెన్నో ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ ఫలాలు అందుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి, మున్సిపల్ చైర్మన్ పిల్లా రమకుమారి, ఎంపిపి గోవింద్, మున్సిపల్ డిప్యూటీ చైర్మన్ సుకుమార్ వర్మ, ఎమ్మార్వో రాణి అమ్మాజీ, ఎంపీడీఓ ప్రసాదరావు, మున్సిపల్ డీఈ వీరయ్య, మెప్మా సిఎంఎమ్ పద్మావతి, మున్సిపల్ వైస్ చైర్మన్లు నాగేశ్వరరావు, గుప్తా, కౌన్సిలర్లు గొర్లె వెంకట్, సత్తిబాబు, మరిడేశ్వరరావు, కో-ఆప్షన్ నర్సింహామూర్తి, పట్టణ, మండల వైసిపి అధ్యక్షులు ఎర్రయ్య దొర, శ్రీనాథ్, వైసిపి సీనియర్ నాయకులు సేనాపతి రాము, డాక్టర్ శ్రీనాథ్, కుమార్, వీఆర్వో, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, అటవీ శాఖ సిబ్బంది, వైసిపి కార్యకర్తలు లక్ష్మణ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జామిగూడ-గుంజీవాడ వంతెన మంజూరు

## ఆ ప్రాంత ప్రజల యొక్క ఆనందానికి అవధులు లేవు

**ముంచంగిపుట్టు, నవంబర్ 18 ప్రభాతవార్త**



గత దశాబ్దాల ఆవేదనకు శాసనసభ్యులు ఆలోచనతో ఆవిష్కృతమైన నూతన వంతెన నిర్మాణం శంకుస్థాపన శుక్రవారం అతిరథ మహారధుల గిరిజన ప్రజలసాక్షిగా జరిగింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంజూరు చేయించిన రూ.2,20,000,00 వ్యయంతో నిర్మించిన బోయే నూతన వంతెన నిర్మాణం పనులకు అరకు పార్లమెంట్ సభ్యులు, భారత కాఫీ బోర్డు మెంబరు గొట్టేటి మాధవి, అరకు నియోజకవర్గం శాసనసభ్యులు రాష్ట్ర షెడ్యూల్డు తెగల సంక్షేమ కమిటీ సభ్యులు చెట్టి ఫాల్గుణ, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర చేతుల మీదుగా నూతన వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వంతెన శంకుస్థాపన సం దర్భంగా పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ గిరిజన ఆదివాసి ప్రాంతంలో అభివృద్ధి అనే నూత న అధ్యాయనాన్ని నాంది పలికి మన్యప్రాంత వాసులకు ఆపద్బాంధవుడిలా నిలిచినది జగనన్న మాత్రమే అని తెలియజేశారు. నిరంతర శ్రామికుడు ప్రజాబంధు అరకు, శాసనసభ్యులు మాట్లా డుతూ నియోజకవర్గ శివారు ప్రాంతాలైన రాష్ట్ర సరిహద్దుల గ్రామాలను సందర్శించి గత దశా బ్దాల కాలం నాటి నుండి ఉన్న ప్రత్యేకమైన సమస్యలను గుర్తించి వారిని అభివృద్ధి బాటలో ముం దడుగులు వేయించే సౌభాగ్యం కలిగినందుకు సంతోషంగా ఉందని అరకు నియోజకవర్గ శాసన సభ్యులు ఉద్ఘటించారు. గ్రామల పరిసర ప్రాంతాల ప్రజలు, గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఈ ప్రాంతానికి నేడు నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జర్సింగ్ సూర్యనారాయణ వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్ అన్న ఆంధ్ర రాష్ట్ర అగ్రో కార్పొరేషన్ డైరెక్టర్ వన్నలభ సన్యాసి పెదబ యలు, మండల జిల్లా ప్రజా ప్రాదేశిక సభ్యులు (జెడ్పీటీసీ) వర్యులు కూడా బొంజుబాబు పెదబ యలు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ బోండా వరహాలమ్మ పెదబయలు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రూడకోట, పంచాయతీ సర్పంచ్ కాతరి సురేష్ కుమార్ పెదబయ లు వైసీపీ మండల అధ్యక్షులు వంతాల ఆనందరావు పెదబయలు వైసీపీ బీసీ మండల అధ్యక్షు లు మొదలపూరి రాధాకృష్ణ జమిగుడ గ్రామపంచాయితీ సర్పంచ్ కొరవాడ అన్నమ్మా జమిగుడ గ్రామపంచాయతీ ఎంపీటీసీ గడుతురి నీర్మల పెదబయలు మండల వైసీపీ కన్వీనర్ కొర్ర కనకరాజు గలగండ, గ్రామ పంచాయతీ సర్పంచ్ పూజారిలోవి దాసు వనబంగి గ్రామ పంచాయతీ సర్పంచ్ కొర్ర కాసులమ్మ కుంతుర్ల, గ్రామ పంచాయతీ సర్పంచ్ వంతాల చిన్నారావు పెదకోడాపల్లి పంచాయతీ ఎంపీటీసీ పాంగీ అప్పారావు వనబంగి, గ్రామపంచాయతీ మాజీ ఎంపీటీసీ పల్టసింగ్ భీముడు గిన్నెలకోట, పంచాయతీ మాజీ ఎంపీటీసీ గాడుతురి రామన్న పడల్ పెదబయలు, మండల మాజీ ఎంపీపీ జర్సింగ్ బలం నాయుడు బోండాపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ బసుదొర మత్యారాజు పర్రెడా గ్రామ పంచాయతీ సర్పంచ్ చెండా రవి శంకర్ పోయిపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ బోండా అప్పలరాజు కొరవంగి గ్రామ పంచాయితీ సర్పంచ్ కొరవంగి బాలయ్య దొర లక్ష్మిపేట పంచాయతీ మాజీ ఎంపీటీసీ పోయిభ కృష్ణారావు గోమంగి పంచాయతీ మాజీ సర్పంచ్ పాంగీ సింహాచలం మండల వైకాపా సీనియర్ నాయకులు గాంపరాయి సూరయ్య కొమ్మ బాలరాజు పల్టసింగ్ పద్మకర్ అరకు, వైసీపీ సోషల్ మీడియా ప్రతినిధులు కూడా దాసు పాంగీ పులిరాజు గ్రామ సచివాలయము సిబ్బంది వార్డు వాలంటీర్లు వార్డు సభ్యులు మహిళలు తదితరులు అనేకమంది పాల్గొన్నారు.

# జగన్‌తోనే అందరికీ సంక్షేమం: ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి

**జి.మాడుగుల, నవంబర్ 18 ప్రభాతవార్త**



అర్హులందరికీ సంక్షేమ పథకాల అమలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే మతాలు, పార్టీలు, వ్యక్తులకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించిన చరిత్ర కేవలం వైఎస్ జగన్మోహన్ రెడ్డిదే అని పేర్కొన్నారు. సొలభం గ్రామ సచివాలయం-2 పరిధిలోని వట్టివిగిస, చీడిపాలెం, వై.కంఠవరం, డి.కంఠవరం, గొందిపాడు గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై గడపగడపకు తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మొత్తం 223 గడపలను సందర్శించారు. ఈ మూడేళ్ల కాలంలో ప్రభుత్వం ఎటువంటి సంక్షేమ పథకాలను అందించిందో తెలియజేస్తూ ఆ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందినటువంటి లబ్ధిదారులతో స్వయంగా మాట్లాడుతూ సంక్షేమ పథకాల ద్వారా వచ్చిన సొమ్ములను ఏ విధంగా ఉపయోగించుకొని లబ్ధి పొందారు అన్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ మళ్లీ ముఖ్యమంత్రిగా కొనసాగితేనే పేద ప్రజల సంక్షేమ పథకాలు మరింత ఉత్తమంగా ఎక్కువగా అమలు చేసేందుకు అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు. ఇప్పుడున్నటువంటి సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే పేద ప్రజలకు అవసరమైన మరిన్ని కొత్త సంక్షేమ పథకాలు తీసుకురావాలంటే మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని ఆమె తెలిపారు. గిరిజన ప్రజలంతా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిగా ఉండాలని అభిలాషను వ్యక్తం చేస్తున్నారని ఆమె తెలిపారు. స్థానిక సర్పంచ్ ఐసరం హనుమంతరావు, ఎంపీటీసీ కుడి చిన్నారావు, జెడ్పిటిసి మత్స్యరాస వెంకటలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.గాయత్రి, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, పిఎసి ఎస్ చైర్మన్ ఎన్.మత్సకొండంనాయుడు, లువ్వాసింగి ఎంపిటిసి జి.సన్యాసిదొర, జి.మాడుగుల ఎంపీటీసీ ఎం.విజయకుమారి, యువజన అధ్యక్షులు కళ్యాణం, సోషల్ మీడియా ఎస్.లక్ష్మణ్ పడాల్ పాల్గొన్నారు.

# ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**యలమంచిలి, నవంబర్ 18 ప్రభాతవార్త**



అనకాపల్లి రైల్వేగేట్ వద్ద ఈ నెల 4న పునః ప్రారంభమైన ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణ పనులను శుక్రవారం ఎమ్మెల్యే యూ.వి. రమణ మూర్తి రాజు(కన్నబాబు) పరిశీలించారు. నిర్మాణ పనుల గురించి పలు విషయాలను కాంట్రాక్టర్‌ని, ఆర్ అండ్ బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ చైర్మన్ రమాకుమారి, ఎంపీపీ గోవింద్ వైస్ చైర్మన్లు నాగేశ్వరరావు, గుప్తా, పట్టణ పార్టీ అధ్యక్షుడు ఎర్రయ్య దొర, కౌన్సిలర్లు పి.సత్తిబాబు, మరిడేశ్వరరావు, వైసిపి సీనియర్ నాయకులు సేనాపతి రాము, కర్రి శివ, దాసరి కుమార్ పాల్గొన్నారు.

# చెకుముకి విజేతలకు మండల స్థాయి టాలెంట్ టెస్ట్

**యలమంచిలి, నవంబర్ 18 ప్రభాతవార్త**



యలమంచిలి మున్సిపాలిటీ టాలెంట్ టెస్ట్ పాఠశాల స్థాయి చెకుముకి ప్రతిభా పాటవ పరీక్షలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు శుక్రవారం జన విజ్ఞాన వేదిక కమిటీ ఆధ్వర్యంలో జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలో టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. ఈ పోటీలలో పాల్గొన్న స్థానిక ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలు రాంబిల్లి మండలం దిమిలి పాఠశాలల పలువురు విద్యార్థులు డిసెంబర్‌లో జరిగే చెకుముకి సంబరాలలో పాల్గొనుటకు అర్హత సాధించినట్లు జెవివి కన్వీనర్ శరత్ చంద్ర తెలిపారు. ఈ పోటీల పర్యవేక్ష కులుగా త్రిమూర్తులు, షేక్ అబ్దుల్లాలు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో క్విజ్ పోటీలు

**పాడేరు, నవంబర్18, ప్రభాతవార్త**

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల శుక్రవారం గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. నేటి సమాజానికి గ్రంథాలయాల ప్రాధాన్యత. అంశంపై అలాగే గ్రంథాలయ హాలులో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనం చిట్టి అబ్బాయి గ్రంథాలయ సెంట్రల్ హాల్లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రసూల్ సీనియర్ అధ్యాపకులు డాక్టర్ పి రమేష్ బాబు, మురళీధర్ అలాగే లైబ్రరీ ఇన్‌చార్జ్ సి అనిత, బి మణికుమార్ ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# నేటి నుంచి సత్య సాయి జన్మదినోత్సవాలు

**మాడుగుల నవంబర్ 18 ప్రభాతవార్త**



భగవంతుని సత్య సాయిబాబా 97వ జన్మదిన వేడుకలు ఈనెల 19 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించినట్టు మాడుగుల సత్య సేవ సమితి శుక్రవారం తెలిపింది. ఉత్సవాల్లో భాగంగా ఈనెల 19 తేదీన మహిళా దినోత్సవం, 20న సేవల దినోత్సవం 21 యువజన సంఘం 22న బాలవికాస వేడుకలు, 23న సత్య జన్మదిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించినట్టు కమిటీ తెలిపింది. ఈ ఉత్సవాలు జయప్రదం చేయాలని కోరుతున్నారు.

# ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వివిధ వాహనాల బహిరంగ వేలం

**యలమంచిలి, నవంబర్ 18 ప్రభాతవార్త**

ఈ నెల 23 నవంబర్ ఉదయం 7గం.ల నుండి అనకాపల్లి ఎన్టీఆర్ గ్రౌండ్ నందు జిల్లా అదనపు ఎస్పీ, సెబ్ జాయింట్ డైరెక్టర్ బి.విజయభాస్కర్ పర్యవేక్షణలో జప్తు చేయబడిన వాహనాలకు (126 ద్విచక్ర వాహనాలు, 12 ఆటోలు, 1 కారు) బహిరంగ వేలం వేయబడును. వేలం పాడిన మొత్తంకు అదనంగా జీఎస్టీ కూడా చెల్లించవలెను. ఆసక్తి కలిగి, వేలంపాటలో పాల్గొన దల్చిన వారు రూ.5,000 అడ్వాన్స్ చెల్లించి, టోకెన్‌లు పొంది వాహనాలు కొనుగోలు చేయవచ్చును. వేలంపాటలో వాహనాలు పొందలేని వారికి, అడ్వాన్స్ నగదు వెంటనే చెల్లించబడును.

# నేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం

**అరకులోయ నవంబర్ 18 ప్రభాతవార్త**



అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేడు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు డిగ్రీ కళాశాల మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సొసైటీ సౌజన్యంతో కళాశాల వద్ద రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె భరత్ కుమార్ నాయక్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రామకృష్ణలు తెలిపారు. శుక్రవారం విలేకరులతో వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరంను నిర్వహిస్తున్నమన్నారు. ఉదయం 10గంటల సమ యంలో ప్రారంభమవుతున్న రక్తదాన శిబిరంలో కళాశాలకు చెందిన విద్యార్థులతోపాటు, ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరు శిబిరంలో పాల్గొని రక్తదానంను చేయవచ్చని వారు చెప్పారు. మంచి ఉద్దేశం తో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరంను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు. అలాగే కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ పిఓలు వై విజయలక్ష్మి, నాగబాబు మాట్లాడుతూ రక్తదాన శిబిరంలో కళాశాల విద్యార్థులతో పాటు ఆసక్తి కలిగిన ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# జిల్లా అధికారులు సమయపాలన పాటించండి

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశం

**పాడేరు నవంబరు 18 ప్రభాతవార్త**



స్పందన కార్యక్రమానికి జిల్లా అధికారులు నిర్దిష్టమైన సమయానికి హాజరు కావాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. స్పందనకు ఆలస్యంగా హాజరైన అధికారులపై ఆగ్రహం వ్యకర్తిం చేసారు. సమయపాలన పాటించని అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శుక్రవారం ఐటిడిఏ కార్యాలయంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్పందనలో స్వీకరించిన సమస్యలపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రధాన కార్యాదర్శి ప్రతీ నెలాస్పందన ఫిర్యాదులపై సమీక్షిస్తున్నారన్నారు. ఫిర్యాదులు పరిష్కారానికి అధికారులు శ్రద్ధతీసుకోవాలన్నారు. స్పందనపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కలెక్టర్‌ముందుగా వస్తే పాఠశాల విద్యార్థులు ధీమాగా వస్తున్నారని అన్నారు. స్పందనకు ఆలస్యంగా వచ్చిన 20 మంది జిల్లా అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

### 105 ఫిర్యాదులు స్వీకరణ

స్పందనకు వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 105 ఫిర్యాదులను స్వీకరించారు. సమస్యలు పరిష్కారంలో తగిన నాణ్యతలు పాటించి ఎప్పటికప్పుడు స్పందన పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. పెదబయలు మండలం పోయిపల్లి గ్రామ పంచాయతీ అర్వాబు గ్రామంలో ఆశవర్కరును నియమించాలని గ్రామస్తులు జె.సోమన్న, పి.కుర్సన్న వినతిపత్రం సమర్పించారు. జి.మాడుగుల మండలం వంతాల పంచాయతీ లక్కుపాడు గ్రామానికి రోడ్డు నిర్మించాలని గ్రామస్తులు పాంగి నర్సింగరావు, కిల్లో సునీల్ కోరారు. కొయ్యూరు మండలం కినవర్తి పంచాయతీ చుక్కల పనుకు గ్రామానికి రహదారి, విద్యుత్ సదుపాయ కల్పించాలని సర్పంచ్ ఆర్.శ్రీనివాస్ వినతిపత్రం సమర్పించారు. హుకుంపేట మండలం గ్రామానికి చెందిన ఐలోర్హి నర్సమ్మ తనకు విక్రయం ద్వారా దాఖలు పడిన భూమిని తన సేరున రెవెన్యూ రికార్డులలో నమోదు చేయాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వి.అభిషేక్, డిఆర్ఓ బి.దయానిధి, ఐటిడిఏ ఎపిఓవి ఎస్ ప్రభాకరరావు, గిరిజన సంక్షేమ శాఖ డిడి ఐ.కొండల రావు, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ డివి ఆర్ఎం రాజు, రహదారులు భవనాల శాఖ ఇఇ బాలసుందర బాబు, పంచాయతీరాజ్ పిఐయు ఇఇ కె.లావణ్య కుమార్, పిఆర్ ఇఇ కొండయ్య పడాల్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జమాల్ భాషా పలువురు తహశీల్దారు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ అంబులెన్సు ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**పాడేరు, నవంబర్ 18, ప్రభాతవార్త**



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అల్లూరి సీతారామరాజు జిల్లా శాఖకు ఢిల్లీ రెడ్ క్రాస్ నుండి వచ్చిన నూతన అంబులెన్సును ఎఎస్ఆర్ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, సబ్ కలెక్టర్ అభిషేక్ సంయుక్తంగా జెండా ఊపి శుక్రవారం ఐటిడిఏ కార్యాలయం వద్ద లాంఛనంగా ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ ప్రజల సేవలో రక్తదాన అవసరానికి, అత్యవసరమైన పరిస్థితులలో ఈ అంబు లెన్సును ఉపయోగించమని సూచించారు. అలాగే శ్రీకాకుళం రెడ్ క్రాస్ ఇచ్చిన అంబులెన్స్‌ను, మహా ప్రస్థానం సేవలకు ఉపయోగించాలని సూచించారు. పేదలకు మహాప్రస్థానం వాహనం అవసరమైనప్పుడు 75699 82899, లేదా 6303841383 నంబర్లకు ఫోన్ చేస్తే అంబులెన్స్ పంపిస్తారనీ చెప్పారు. జిల్లా కలెక్టర్‌గా రెడ్‌క్రాస్‌కు పూర్తి సహకారాన్ని అందిస్తామన్నారు. అంబులెన్సు లోపల వున్న సౌకర్యాలను, పని తీరును పరిశీలించారు. డి.ఆర్.ఓ.బి.దయానిధి, జిల్లా రెడ్ క్రాస్ సెక్రటరీ ఈశ్వర రావు, ట్రెజరర్ టి.అప్పారావు, జిల్లా ఉన్నతాధికారులు, మేనేజింగ్ కమిటీ మెం బర్స్ గౌరీశంకర్ లోహితాస్, సూర్యారావు, సతీష్, సింహాచలం, కోఆర్డినేటర్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# జాతీయ వృద్ధుల హెల్ప్‌లైన్ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**పాడేరు, నవంబర్ 18, ప్రభాతవార్త**



వయో వృద్ధులు సహాయం కొరకు హెల్ప్ లైన్ సేవలను ఉపయోగించు కోవాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఐటిడిఎ సమావేశ మందిరంలో జాతీయ వృద్ధుల హెల్ప్‌లైన్ 14567 పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచారం, భావోద్వేగ సహాయం, తల్లిదండ్రులు-వృద్ధుల చట్టాలు, వ్యక్తిగత, కుటుంబ సమస్యలపై న్యాయ సలహాలు, సూచనలు, క్షేత్ర స్థాయిలో సహాయం కోసం జాతీయ వృద్ధులకు హెల్ప్‌లైన్ 14567 టోల్ ఫ్రీ నెంబర్ను వయో వృద్ధులు ఉపయోగించుకోవాలన్నారు. ఎల్డర్ లైన్ 14567పై వృద్ధులకు, తల్లిదండ్రులకు అవగాహనా కలిగేలా జిల్లా యంత్రాంగం చూడాలని, ప్రతి సచివాలయం సిబ్బంది 14567 నెంబర్‌పై ప్రజలకు విధిగా అవగాహన కలిగించాలన్నారు. తల్లిదండ్రులకు, వృద్ధులకు ఏ అవసరం వచ్చినా 14567కు కాల్ చేసి సహాయం పొందవచ్చని తెలిపారు. సబ్ కలెక్టర్ వి.అభిషేక్, డి.ఆర్ఓ బి.దయానిధి, జాతీయవృద్ధుల దివ్యంగులు-వయోవృద్ధుల శాఖ సిబ్బంది కే.అప్పల నాయుడు, వృద్ధుల హెల్ప్ లైన్ 14567, ఎఫ్ఆర్ఓ కే.ప్రసాద్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్‌లపై విచారణ

**మాడుగుల నవంబర్ 18 ప్రభాతవార్త**



మాడుగుల మండలంలో పంపిణీ జరుగుతున్న వికలాంగుల పెన్షన్‌లపై అధికారులకు అందిన ఫిర్యాదు మేరకు శుక్రవారం నుంచి మాడుగుల మండల పరిషత్ కార్యాలయంలో విచారణ ప్రారంభమైంది. మండలంలో సుమారు 1300 వికలాంగుల పెన్షన్లు పంపిణీ చేస్తున్నారు. అయితే వాటిపై అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం స్పందించింది. దీంతో ఒక మాడుగుల మండలం కాకుండా రాష్ట్రంలో వికలాంగుల పెన్షన్ల పంపిణీపై విచారణ జరపాలని ప్రభుత్వ ఆదేశించినట్టు తెలిసింది. దీంతో ఎండిఓ పిఎస్ఎల్వీ మీనా కుమారి ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది వికలాంగుల సదరం సర్టిఫికెట్లు ఆధార్ రేషన్ కార్డులు పరిశీలించి ప్రభుత్వానికి నివేదించనున్నారు.

# భార్యతో గొడవ భర్త ఆత్మహత్య

**మాడుగుల నవంబర్ 18ప్రభాతవార్త**



అనారోగ్య సమస్యలతో పాటు భార్యతో ఉన్న గొడవలు మూలంగా భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం మాడుగుల మండలంలో చోటుచేసుకుంది ఈ మేరకు శుక్రవారం రాత్రి ఎస్ఐపి దామోదర్ నాయుడు అందించిన వివరాలు ప్రకారం మాడుగుల మండలం వండర్లపాలెం గ్రామానికి చెందిన సకల గోవిందరాజులు కుమారుడు సకల జానకిరామ(38) ఆర్థిక పరిస్థితులు బాగోలేనందున తనకి తన భార్యకి మధ్య ఉన్న గొడవలు కారణంగా తన భార్య పుట్టింటికి వెళ్ళిపోవడంతో దాన్ని భరించలేక శుక్రవారం ఉదయం సుమారు 7 గంటలకి మృతుడు తన ఇంటి దగ్గరలో ఉన్న షెడ్లో ఉరివేసుకొని మృతి చెందినట్లు తెలిపారు. మేరకు అందిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి మృతదేహానికి శవపంచనామ నిర్వహించి రేపు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

శ్రీకాకుళం విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
శనివారం, 19 నవంబర్ 2022

# స్వచ్ఛత కార్యక్రమంపై అవగాహన



**కురుపాం, నవంబర్ 18 ప్రభాతవార్త :** జన జాతీయ గౌరవ దినోత్స వాల్లో సందర్భంగా కురుపాం గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వచ్ఛతా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు సహాయ గిరిజన సంక్షేమాధికారి చంద్రబాబు అవగాహన కలిగించారు. తదనంతరం ఇటీవల జిల్లాస్థాయి పోటీలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులను అభినందించారు. వంద మీటర్ల పరుగులో బిడ్డిక సురేష్ రెండో స్థానం, 200 మీటర్ల పరుగులో బిడ్డిక శేఖర్ 1500 మీటర్ల పరుగులో పువ్వల జయసింహ, హైజంప్‌లో పువ్వల ప్రేమకుమార్ రెండోస్థానంలో, పాటల పోటీలలో గ్రూప్‌సాంగ్ విభాగంలోనూ, సోలో విభాగంలోనూ రెండవస్థానం పొందిన మూటక ఆకాష్, నిమ్మల ప్రభాష్ చరణ్ తేజలను సహాయ గిరిజన సంక్షేమ అధికారి, చంద్రబాబు ప్రదానోపాధ్యాయులు జి.రామ గోవిందలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి పోటీలకు క్రీడాకారులు ఎంపిక




**శృంగవరపుకోట, నవంబర్ 18 ప్రభాతవార్త :** మండలంలోని భావానీ నగర్ గ్రామం లోని డివిఎల్ స్కూల్‌కు సంబంధించి ముగ్గురు క్రీడాకారులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారని డీవీఎల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్, పి.డి ముత్యాలునాయుడు తెలిపారు. కొత్తవలస మండలంలో జిందాల్ భారతీయ పబ్లిక్ స్కూల్లో నిర్వహించిన ఎస్.కోట నియోజకవర్గ ఎస్జిఎఫ్ సెలక్షన్లో అండర్ 14 ఖోఖో పోటీలలో ఐ.నిఖిత, అండర్ -17 త్రోబాల్‌లో రాజేశ్వరి, అండర్ -14 త్రోబాల్‌లో దీక్షితలు ఎంపికయ్యారన్నారు. అలాగే ధర్మవరం ప్రభుత్వం జిల్లాపరిషత్ హైస్కూల్ నుంచి వివిధ క్రీడ అంశాలలో తొమ్మిది మంది క్రీడాకారులు ఎంపికయ్యారని హైస్కూల్ పిడి పి.శ్రీరాములు తెలిపారు. జిల్లాస్థాయికి ఎంపికైన క్రీడాకారులకు ఈ సందర్భంగా డివీఎల్ స్కూల్ అధినేత డాక్టర్ పి.వరలక్ష్మి, ప్రిన్సిపాల్ రమేష్, పి.డి ముత్యాలనాయుడు, పలువురు ఉపాధ్యా యులు, దర్మవరం హైస్కూల్ హెచ్.ఎం బి.లక్ష్మి, పి.డి శ్రీరాములు, పలువురు ఉపాధ్యాయులు తదితరులు అభినందలు తెలిపారు.

# చెకుముకి పోటీల్లో విద్యార్థులు ప్రతిభ



**బాడంగి, నవంబర్ 18 ప్రభాతవార్త :** బాడంగి జిల్లాపరిషత్ పాఠశాల విద్యార్థులు చెకుముకి మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ చూపి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారని జడ్పీఉన్నత పాఠశాల హెచ్.ఎం.త్రినాథరావు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సన్స్ పోటీ పరీక్షలు నిర్వహించడం వలన పిల్లల్లో సైన్స్ విజ్ఞాన అభివృద్ధికి మూఢచారాలను పారద్రోలటానికి విద్య, ఆరోగ్యం, అభిశృద్ధి అంశాల సమగ్ర విశ్లేషణ కోసం ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. మండలలో అన్ని పాఠశాలల నుంచి విద్యార్థులు చెకుముకి పరీక్షకు పోటీ పడగా జడ్పీహెచ్ బాడంగి ప్రథమ పాల్లేరు జడ్పీ ఉన్నత పాఠశాలకు ద్వాతీయ గొల్లాది జడ్పీ పాఠశాలకు తృతీయ స్థానాలు సాధించారు. వీరికి బహుమతులు ప్రదానం చేసి అభినదించారు. ప్రథమ స్థానం పొందిన బాడంగి పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి పరీక్షకు హాజరు కానున్నారు. ఈ కార్యక్రమంలో రేజేరు, పాల్తేరు, వాడాడ, గొల్లాది, బాడంగి పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు మండల కన్వీనర్ కె.ఈశ్వరరావు, సత్యనారాయణ హాజరయ్యారు.

# ఆ భూమిపై ఎటువంటి లావాదేవీలు నిషేధం




**బొబ్బిలి, నవంబర్ 18 ప్రభాతవార్త :** బొబ్బిలి పట్టణ పరిధిలోనఇ లక్ష్మీ జ్యూట్ మిల్లు భూములలో 31 సెంట్లు భూమిపై ఎటువంటి ఆర్థిక లావాదేవీలు జరపకూడదని తహశీల్దార్ హెచ్చరిక జారీ చేశారు. శుక్రవారం లక్ష్మీజ్యూట్‌మిల్లు మూత వేసి అనంతరం అమ్మకాలు జరిపారు. దాని మధ్యలో సుమారు 32సెంట్లు భూమి ప్రభుత్వ భూమి ఉందని బొబ్బిలి మండలంలో మల్లంపేట గ్రామంలో సర్వేనెంబర్ 68/1 గల 32 సెంట్లు భూమిపై బొబ్బిలి రెవెన్యూ పరిధిలో ఉంది. దీనిపై అమ్మకాలు కొనుగోలు జరుపుటకు ఎవరికి అనుమతిలేదని తహ శీల్దార్ రాజారావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కల్యాణ్ చక్రవర్తి, విఆర్ఒ శ్రీనివాసరావు హెచ్చరిక బోర్డులు జారీ చేశారు.

# గ్రంథాలయాలు సరస్వతీ నిలయాలు



**భోగాపురం, నవంబర్ 18 ప్రభాతవార్త :** భోగాపురం యువతకు విజ్ఞానం వైపు మళ్లించే గ్రంథాలయాలు సరస్వతీ నిలయాలని, వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని లైబ్రరీయన్ వై.మహేష్ అన్నారు. గ్రంథాలయ వార్షికోత్స వాల్లో భాగంగా శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో హెచ్ఎం వైదా శ్రీరామ్ ఆధ్వర్యంలో లైబ్రేరియన్ మహేష్ విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గ్రంథాలయ వారోత్సవ ముగింపు రోజున బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందని లైబ్రేరియన్ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు పరిశీలన



**బలిజిపేట, నవంబర్ 18 ప్రభాతవార్త :** ధాన్యం కొనుగోలు కేంద్రాలు జిల్లా జాయింట్ కలెక్టర్ ఓఆనంద్, ఎఓ శ్రావణ్ కుమారు పరిశీలించారు. మండలంలో మిర్తివలస, తుమరాడ,గ్రామాలలో పరిశీలించారు. గోనె సంచులు నిల్వలు, ధాన్యం మార్చిరైజర్ యంత్రాలు పరిశీలించారు. పనితీరును గమనించారు.ఎంతపంట వేసారు. ఎంత దిగుబడి వస్తుంది. ఎప్పుడు నూర్పేలు చేస్తారు అని రైతులను అడిగి తెలుసు కొన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో టెక్నికల్ అసిస్టెంట్ల్ వాలంటరీను రూట్ఆఫీసర్ల్ తప్పని సరిగా అంకిత భావంతో పనిచేసి నాడు పూర్తిస్థాయిలో రైతులకు న్యాయం చేయగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో తాహాశీల్దార్, ఎంపిడిఓ, సిఎస్‌డిటి, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీలకు సకల సౌకర్యాలు



**గరివిడి, నవంబర్ 18 ప్రభాతవార్త :** జగనన్న కాలనీలకు విద్యుత్ వెలుగులతో పాటు, సఖల సౌకర్యాలు కల్పన వైకాపా సర్కార్‌తోనే సాధ్యమని ఎఎంసి మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు అన్నారు. వెదుళ్లవలస జగనన్న కాలనీలో శుక్రవారం విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ప్రారంభించిన ఆయన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పేద ప్రజల బతుకుల్లో వెలుగు నింపుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆదుకున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంకి అండదండలు అందివ్వాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి కొణిశి కృష్ణంనాయుడు, లెంక శ్రీరాములునాయుడు, తమ్మినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# విస్తరణ పనులకు సహకరించాలి



**గజపతినగరం, నవంబర్ 18 ప్రభాతవార్త :** గజపతినగరం పట్టణ పరిధిలోని జాతీయ రహదారిపై శనివారం చేపట్టనున్న విస్తరణ పనులకు వర్తకులు, దుకాణాల యజమానులు సహకరించాలని బొబ్బిలి డిఎస్పీ బి.మోహనరావు శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో రహదారికి ఇరువైపులా దుకాణాలు కలిగిన వ్యాపారులు, బిల్డింగ్ యజమాను లతో డిఎస్పీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంపావతి వంతెన నుంచి విద్యుత్ సబ్‌స్టేషన్ వరకు జరగనున్న ఈ విస్తరణ పనులకు మీవంతు సహకారం అవసరమన్నారు. హైవే అథారిటీ ముందుగా మార్క్ చేసిన కొలతలు ప్రకారమే విస్తరణ పనులు జరుగుతాయన్నారు. దీనిపై వ్యాపారులు, యజమానులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. శనివారం రెవెన్యూ, పోలీస్ ఎన్.హెచ్, పంచాయతీరాజ్ అధికారులు సమక్షంలోనే ఎటువంటి అనుమానాలకు తావులేకుండా విస్తరణ పనులు యుద్ధ ప్రాతిపకదన జరుగుతాయన్నారు. ఎవరికి ఎటువంటి సందేహాలు ఉనన వ్యక్తం చేయవచ్చన న్నారు. ఈ కార్యక్రమంలో సిఐ లెంక అప్పలనాయుడు, ఎస్.ఐ సి.హెచ్.గంగరాజు, వర్తక సంఘం అద్యక్షులు కె.సాంబమూర్తి,వ్యాపారులు పాల్గొన్నారు.

# ఎవరి స్థలాల్లో వారు ఇళ్ల నిర్మాణం చేయాలి



**పార్వతీపురం, నవంబర్ 18 ప్రభాతవార్త :** జిల్లాలో గృహ నిర్మాణ కాలనీల నిర్మాణాలలో బెదిరింపులు, దౌర్జన్యాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ అన్నారు. ఒకరికి మంజూరు చేసిన స్థలంలో ఇతరులు అక్రమంఆ నిర్మాణాలు చేపడితే అటువంటి విషయాలను బెదిరింపులు, దౌర్జన్యాలను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు రక్షణ కల్పించే బాధ్యత ప్రభుత్వంపై ఉదని ఆయన పేర్కొన్నారు. బెదిరింపులు, దౌర్జన్యాలకు పాల్పడి వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఒకరికి కేటాయించిన ఇంటి స్థలంలో మరొకరు ఇల్లు నిర్మించుకోవడం వంటి సంఘటనలపై వస్తున్న పలు కథనాలపై జిల్లా కలెక్టర్ స్పందించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ జిల్లాలో గృహ లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు, నిబంధనలు అనుగుణంగా పట్టాలను జారీ చేయడం జరిగిందన్నారు. సంబందిత లబ్దిదారులు వారికి మంజూరు చేసిన స్థలాల్లో నిర్మాణాలు చేపట్టాలని ఆయన కోరారు. ఒకరి స్థలంలో ఇంకోకరు ఇల్లు నిర్మానం చేపట్టడం నిబంధనలకు విరుద్దమని అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# కేసలి లిఫ్ట్ ఇరిగేషన్‌కు మోక్షమెప్పుడో!



**పాచిపెంట, నవంబర్ 18 ప్రభాతవార్త :** మండలంలో వేగవతి నదిని అనుసరించి మంజూరు చేసిన కేసలి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పనులు నిలిచిపోవడంతో రైతులు లిఫ్ట్ఇరిగేషన్ మోక్షమోప్పుడని ఎదురు చూస్తున్నారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ గత ఐదు సంవత్సరాలు క్రితం మంజూరు చేశారు. లిఫ్ట్ఇరిగేషన్ పనులు వేగావతి నదిలో లక్షల రూపాయలు వ్యయంతో దాని నిర్మాణం దానిని నిర్మించి పైపులైను ద్వారా సాగునీరు అందించడానికి సిద్ధం చేసి మద్యస్థంలో నిలిపి వేశారు.

విద్యుత్ మోటార్లు బిగించేందుకు విద్యుత్ స్తంభాలు విద్యుత్ లైన్లో నిర్మించినప్పటికీ చివరికి 30 శాతం పనులు చేయకపోవడం లిఫ్ట్ ఇరిపేషన్ కింద ఆయకట్టు దారులకు సాగునీరు కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం ఏ దృక్పథంలో లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేసిందో దానికి విరుద్దంగా పనులు మద్యలో నిలిచిపోవడం వలన ప్రభుత్వ ఆశయాలకి తూట్లు పడుతున్నాయి. దేశం పార్టీ హయాంలో లిఫ్ట్ ఇరిగేషన్ పథకం మంజూరైంది. అధికారులు కాంట్రాక్టర్ పట్టించుకోకపోవడంతో ఎక్కడ పనులు అక్కడ నిలిచిపోయాయని పలువురు రైతులు పనులు పూర్తయికి కోటికిపెంట, కేసలి పంచాయతీల్లో గల 200 ఎకరాలకు సాగునీరందుతుందని పలు రైతులు కోరుతున్నారు. పనులు మధ్యలో నిలిచిపోవడం వలన లక్షలాది రూపాయలు ఏమయ్యాయో, ప్రజలు సొమ్ము దుర్వినియోగం అవుతుందని పలువురు అంటున్నారు.

# పిఎంఎంఎస్‌వై ద్వారా యువతకు ఉపాధి

## – మత్స్యపరిశ్రమ వృద్ధికి కృషి చేయాలి – జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి



**విజయనగరం (ప్రభాత వార్త) :** ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా జిల్లాలో మత్స్యపరిశ్రమను అభివృద్ధి చేసి యువతకు ఉపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆదేశించారు. ఈ పథకం ద్వారా జిల్లాలో మత్స్య పరిశ్రమ వృద్ధి చేయడానికి అవసరమైన ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. పిఎంఎంఎస్‌వై పథకం అమలుపై కలెక్టర్ తన ఛాంబర్‌లో వివిధ శాఖల అధికారులతో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సూర్యకుమారి మాట్లాడుతూ మత్స్యకారుల సామాజిక, ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చేందుకు పిఎంఎంఎస్‌వై పథకాన్ని అమలు చేయడం జరుగుతోందన్నారు. 2020-21, 2021-22 సంవత్స రాలకు సంబంధించి పిఎంఎంఎస్‌వై పథకానికి జిల్లాలో మొత్తం 219 మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. సాధారణ అభ్యర్థులకు 40 శాతం, మహిళలు, ఎస్‌సి, ఎస్టీ మత్స్యకారులకు 60 శాతం సబ్సిడీని ఇవ్వడం జరుగుతుందన్నారు. 2020-21 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.10.89 కోట్ల విలువైన ప్రాజెక్టులు, 2021-22 సంవత్స రానికి సంబంధించి రూ.15.01 కోట్ల విలువైన ప్రాజెక్టులకు అనుమతి మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. బయోఫ్లాగ్ విధానంలో చేపల పెంపకం, చేప పిల్లల నిల్వ కేంద్రాలు, సముద్రాలు, నదుల్లో కేజ్ యూనిట్ల ద్వారా చేపల సాగు, ఐస్ బాక్సులతో మోటార్ సైకిళ్ల పంపిణీ, లైవ్ ఫిష్ విక్రయకేంద్రాలు, ఫిష్ కియోస్కులు, చేపల బజార్ల ఏర్పాటు, చేపల విక్రయ వాహనాలు, మూడు చక్రాల వాహనాలు, చేపల పడవలు, పడవలకు జాడ తెలుసుకొనేందుకు అవసరమైన పరికరాల ఏర్పాటు, వివిధ రకాల చేపల విక్రయ కేంద్రాల ఏర్పాటుకు ఈ పథకం క్రింద ప్రతిపాదనలు వచ్చినట్లు వివరించారు. ఇప్పటికే విజయవంతంగా నడుస్తున్న యూనిట్లను చూపించి, ఔత్సాహికులకు స్ఫూర్తి కలిగించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో మత్స్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్.నిర్మలాకుమారి, జెడ్పి సిఇఓ డాక్టర్ ఎం.అశోక్ కుమార్, డిఆర్‌డిఎ పిడి ఎ.కలఆయణ చక్రవర్తి, జిల్లా వ్యవసాయాధికారి తారకరామరావు, జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి డాక్టర్ వై.వి.రమణ, ఎల్‌డిఎం శ్రీనివాసరావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



**గరుగుబిల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త :** సైబర్ నేరాలపై బ్యాంకు ఖాతాదారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గరుగుబిల్లి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు మేనేజర్ వి.వి.ఆర్.రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో శుక్రవారం రిజర్వ్‌బ్యాంకు ఆదేశాలు మేరకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. మాట్లాడుతూ బ్యాంకు పరిధిలోని పలు గ్రామాల్లో ఇప్పటికే అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. అపరిచిత వ్యక్తులు ఎవరైనా ఫోన్ చేసి బ్యాంకు ఖాతా వివరాలు అదేవిధంగా ఎటిఎం పిన్ తదితర వాటి వివరాలు అడిగితే ఖాతాదారులు చెప్పకుండా ఉండాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తుల ఫోన్‌కాల్స్‌కు స్పందించవద్దని మేనేజర్ వి.వి.ఆర్.రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ఏ.పి గ్రామీణ వికాస్ బ్యాంకు ఫీల్డ్ అసిస్టెంట్ జొన్నాడ శంకర్ శ్రీను మాట్లాడుతూ లోన్‌యాప్‌లతో అనర్థాలపై ప్రజలకు వివరించారు. ఈ సమావేశంలో గ్రామైక్య సంఘం అద్యక్షురాలు గొట్టాపు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# మేయర్ అంటే అంత చులకనా!!

## – ఆమె మాటకు విలువలేదు – ఆదేశాలకు దిక్కులేదు




ఫైల్ ఫోటోలు

**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 18 ప్రభాతవార్త :** విజయనగరం నగరపాలక సంస్థ మేయర్ వెంపడాపు విజయలక్ష్మి నగరానికి ప్రథమ పౌరురాలు. ప్రోటోకాల్ ప్రకారం ఆమెకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. కానీ విజయనగరం నగరపాలక సంస్థలో ఆవిధంగా జరగడం లేదు. ఆమె మాటను అధికారులు పరిగణలోకి తీసుకోవడం లేదు. ఆమె మాటకు విలువ లేకుండా పోతోంది. ఆమె ఆదేశాలను ఏ అధికారి ఖాతరు చేయడం లేదు. 'పేరుకే మేయర్ ఆమెకు దక్కే గౌరవం సున్నా' అనడానికి ఇదొక చక్కని ఉదాహరణ. సెప్టెంబర్ 19వ తేదీన నగరపాలక సంస్థ కార్యాలయంతో పాటు కార్యాలయ ఆవరణను మేయర్ విజయలక్ష్మి తనిఖీ చేశారు. కార్యాలయం పైభాగంలో వాటరుట్యాంకు పైపులీకు అవుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. పైపులీకు ద్వారా వచ్చే నీటితో భవనం తడిసిపోతున్న విషయాన్ని గమనించి వెంటనే మరమ్మతులు చేయాలని ఏఈ వెంకటేశ్వరరావును ఆదేశించారు. ఇంతవరకు ఆయన కనీసం పట్టించుకోలేదు. పైపులీకు ద్వారా వచ్చే నీటితో కార్యాలయ ఆవరణ నాచుపట్టి అధ్వాన్నంగా తయారైంది. దీనిని బాగుచేయాలని ఏఈని ఆదేశించగా ఆయన కనీసం ఖాతరు చేయకపోవడం దారుణమని పలువురు అంటున్నారు. అలాగే రెవెన్యూ విభాగం గది చాలడం లేదని రెవెన్యూ ఉద్యోగులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఇ.ఇ శ్రీనివాసరావును మేయర్ ఆదేశించారు. ఇంతవరకు దీని గురించి ఆయన కూడా కనీసం పట్టించుకోలేదు. దీనిని బట్టి నగరపాలక సంస్థలో మేయర్‌కు దక్కే గౌరవాన్ని, ప్రోటోకాల్‌ను అవగాహన చేసుకోవచ్చునని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. నగరపాలకసంస్థ రాజకీయాలు, వ్యవహారాలు ఒక నాయకుని చేతిలో బందీ కావడంతో మేయర్ మాటకు విలువలేకుండా పోయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు కూడా ఆమెను చులకనగా చూస్తున్నారని ఆరోపణలు కూడా వస్తున్నాయి.

# గ్రామాల్లో పారదర్శకంగా సోషల్ ఆడిట్ నిర్వహించాలి



**బొండపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త :** బొండపల్లి గ్రామాల్లో పక్కాగా ఉపాధి నిధులతో చేపట్టిన పనులకు సంబందించి సోషల్ ఆడిట్‌ను పారదర్శకంగా నిర్వహించి నివేదికలను పక్కాగా ప్రజావేదిక దృష్టికి తీసుకు రావాలని ఎంపిపి చల్ల చలంనాయుడు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం సోషల్ ఆడిట్ కన్వెర్జన్సీ సమావేశం సోషల్ ఆడిట్ డిఆర్‌పిలు ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులతో నిర్వహించారు. ఈ సందర్భంగా 2020-2021, 2021-22 ఆర్థిక సంవత్సరాల్లో గ్రామాల్లో చేపట్టిన పనులకు సంబందించి ఆడిట్ నిర్వహించనున్నందున అందుకు సంబంధిత క్షేత్రస్థాయిలో జరిగిన పనులతో పాటు చెల్లింపులను పక్కాగా పరిశీలించి ఎవరికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పరిశీలన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రణాళిక విభాగం ఎడిఎ మహాలక్ష్మి, ఎ.ఎస్.ఒ రాజేశ్వరి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, **Killamsetty Srinivasa Rao,** S/o late Ganapathi Rao, aged 52 years Residing at Flat No: G-2, Balaji Residency, Nehru Road, Near II-Town Police Station, Srikakulam - 532001, Andhra Pradesh. I have changed my name from **KILLAMSETTI SRINIVASA RAO** to **KILLAMSETTY SRINIVASA RAO.** Henceforth I known as **KILLAMSETTY SRINIVASA RAO.**

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

**బ్యాంక్ ఆఫ్ బరోడా**

ROSARB శాఖ, రీజనల్ ఆఫీస్, 10-1-44/10, & 11, పీజె ప్లాజా, 4వ అంతస్తు, వి.ఐ.పి రోడ్డు, టైకూన్ హోటల్ ఎదురుగా, విశాఖపట్నం-530003.

BOB/RINVIZ/ROVIS/558806621/RECY తేది.31.10.2022

**అమ్మకపు ప్రకటన (30 రోజుల నోటీసు)**

1) **శ్రీ నరమామిడి వెంకట పార్వతి నంద కిషోర్, తండ్రి. నరమామిడి అర్లయ్య,** ఫ్లాట్ నెం.101, క్రింది అంతస్తు, శ్రీ నిలయం, ప్లాట్ నెం.34, సర్వే నెం.223, ప్రశాంత్ నగర్ లే-అవుట్, పెదతడివాడ గ్రామం & పంచాయితీ, డెంకాడ మండలం, విజయనగరం-535002.

2) **శ్రీ నరమామిడి ప్రభునందన్, తండ్రి. నరమామిడి వెంకట పార్వతి నంద కిషోర్,** ఫ్లాట్ నెం.303, బృందావనం అపార్ట్‌మెంట్స్, గుంటూరువారి వీధి, కొత్తపేట, విజయనగరం-535002.

**అయ్యా !**

**విషయం : సర్ఫేసి యాక్టు 2002 నందు చెప్పబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) ప్రకారం జారీచేసిన 30 రోజుల నోటీసు**

**బ్యాంక్ ఆఫ్ బరోడా, రింగ్ రోడ్డు బ్రాంచి, విజయనగరం** వారి తరుపున అధీకృత అధికారి బ్యాంక్ ఆఫ్ బరోడా, దిగువ తెలిపిన తేదీలలో మిమ్ములను కోరుతూ ఈ క్రింది లోను ఖాతాలకు చెందిన బకాయి మొత్తాలను అనగా పైన తెలిపిన ఋణగ్రహీత **శ్రీ నరమామిడి వెంకట పార్వతి నంద కిషోర్ (ఋణగ్రహీత) & శ్రీ నరమామిడి ప్రభునందన్ (సహ-ఋణగ్రహీత)** చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.14,50,162/- (అక్షరాల పద్నాలుగు లక్షల యాభై వేల నూట అరవై రెండు రూపాయలు మాత్రమే) + తేది.01.12.2019** నుండి వర్తించని వడ్డీ + ఇతర ఛార్జీలు ఏమైనా ఉన్నచో మరియు **తేది.11.12.2019** న **డిమాండ్ నోటీసు** జారీచేయడమైనది.

తదుపరి తమకు చెల్లించవలసిన బకాయిలు కొరకు సదరు యాక్టులోని సెక్షన్ 13(4) ప్రకారం స్వాధీనత నోటీసు నందు వివరముగా చెప్పబడిన సెక్యూర్డ్ ఆస్తిని **తేది.18.03.2020 న లాంఛనాత్మకంగా స్వాధీనం** చేసికొన్నారు మరియు ప్రత్యేక తేదీలలో సర్ఫేసి యాక్టు ప్రకారం **స్వాధీనత ప్రకటనను ఆంధ్రప్రభ (తెలుగు) & ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) లలో తేది.21.03.2020** న ప్రచురించినారు.

అందుచే సదరు యాక్టు నిబంధనల ప్రకారం 30 రోజుల నోటీసును, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూలు 8(6) ప్రకారం అమ్మకంనకు ముందస్తు నోటీసును దిగువ తెలిపిన తేదీలలో చెల్లించవలసిన బకాయి మొత్తంను చెల్లించవలసినదిగా కోరుతూ జారీచేయుచున్నాము.

ఇందుమూలముగా మీ అందరికి ఆఖరిసారిగా దిగువ తెలిపి బకాయి సొమ్ము మొత్తం **రూ.14,50,162/- (అక్షరాల పద్నాలుగు లక్షల యాభై వేల నూట అరవై రెండు రూపాయలు మాత్రమే) + తేది.01.12.2019** నుండి వర్తించని వడ్డీ మరియు ఇతర ఖర్చులు ఏవైనా ఉంటే ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించుటకు మరియు ఆస్తిని బ్యాంకు నుండి విడిపించుకొనుటకు అవకాశము ఇచ్చినాము అట్లు చేయుటలో విఫలమైనచో దిగువ ఏదైనా పద్ధతిలో ఆస్తి అమ్మకం చేయబడును. (వివరములు దిగువ చెప్పబడినవి)

**స్థిరాస్తి వివరములు**

విజయనగరం జిల్లా, విజయనగరం రిజిస్ట్రేషన్, భోగాపురం ఎస్.ఆర్.ఓ, డెంకాడ మండలం, పెదతడివాడ గ్రామం & పంచాయితీ యొక్క సర్వే నెం.223 లోని ప్రశాంత్ నగర్ లే-అవుట్ (ఎల్.పి.నెం.94/2015) నందు ప్లాట్ నెం.34 లోని 364 చ॥గ॥లు విస్తీర్ణంలోని అవిభాజ్యమైన వాటాతో గల 45.50 చ॥గ॥లు విస్తీర్ణం నందు ఖాళీ ఇంటి స్థలంతో పాటు 1000 చ॥అ॥లులోని (అన్ని కామన్ ఏరియాలు) మరియు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల **శ్రీ నిలయం** అను పేరుతో ఉన్న క్రింది అంతస్తులోని ఫ్లాట్ నెం.101 తో గల నివాసయోగ్యమైన యూనిట్ సమాన నిష్పత్తిలో తనఖా ఉంచబడినది. **హద్దులు : తూర్పు** : 40 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర** : ప్లాట్ నెం.33, **ఉత్తరం** : 40 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం** : ప్లాట్ నెం.35. **కొలతలు : తూర్పు వైపున** : 52 అ॥లు లేదా 15.84 మీ॥లు, **పడమర వైపున** : 52 అ॥లు లేదా 15.84 మీ॥లు, **ఉత్తరం వైపున** : 63 అ॥లు లేదా 19.20 మీ॥లు, **దక్షిణం వైపున** : 63 అ॥లు లేదా 19.20 మీ॥లు. **శ్రీ నిలయం అను పేరుతో గల భవనంలోని క్రింది అంతస్తు నందు ఫ్లాట్ నెం.101 యొక్క హద్దులు : తూర్పు** : మెట్లు, కామన్ కారిడార్ & లిఫ్ట్, **దక్షిణం** : ఓపెన్ టు స్కై, **పడమర** : ఓపెన్ టు స్కై, **ఉత్తరం** : ఓపెన్ టు స్కై.

సర్ఫేసి చట్టం నందు నిబంధనల ప్రకారం ఈ దిగువ చెప్పిన ఏదేని పద్ధతుల ద్వారా ఆస్తి అమ్మకం చేయబడును.

(ఎ) ఇదేవిధమైన ఆస్తితో వ్యవహరించు వారు లేదా ఆస్తిని కొనుగోలు చేయుటయందు ఆసక్తిగల వారి నుండి కొటేషన్‌లు ఆహ్వానించుట; లేదా

(బి) ప్రజలనుండి టెండర్లు ఆహ్వానించుట; లేదా

(సి) ఇ-పద్ధతితో సహా బహిరంగ వేలం నిర్వహించుట; లేదా

(డి) ప్రైవేట్ ట్రీటి

సదరు యాక్టు / లేదా ఏదైనా అమలులో ఉన్న చట్టం ప్రకారం బ్యాంకు వారికి గల హక్కులకు భంగం లేకుండా ఎటువంటి పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీచేయబడినది.

తేది : **18.11.2022**
ప్రదేశం : **విశాఖపట్నం**

**సం/-చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి**
**బ్యాంక్ ఆఫ్ బరోడా**

# నయన్‌కు విఘ్నేష్ బర్త్‌డే విషెస్



లేడీ సూపర్‌స్టార్ నయనతార తన పుట్టినరోజు వేడుకను శుక్రవారం జరుపుకున్నారు.. ఆమె నటుడు, దర్శకుడు , నిర్మాత విఘ్నేష్‌ను వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే..కాగా పుట్టినరోజు సందర్భంగా ఆమెకు పలువురు ప్రముఖులు శుభకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా విఘ్నేష్ తన అధికారిక ఇన్‌స్టా ప్రొఫైల్‌ను తీసుకుని తన భార్యకు హృదయపూర్వక గమనికను అందించారు. 'నయన్‌తో ఇది 9వ పుట్టినరోజు. మీరు ప్రతి పుట్టినరోజు ప్రత్యేకంగా, గుర్తుండిపోయేలా విభిన్నంగా ఉంటారు. అయితే ఇది అందరికంటే ప్రత్యేకమైంది.. ఎందుకంటే మేం భార్యభర్తలుగా కలిసి జీవితాన్ని ప్రారంభించాము.. అందంగా ఆశీర్వదించబడిన ఇద్దరు పల్లిల తండ్రి, తల్లి అంటూ చెప్పుకొచ్చారు.. అతన, ఆమె మాతృత్వం, నవజాత శిశువుల గురించి ప్రస్తావించారు. ఈ పోస్ట్ నెటిజన్లనుంచి మంచి స్పందన రాబట్టుకుంది.. అంతేకాదు ఆమె పుట్టినరోజు సందర్భంగా అందమైన ఫొటోలను అభిమాను లతో, ఫాలోవర్స్‌తో పంచుకున్నారు. ఇవి ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్‌గామారాయి..

# పిసి సంచలన వ్యాఖ్యలు...



బాలీవుడ్‌లో ఎన్నో సాహస పాత్రలు చేసి దేశవ్యాప్తంగా గుర్తింపుతెచ్చుకున్న స్టార్‌హీరోయిన్ ప్రియాంక చోప్రా.. అంతటి పాపులారిటీ దక్కించుకున్నారామె..నటనతో పాటు డ్యాన్స్‌తో కూడ తనను తాను నిరూపించుకుందామె. ఆ తర్వాత అంతర్జాతీయ స్థాయి నటిగా మారారు. హిందీతోపాటు హాలీవుడ్ సినిమాల్లో, ఇంగ్లీషు ఇతర అంతర్జాతీయ భాష చిత్రాలు, సిరీస్‌ల్లో కూడ ఆమె నటిస్తోంది. తాజాగా చేసిన సిటాడెల్ ప్రమోషన్స్ కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె పలు ఆసక్తికరమైన విషయాలు వెల్లడించారు. ప్రపంచ వ్యాప్తంగా పేరొందిన వ్యక్తులతో నటించటం ఎలా అన్పిస్తోంది అన్న ప్రశ్నకు స్పందిస్తూ.. ది బెస్ట్ నటీనటులతో కలిసి నటించటం వల్ల నా నటనలో కూడ పరిణితి సాధించానని, అద్భుతమైన నటిగా తాను ఎదిగాను అని భావిస్తున్నట్టు తెలిపిందామె.. ఇండస్ట్రీకి చెందిన నటీనటులు విషయమై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారామె.. నటీనటులు ఎవరో రాసిన ఇచ్చిన స్క్రిప్టులో నటిస్తున్నారు.. గాయనీ గాయకులు పాడిన పాటలకు నటీనటులు లిప్ సింక్ చేస్తున్నారు. కొరియోగ్రాఫర్ చెప్పిన స్టెప్పులను వేస్తారు.. సినిమా దర్శకుడు, ఇతర టెక్నీషియన్ల ప్రయత్నంకు నటీనటులు ప్రాణం పోస్తారు..అంటూ పిసి పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలను కొందరు సోషల్‌మీడియాలో కొందరు ఈ వ్యాఖ్యలను బాలీవుడ్ నటీనటులకు అన్వయించి కొందరు పిసి ని విమర్శిస్తూ ఉంటే ,మరికొందరు ఆమె మాటలు మొత్తం నటీనటులను అవమానించే విధంగా ఉన్నాయని అంటూ విమర్శలు చేస్తున్నారు.

# సాహసవీరుని జీవిత కథలో..



బాలీవుడ్‌స్టార్ హీరో అక్షయ్‌కుమార్ ... కమర్షియల్ చిత్రాలతోపాటు వినూత్న ప్రయోగాలకు ఆయన ముందుంటారనే విషయం తెలిసిందే. ఎలాంటి జానర్ చిత్రాలైనా అజయ్ సరితూగుతాడని పలు మార్లు నిరూపించుకున్నారాయన.. ఎలాంటి పాత్రలోనైనా ఆయన రాణించగలడని గతంలో ఆయన చేసిన చిత్రాలే నిరూపించాయి.. కేవలం తెరపై హీరో, విలన్ అనే భావన లేకుండా ముందడుగు వేయటం ఆయనకు మాత్రమే చెల్లింది. .పాత్ర నచ్చితే చాలు ఎస్ అనే మాట మినహా నో అని ఏనాడు చెప్పలేదాయన.. తాజాగా బయోపిక్ అనే న్యూజానర్‌లో కూడ ఆయన ఎంట్రీ ఇచ్చారు. వెండితెరపై రాజసం ఉట్టిపడే పాత్రల కోసం ఆయన కూడ ఎంతో ఆసక్తిగా ఉన్నారని తెలుస్తోంది.ఇటీవలే హిస్టారికల్ డ్రామా సామ్రాట్ పృధ్వీరాజ్‌గా ప్రేక్షకులను కన్పించారు. భారీ అంచనాల మధ్య విడుదలైన సినిమా అది.. అయితే అంతగా ఆదరణ పొందలేకపోయిందా సినిమా.. దీంతో మరాఠా యోధుడి కథనే టార్గెట్ చేసి బరిలోకి దిగుతున్నారు.. చత్రపతి శివాజీ కతలో నటించటానికి రెడీ అవుతున్నారు. కాగా ఆయనకు ఇది తొలి మరాఠి అరంగేట్ర చిత్రం కానుంది.. ఈసినిమా ఇతర భాషల్లో కూడ విడుదల కానుంది.. ఈ ప్రాజెక్టు తనపై ఉంచి బృహత్తర బాద్యత అని, ఇది తనకు డ్రీమ్ రోల్ అని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తాజాగా అక్షయ్ మరో బయోపిక్‌కు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు.. ఓ గొప్ప సాహసవీరుడు నిజజీవితంలో ప్రవేశించటానికి రెడీ అవుతున్నారు. పశ్చిమ బెంగాల్‌లో జరిగిన ఓ బొగ్గు గని ప్రమాదంలో సుమారు 64 మందిని కాపాడిన గొప్ప మనిషిగా నిలిచిన జశ్వంత్ సిగ్ గ్రిల్ జీవిత కథలో ఆయన నటించబోతున్నారు. ఈ విషయాన్ని స్వయంగా ఆయన ప్రకటించారు. ప్రముఖ దర్శకుడు టిన్ సురేష్ దేశాయ్ ఈచిత్రాన్ని తెరకెక్కించనున్నారు.. ఇలాంటి అడ్వెంచర్లు జశనంత్ ఎన్నో చేశారు. అందుకు గానూ పలు పురస్కారాలు అందుకు న్నారు. 2019లో దురదృష్టవశాత్తూ ఆయన మృతిచెందారు. ఇపుడు ఆయన జీవిత కథకు అక్షయ్ కుమార్ వెండి తెర రూపంలో ఇవ్వబోతున్నారు. పూజా ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది..





# 'మీట్ క్యూట్' ట్రైలర్ రిలీజ్

టీజర్‌తో అందరినీ మెస్మరైజ్ చేసిన 'మీట్‌క్యూట్' టీం తాజాగా శుక్రవారం ట్రైలర్‌ను విడుదల చేసింది.. టీజర్ అన్ని ప్రధాన పాత్రలను పరిచయం చేసిన రోల్ కోస్టర్ ఎమోషన్‌ను చూపించగా, ట్రైలర్ మరింతగా ఆకట్టుకుంది. నీకు మీట్ క్యూట్ అంటే తెలుసా... అనుకోకుండా ఇద్దరు పరిచయం లేని వ్యక్తులు మొదటిసారి కలిసినపుడు వాళ్ల మధ్య వచ్చే అందమైన పరిస్థితులు, మాటలు, ఆ జ్ఞాపకాలు జీవితాంతం గుర్తుండిపోతాయి.. అంటూ నాని వాయిస్ ఓవర్‌తో ప్రారంభమైన ఈ ట్రైలర్ మనసుకు హత్తుకునేలా ఉంది. కొన్ని అర్బన్ ప్రేమ కథలను , విభిన్న ప్రేమికుల మధ్య విభిన్న భావోద్వేగాలను ఈ ట్రైలర్‌లో ఆవిష్కరించారు. మనం ప్రేమించే వారితోమనం ఇష్టపడే వాటి కోసం మాత్రమే గొడవపడతాం.. అనే సందేశాన్ని ఈ ఎంథాలజీ





హృద్యంగా అందిస్తోంది.. ఇందులో ప్రతిపాత్రకు ప్రాముఖ్యత ఉందని తెలుస్తోంది.. ఈ తరం యువతకు రిలవెంట్‌గా ఉంది. సిరీస్‌లోని పెద్దలు రెండు తరాల మధ్య వారధిగా కన్పిస్తున్నారు.. అన్నిరకాల భావోద్వేగాల సమ్మేళనంగా మంచి ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్‌గా ఈ సిరీస్ ప్రజంట్ చేయటంలో దర్శకురాలు దీప్తి గంటా ఆకట్టుకున్నారు. ట్రైలర్‌లో చూపించిన భావోద్వేగాలు మనసుని హత్తుకునేలా ఉన్నాయి. వాల్ పోస్టర్ పతాకంపై ప్రశాంతి త్రిపురనేని ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. సత్యరాజ్, రోహిణి మొల్లేటి, ఆదావర్మ, వర్షా బొల్లమ్మ, ఆకాంక్ష సింగ్, రుహాని శర్మ, సునయన, సంచిత, అశ్విన్‌కుమార్,శివ కందుకూరి, దీక్షిత్‌శెట్టి, గోవింద్ పద్మసూర్య, రాజా ప్రధానపాత్రలు పోషిస్తున్నారు. ఈనెల 25 నుంచి సోనీ లివ్‌లో ఎంథాలజీ స్ట్రీమింగ్ కానుంది..

# '18 పేజిస్' లిరికల్ వీడియో రెడీ

వరుస హిట్ సినిమాలను నిర్మిస్తున్న జీఏ2 పిక్చర్స్‌లో రాబోతున్న తదుపరి చిత్రం '18 పేజిస్'.. నిఖిల్ సిద్ధార్థ, అనుపమ పరమేశ్వరన్ నటిస్తున్న ఈసినిమాను బన్నీవాసు నిర్మిస్తున్నారు.. మెగా నిర్మాత అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు. ఇదివరకే రిలీజైన ఈచిత్రం టీజర్ సినిమాపై మరిన్ని అంచనాలను పెంచేసింది.. ఇటీవలే కార్తికేయ2 సినిమాతో పాన్‌ఇండియా హిట్‌ను నిఖిల్ అనుపమ పరమేశ్వరన్ అందుకున్న సంగతి తెలిసిందే.. కార్తికేయ2 తర్వాత అనుపమ పరమేశ్వరన్, నిఖిల్ జంటగా చేస్తున్న చిత్రం కావటంతో ఈ '18 పేజిస్' సినిమాపై





మంచి అంచనాలు ఉన్నాయి.. ఈచిత్రాన్ని డిసెంబరన 23న ప్రేక్షకుల ముందుకు తీసుకు రానున్నారు.. ఈ నాస్టాల్జిక్ రొమాన్స్‌ను పుష్ప దర్శకుడు సుకమార్ రాశారు. ఇదివరకే కుమారి 21 ఎఫ్ చిత్రంతో హిట్ అందుకున్న పల్నాటి సూర్యప్రతాప్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రం నుంచి విడుదల కాబోయే సాంగ్ అప్‌డేట్‌ను అధికారికంగా మేకర్స్ ప్రకటించారు. ఈచిత్రం నుంచి నన్నయ్య రాసిన.. అనే లిరికల్ వీడియో సాంగ్‌ను ఈనెల 22న విడుదల చేస్తున్నట్టు తెలిపారు. ఈచిత్రానికి గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు. నవీన్ నూలి ఈచిత్రానికి ఎడిటర్‌గా వర్క్‌చేస్తున్నారు. ఈచిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 23న క్రిస్మస్ కానుకగా విడుదల చేయనున్నారు.

# 'వార్మెన్ బేస్ 51'



కెఆర్ మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నూతన నటుడు కార్తీక్ రాచపూడిని హీరోగా పరిచయం చేస్తూ కిశోర్ దర్శకత్వంలో ఆర్.మాధురీ రావు నిర్మిస్తున్న వార్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'వార్మెన్ బేస్ 51'.. సంయుక్త గాలి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఫస్ట్‌లుక్‌లో కార్తీక్ రాచపూడి వార్ ఫీల్డ్‌లో సోల్జర్‌గా కన్పించారు. కండలు తిరిగిన దేహంతో వార్ జాకెట్ ధరించి చేతిలోగన్‌తో యుద్ధభూమిలో కదిలిరావటం ఆకట్టుకుంది.. ఫస్ట్ లుక్ చూస్తుంటే ఈచిత్రంలో హై ఓల్టేజ్ యాక్షన్‌సీక్వెన్సులు ఉండబోతున్నాయని తెలుస్తోది. భానుచందర్, విశ్వ, జై, అదితి తివారీ ఇతర పాత్రలు పోషిస్తున్నారు..

# 'బేబీ' సినిమా టీజర్ రెడీ



హీరో ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య నటిస్తున్న కొత్త చిత్రం 'బేబీ'.. ఈచిత్రాన్ని మాస్ మూవీ మేకర్స్ పతాకంపై ఎస్కేఎన్, దర్శకుడు మారుతి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సాయి రాజేష్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల నేషల్ అవార్డు అందుకున్న సాయి రాజేష్ తదుపరి చిత్రం కావటం సినిమాకు ప్లస్‌గా మారింది.. రీసెంట్‌గా చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈచిత్రం త్వరలోవిడుదల కానుంది.. సోమవారం టీజర్‌ను విడుదల చేయనున్నట్టు మేకర్స్ తెలిపారు. తాజాగా టీజర్ పోస్టర్‌ను విడుదల చేశారు.. ఇందులో రోజ్ ఫ్లవర్ పెటల్స్‌లో హీరోయిన్ వైష్ణవి వివిధ భావోద్వేగాలతో ఉన్నట్టు డిజైన్ చేశారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన ప్రతి పోస్టర్ క్రియేటివ్‌గా ఉండి సినిమా టీజర్‌పై అంచనాలు పెంచాయి.. న్యూ ఏజ్ లవ్‌స్టోరీగా తెరకెక్కుతున్న బేబీ మూవీపై సినీ ప్రియుల్లో మంచి అంచ నాలు ఏర్పడుతున్నాయి.ఈసినిమాను త్వరలోప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# ఫ్యాన్స్‌కు స్టార్ హీరో స్వీట్ వార్నింగ్



టాలీవుడ్‌లో స్టార్ హీరోల అభిమానులు, కోలీవుడ్ స్టారన హీరోల అభిమానులు ఒకరికొకరు పోటీలు తమతమ అభిమానుల హీరోలపై తమకున్న అభిమానాన్ని చాటుకుంటూ వస్తున్నారు. ఒకపుడు ఫ్లెక్సీలతో తమ అభిమానం చాటుకునే వారు. ఇపుడు అంతకు మించి అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. అంతేకాదు తమ అభిమాన హీరోలపై అభిమానాన్ని ఇతర హీరోలపై కోపం పెంచుకుంటున్నారనే టాక్ కూడ విన్పిస్తోంది. ఈ ధోరణి తమిళనాట అయితే చాలా ఎక్కువగా కన్పిస్తోందని అంటున్నారు. స్టార్ విజయ్ అభిమానులు, వర్సెస్ అజిత్ అభిమానులు ఒకరికొకరు నువ్వానేనా? అన్నట్టుగా సోషల్ మీడియాలో పరిస్థితి వాడీవేడీగా ఉంటుందనే సంగతి తెలిసిందే. రానున్న పొంగల్ సినిమాల ప్రమోషన్స్ జరగాల్సిన ఈ సమయంలో సోషల్‌మీడియాలో యాంటీ ఫ్యాన్స్ పేరుతో సినిమాంలకు జరగబోతున్న డ్యామేజీని తల్చుకుని ఆయన సినిమాల నిర్మాతలు, దర్శకులు ఒకింత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా హీరో అజిత్ అభిమానులకు స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. మనం బతకటంతో పాటు అవతలి వారిని కూడ బతకనిద్దాం. నెగెటివిటీ వద్దు. సోషల్ మీడియాలో డ్రామా వద్దు.. మీచుట్టూ కూడ మిమ్మల్ని ప్రోత్సమించేవారువారిని పెట్టుకోండి.. ఉన్నత లక్ష్యాలతో పెట్టుకుని వాటిని సాధించేందుకు ప్రయత్నించండి.. అంటూ అజిత్ ఫ్యాన్స్‌కు హితబోధ చేశారు. అజిత్ చేసిన పోస్ట్‌కు కచ్చితంగా పాజిటివ్ రీచ్ అవుతాయని అంటున్నారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత దూషణలు తగ్గుతాయని అంటున్నారు.

# అదరగొట్టేలా 'బెల్ బాటమ్' భామ

బాలీవుడ్ బిజీ భామల్లో వాణికపూర్ కూడ ఉన్నారు. బ్యాక్‌టు బ్యాక్ భారీ పాన్ ఇండియా చిత్రాల్లో నటిస్తున్నారామె.. బాలీవుడ్‌లో సుదీర్ఘకాలం కొనసాగుతున్న ప్రతిభావంతురాలు ఆమె. 2013లో రొమాంటిక్ కామెడీ మూవీ 'శుద్ధ్ దేశీ రొమాన్స్'తో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది..



అంతేకాదు అదే ఏడాది ఉత్తమ అరంగేట్ర నాయికగా ఫిల్మ్‌ఫేర్ అవార్డును అందు కున్నారామె. కాగా తెలుగులో 'ఆహా కల్యాణం' చిత్రంలో నటించింది.. ఆ తర్వాత యాక్షన్ చిత్రాలు వార్ బెల్‌బాటమ్ మూవీస్‌తో ఆమె తన నటనతో ప్రశం సలు అందుకున్నారు. అంతేకాకుండా రొమాంటిక్ కామెడీ మూవీ 'చండీగఢ్ కరే ఆషికి' చిత్రంలో లింగమార్పిడి మహిళగా అద్భుతమైన నటన కనబరిచి మరోసారి మంచి నటిగా పేరు తెచ్చు కున్నారామె. అంతేకాదు లింగమార్పిడి అమ్మాయి పాత్రను పోషించిన ఏకైక బాలీవుడ్ నటిగా రికార్డు కెక్కింది.. దీంతో ఇపుడు అత్యంత అర్థవంతమైన అంచనాలతో భారీ సినిమా లకు దర్శకుల మొదటి ఎంపికగా మారింది.. ఇపుడు ఆమె తదుపరి రిలీజ్‌లకు రానున్న చిత్రాల ప్రచారానికి సిద్ధమవు తోంది.. బ్యాక్‌టు బ్యాక్ మూడు రిలీజ్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతోది.. వీటిలో ఒకటి దినేష్ విజన్ ప్రాజెక్టు ఒకటి ఆసిమ్ ఆహ్లువాలియాతో , మరొకటి నిఖిల్ అద్వానీ ప్రొడక్షన్స్‌తో చేస్తోది. బ్లాక్ బస్టర్ వార్ తర్వాత వాణి కెరీర్‌పరంగా పీక్‌లో ఉంది.. హిందీ పరశ్రమలో ఆమె కెరీర్‌కు ఇది మైలు రాయిగా నిలిచింది.. కాగా చండీగఢ్ కరే ఆషికి చిత్రం నటిగా తన రేంజ్‌ను అమాంతం పెంచిం ది.. అంతేకాదు తాజాగా 'షంషేరా'లో అద్భుతమైన నటనను కనబర్చింది.. ఇదంతా ఒక ఎత్తు యితే ఇపుడు ఆమె చేసిన ఫొటోషూట్లు అంతర్జాలంలో అందరికీ వణుకు పుట్టిస్తున్నాయి.. గుబులు రేపే అందాలతో వాణీ హడలెత్తిస్తోది.. తనలోని స్టైల్ కంటెంట్‌ను మరో కొత్త కోణంలో ఆవిష్కరించి నట్టుగా అన్పిస్తోంది.. ముంబైలోని మాడాక్ ఆఫీస్ నుంచి బయలుదేరుతూ తెల్లటి ట్యాంక్ టాప్, గ్రీన్ బెల్‌బాటమ్ ఫ్యాంట్‌తో చూపరులను మరిపించింది. వీటికి తోడు అందమైన గాగుల్స్‌తో మెరిసిపోయింది.. ఆమె ధరించిన బెల్‌బాటమ్ ఫ్యాంట్ అందరినీ ఆకట్టుకుంటోంది..

# అప్పట్లో ఇంటి అద్దె కష్టాలు



కన్నడ ముద్దుగుమ్మ రష్మిక మందన్నా తాజాగా పాన్‌ఇండియా స్థాయిలో తన కెరీర్‌లో దూకుడు పెంచేసింది.. పారితో షికం కూడ పెద్దమొత్తంలో అందుకుం టోందని తెలుస్తోంది. .అంతేకాదు కాగా ఇపుడు ఆస్థాయిలో ఆదాయం కలిగిఉన్న ఈ భామ ఒకానొక సమయంలో అత్యంత గడ్డు పరిస్థితులను ఎదుర్కొందట. ముఖ్యంగా బాల్యంలో నాన్న ఇంటి అద్దె చెల్లించలేక పదేపదే ఇల్లు మార్చే వారట..ఇంటిఅద్దె తక్కువ ఉన్న చోట ఉండాలని నాన్న పదే పదే ఇల్లు మార్చేవారట.. కాగా హీరోయిన్‌గా రష్మిక ఎంట్రీ ఇవ్వక ముందే ఆమె తండ్రి మెల్ల మెల్లగా ఆర్థికంగా స్థిరపడ్డారట.. రష్మిక హీరోయిన్‌గా ఇండస్ట్రీలో పెరుతెచ్చు కున్నాక తర్వాత కోట్ల రూపాయల వ్యాపారాలను చేస్తున్నారు. తన చిన్న పుడు నాన్న ఒక్క బొమ్మ కూడ కొనిచ్చి నట్టుగా కూడ గుర్తులేదు అంటూ రష్మిక చెప్పుకొచ్చారు. అత్యంత పేదరికం నుంచి తాను వచ్చి నట్టుగా తాజా ఇంటర్వ్యూలో ఆమె పేర్కొంటూ ఎమో షనల్ అయ్యారు. కాగా హీరోయిన్‌గా రష్మిక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్న ప్పటికీ ఇపుడ నేషనల్ క్రష్‌గా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన సంగతి తెలిసిందే..

# 'సీతారాం సిత్రాలు' టైటిల్ లోగో

రైజింగ్ హాండ్స్ ప్రొడక్షన్స్ నెంబర్1గా తెరకెక్కుతున్న చిత్రం సీతారాం సిత్రాలు..లక్ష్మణ్ , భ్రమరాంబిక , కిశోరి దాత్రక్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈచిత్రం ద్వారా డి.నాగశశిధర్‌రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. సీతారాం సిత్రాలు చిత్రం టైటిల్ లోగోను ప్రముఖ సినిమాటోగ్రాఫర్ , డైరెక్టర్ కెవి గుహన్ విడుదల చేశారు.. టైటిల్ కొత్తఆ ఉంది.. ఫన్



ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతునన ఈచిత్రం అందరినీ అలరించాలని ఆశిస్తున్నానని అన్నారు. కామెడీ ప్రధాన ఇతివృత్తాంతంగా తెరకెక్కుతున్న ఈచిత్రంలో కథ, కథనాలు ప్రేక్షకులను అలరించబోతున్నాయి. త్వరలోనే ఈచిత్రం టైటిల్ ఫస్ట్‌లుక్ విడుదల కానుందని దర్శకుడు డి.నాగశశిధర్‌రెడ్డి తెలిపారు.

## తెంటువలసలో వరి పంట కోత ప్రయోగం



**బాడంగి, నవంబర్ 18 ప్రభాతవార్త :** మండలంలో తెంటువలస గ్రామంలో తెంటు కామేశ్వరరావు పొలంలో ఖరీఫ్ సీజన్‌లో నిర్వహిస్తున్న వరి పంట కోత ప్రయోగంను జి.శరత్‌చంద్రప్రసాద్ గ్రామ సహాయకుడు నిర్వహించగా వరిపంట రకం ఎంటియు 1121, 5-5 ప్లాటులో వచ్చిన ధాన్యం 15 250 గ్రామ ఎకరాకు 24.70 క్వింటాళ్ళు దిగుబడి వచ్చింది దీనికి పర్యవేక్షణ అధికారులు మండల వ్యవసాయాధికారి కె.శిరీష సహాయ గణాంక అధికారి పి.రజిని తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలలో వ్యాసరచన పోటీలు



**శృంగవరపుకోట, నవంబర్ 18 ప్రభాతవార్త :** జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఎస్.కోటశాఖ గ్రంథాలయంలో శుక్రవారం వ్యాసరచన, చిత్రలేఖనం, చదరంగం, క్యారమ్స్, వక్తృత్వం తదితర పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ శాఖాధికారి బి.లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ గ్రంథాలయ వారోత్సవాలు ఈ నెల 22వ తేదీ వరకు నిర్వహిస్తామని గ్రంథాలయశాఖాధికారి బి.లక్ష్మి తెలిపారు.

## వాలీబాల్ క్రీడాకారులు ఎంపిక



**భోగాపురం, నవంబర్ 18 ప్రభాతవార్త :** భోగాపురం త్వరలో రాష్ట్రస్థాయిలో నిర్వహించనున్న సిఎం ప్రైజ్‌మనీ వాలీబాల్ టోర్నమెంటుకు సంబంధించి స్థానిక జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల క్రీడామైదానంలో వాలీబాల్ క్రీడాకారుల ఎంపిక శుక్రవారం నిర్వహించారు. వాలీబాల్ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగిడి నాగన్న ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జడ్పీటీసీ సలహదారు పడాల బానుప్రకాష్ ముఖ్య అతిథిగా పాల్గొని వాలీబాల్ క్రీడాకారుల ఎంపికలను ప్రారంభించారు. ఈ టోర్నమెంటుకు నాలుగు మండలాల నుంచి 40 మంది క్రీడాకారులు పాల్గొనగా బి.రాజా, ఎం.వెంకటరమణ, జి.సాయి, ఎస్.కిశోర్, డి.కనకరాజు, ఆర్.నవీన్‌కుమార్, కె.రమణ, డి.ఆనంద్, ఎస్.రామచంద్ర, జి.రాంబాబు, ఎం.ప్రకాష్, పి.వర్షన్‌లను సిఎం ప్రైజ్‌మనీ వాలీబాల్ టోర్నమెంటుకు ఎంపిక చేశారు. ఈ క్యాక్రమంలో హెచ్.ఎం వైదా శ్రీరామ్, మాజీ నేషనల్ వాలీబాల్ క్రీడాకారుడు రామిశెట్టి రాంబాబు, క్రీడాకారులు, వివిధ పాఠశాలల పిడిలు తదితరులు పాల్గొన్నారు.

## పతిభను వెలికి తీసేందుకై పరీక్షలు నిర్వహణ



**గరుగుబిల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త :** విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకై పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాశాఖాధికారి నగిరెడ్డి నాగభూషణరావు అన్నారు. మండల పరిధిలో ఉల్లిభద్ర గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు చెకుముకి టాలెంట్ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పది పాఠశాలల నుంచి 30 మంది విద్యార్థులను ఈ ప్రతిభ పరీక్షలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉల్లిభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్రి ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

## హోం కంపోస్టుపై ప్రజలకు అవగాహన



**పార్వతీపురం, నవంబర్ 18 ప్రభాతవార్త :** హోంకంపోస్టుపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో పార్వతీపురం ఐటిడిఎ పి.ఒ వి.విష్ణు చరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంటింటి వ్యర్థాలతో ఇంటి వద్ద హోం కంపోస్టు తయారీ చేయడంపై పార్వతీపురం ప్రజలకు ఉచితంగా అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. అలాగే పార్వతీపురం మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు తడి చెత్తను, పొడి చెత్తను వేరు చేస్తూ చెత్త నుంచి సంపద సృష్టించి అలవాటును ప్రజలు నేర్పగలిగితే వ్యర్థాలను నివారించగలమని అన్నారు. అనంతరం పట్టణంలో తడి చెత్త పొడి చెత్తపై అవగాహన ర్యాలీ నిర్వహిచారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం ఐటిడిఎ పి.ఒ ఒ.విష్ణుచరణ్, అలాగే మున్సిపల్ కమిషనర్ రామప్ప నాయుడు, మున్సిపల్ సిబ్బందితో పాటు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థ గణాంక వివరాల పరిశీలన



**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 18 ప్రభాతవార్త :** విజయనగర నగరపాలకసంస్థలో 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన గణాంక వివరాలను ఆడిట్ ప్రాంతీయ సంచాలకులు బి.సీతారామారావు పరిశీలించారు. ఈ మేరకు శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయానికి చేరుకుని రికార్డులను తనిఖీ చేశారు. అన్ని సక్రమంగా ఉండటంతో సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గణాంక అధికారి అరుణకుమారి, నగరపాలక సంస్థ అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్లు పెంటపాటి సీతారామ్మూర్తి, చింతల తిరుపతినాయుడు నగరపాలకసంస్థ అకౌంట్స్ అధికారి రోజా వెంకట లక్ష్మి, సీనియర్ అకౌంటెంట్ నర్సింగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ అవగాహనకు ప్రతిభ పరీక్షలు తోడ్పాటు



**గరివిడి, నవంబర్ 18 ప్రభాతవార్త :** విద్యార్థులు శాస్త్రీయ అవగాహన పెంపొందించుకునేందుకు చెకుముకు టాలెంట్ పరీక్షలు ఎంతగానో తోడ్పడతాయని జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు అన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే మండలస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌కి సంబంధించిన పేపర్‌ని ఆవిష్కరించిన వాకాడ ప్రతిభా పరీక్షల వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. టాలెంట్‌టెస్ట్ నిర్వాహకులు ఎ.ఎస్.శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి పి.రామారావు, కొండపాలెం పాఠశాల హెచ్.ఎం నిర్మల, బంగారురాజు, సత్యనారాయణ, సైన్స్ ఉపాధ్యాయులు వాసుదేవరావు, అప్పలనాయుడు, మురళీకృష్ణ, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు. కాగా కొండపాలెంలో నిర్వహించిన టెస్ట్‌లో విజేతలుగా జి.బార్గవిసాయి, టి.కావ్య, డి.రాజేష్‌లు నిలిచారు. విజేతలకు ఎంపిడిఓ గొర్లె బాస్కరరావు, ఎంపిపి మీసాల విజయలక్ష్మి, మీసాల విశ్వేశ్వరరావు తదతరులు అభినందించారు. విజేత విద్యార్థులకు కొండపాలెం ప్రధానోపాధ్యాయురాలు నిర్మల బహుమతులు దృవపత్రాలు అందించారు.

## సచివాలయాల వారీగా దివ్యాంగులను గుర్తించాలి



**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 18 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆదేశాల మేరకు సచివాలయాల వారీగా అర్హులైన దివ్యాంగులను గుర్తించాలని టిపిఆర్ఓ సింహాచలం తెలిపారు. నగరపాలక సంస్థ వెల్ఫేర్ కార్యదర్శులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని అన్ని సచివాలయాల పరిధిలో దివ్యాంగుల వివరాలను సేకరించాలన్నారు. ఇప్పటికే పింఛన్లు అందుకుంటున్న దివ్యాంగుల వివరాలను, సదరం దృవపత్రాలను పరిశీలించాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శిక సూత్రాలకు అనుగుణంగా జాబితా ప్రకారం వివరాలు సేకరించి నివేదించాలన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలుకు బ్యాంకర్లు సహకరించాలి




**– జిల్లా కలెక్టర్ సూర్యకుమారి**

**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 18 ప్రభాతవార్త :** ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు బ్యాంకర్లు క్రియాశీలకంగా వ్యవహారించాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి అన్నారు. బ్యాంకర్ల సహకారం లేనిదే లక్ష్యాలను చేరుకోలేమని ఆమె స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో స్పెషల్ డిసిసి సమావేశం ఎల్‌డిఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ని సమావేశాలు నిర్వహించినా, ఎన్నెన్ని ప్రణాళికలు చేసినా బ్యాంకు అధికారులు సహకరిస్తేనే పురోగతి సాధించగలమని పేర్కొన్నారు. పేదలందరికీ ఇళ్ల కార్యక్రమంలో భాగంగా డ్వాక్రా సంఘాల్లో ఉన్న మహిళలకు 35 వేల రూపాయల రుణం అందిస్తున్నారని, అదేవిధంగా సంఘాల్లో లేని వారికి కూడా 35 వేల రూపాయలు రుణంగా అందించేందుకు బ్యాంకర్లకు ఉండే ఇబ్బంది ఎంతని ప్రశ్నించారు. ప్రభుత్వం నుంచి ఏరకమైన హామీ కావాలన్నా ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. లేఅవుట్లన్నీ టౌన్‌షిప్‌గా అభివృద్ధి చెందుతున్నాయని మౌళిక వసతులు, రహదారులు అన్ని రకాలతో ఇప్పటికే 75 శాతం నిర్మాణాలు మొదలయ్యాయని తెలిపారు. అదేవిధంగా టిట్కో గృహాలకు తుది చెల్లింపులు కొంత మేర పెండింగ్ ఉన్నాయని, వీటిని కూడా త్వరగా చెల్లించాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మరోక ప్రతిష్టాత్మకమైనే పథకం జగనన్నతోడులో కూడా ప్రైవేటు బ్యాంకు లక్ష్యాలను సాధించడంలో వెనుకబడి ఉన్నాయన్నారు. ప్రతీ బ్యాంకు రెండేసి గ్రామాలు చొప్పున దత్తత తీసుకుని గృహ రుణాలు, జగనన్నతోడు తదితర పథకాలను ప్రత్యేక డ్రైవ్‌గా గ్రౌండింగ్ చేయాలన్నారు. నాబార్డు ఇడిఎం తుపాకుల నాగార్జున మాట్లాడుతూ నాబార్డు ద్వారా అందిస్తున్న పథకాలు పవర్ పాయింట్ ద్వారా బ్యాంకర్లకు వివరించారు. వ్యవసాయానికి, ఆహార సంబంధిత యూనిట్లకు నాబార్డు క్రెడిట్ గ్యారంటీ లోన్ కింద రెండు కోట్ల రూపాయల వరకు రుణసదుపాయం కల్పిస్తోందన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఎ, మెప్మా పి.డిలు కల్యాణచక్రవర్తి, సుధాకరరావు, వివిధ బ్యాంకర్లు సమావేశంలో పాల్గొన్నారు.

## కార్మికుల శ్రమను కాంట్రాక్టర్లు దోచుకుంటున్నారు

**– ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్**



**నెల్లిమర్ల,నవంబరు 18 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న బడుగు,బలహీన వర్గాలకు చెందిన కాంట్రాక్టు పారిశుద్య కార్మికుల, సెక్యూరిటీ గార్డుల, పెస్ట్ కంట్రోల్ వర్కర్స్ శ్రమను దోచుకుంటున్నారని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ ఆరోపించారు. ఎపి మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న దశల వారీ పోరాటంలో భాగంగా స్తానిక సిహెచ్‌సి వద్ద శుక్రవారం నాలుగో రోజు నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అశోక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు తాలాడ సన్నిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో బుగత అశోక్ మాట్లాడారు.వేతనాలు పెంచుతున్నామని ప్రకటనలు జారీ చేస్తూనే ఆ ప్రకటనలను ప్రభుత్వం ఆచరణలోనికి తీసుకురావడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో తాలాడ సన్నిబాబుతో పాటు కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

## మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్ష నిర్వహణ



**నెల్లిమర్ల, నవంబరు 18 ప్రభాతవార్త :** స్థానిక బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయిలో ఉన్నత పాఠశాలల స్థాయి విద్యార్దులకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఇఓ ఎ.కృష్ణారావు హాజరై ప్రశ్నా పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్దులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకుని మూఢనమ్మకాలకు దూరం కావాలని అన్నారు. భావి భారత శాస్త్రవేత్తలు గా మారాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బాలికోన్నత పాఠశాల హెచ్ఎం సుధ,జీవశాస్త్ర ఉపాధ్యాయులు పి.సత్యప్రకాష్, సుజాత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కంటి శస్త్ర చికిత్సలకు 12 మంది ఎంపిక

**నెల్లిమర్ల, నవంబరు 18 ప్రభాతవార్త :** మండలంలోని సతివాడ గ్రామంలో మిమ్స్ ఆసుపత్రి వైద్య సిబ్బంది సౌజన్యంతో శుక్రవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరానికి మంచి స్పందన లభించింది. శిబిరానికి సుమారు 101 మంది హాజరు కాగా వారిలో 12 మందిని నేత్ర శస్త్ర చికిత్సకు ఎంపిక చేశారు. మరో 8 మందికి ఇతర సమస్యల కారణంగా శస్త్ర చికిత్సలు అవసరమవుతాయని గుర్తించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేవళ్ల శ్రీనివాసరావు, ఎంపీటీసీ రెడ్డి సత్యనారాయణ, వైస్ సర్పంచ్ చందక విశ్వనాథం, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, మిమ్స్ వైద్యులు, సిబ్బంది హాజరయ్యారు.

## వైద్య వృత్తిని అగౌరవపరిచేలా వ్యవహరించకండి : భీశెట్టి




**విజయనగరం (ప్రభాత వార్త) :** రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్యుల నియామకాలకు టెండర్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తోందనే వార్తలు విని రాష్ట్రంలోని వైద్యులు, చదువుకునే యువత నవ్వుకుంటున్నారని, దయచేసి అటువంటి ప్రతిపాదన ఉంటే వెంటనే ప్రభుత్వం విరమించుకోవాలని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి కోరారు. శుక్రవారం విశాఖపట్నం శ్రీనగర్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మంచి ఉద్దేశంతో చేసినా మంచి ఫలితాలు రావుగాని రాష్ట్రానికి చెడ్డపేరు వస్తాదన్నారు. వైద్యులు అంటే ప్రాణం పోసే దేవుడిలా చూసే సమాజంలో టెండర్ పేరుతో వైద్యుల పవిత్రతను దిగజార్చవద్దని భీశెట్టి బాబ్జి ప్రభుత్వాన్ని కోరారు. డీఎంఈలో ఇప్పటికే ఖాళీగా ఉన్న 269 అసిస్టెంట్ ప్రొఫెసర్లు, 260 అసోసియేట్ ప్రొఫెసర్లు, 196 ప్రొఫెసర్ పోస్టులు, ఏపీవీవీపీలో ఖాళీగా ఉన్న 186 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టులను ప్రభుత్వం సమర్ధవంతంగా పనిచేసే వైద్యులను నియమించాలని కోరారు. వైద్య ఆరోగ్య రంగంలో ఎంతోమంది నిపుణులు ఉన్నారని, ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగంలో మెరుగైన నిర్ణయాలు తీసుకునే ముందు వారితో చర్చలు చేస్తే మంచి ఫలితాలు రాష్ట్ర ప్రజలకు అందుతాయని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో మహిళా సత్తా రాష్ట్ర ప్రతినిధి ఐ.ఆనంతలక్ష్మి, విశాఖపట్నం సిటీ మహిళా సత్తా నాయకురాలు రాజేశ్వరి, రూప తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years
శనివారం, 19 నవంబర్ 2022

## జనవరి 23, 24, 25 తేదీల్లో పోలమాంబ జాతర



**మక్కువ (ప్రభాత వార్త) :** శంబరలో వేంచేసి ఉన్న పోలమాంబ అమ్మవారి జాతర తేదీలను ఖరారు చేశారు. శుక్రవారం సాయంత్రం చదురుగుడిలో ఆలయ ట్రస్టీ బోర్డు చైర్మన్ పూడి దాలినాయుడుతో పాటు, గ్రామ పెద్దలు ఆలయ కార్య నిర్వాహణ అధికారి బి.ఎల్.నగేష్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో 2023 జనవరిలో జరగనున్న అమ్మవారి జాతర తేదీలను, మారు జాతర, తదుపరి 10 వారాల తేదీలను అంతా ఏకాభిప్రాయంతో ఖరారు చేశారు. ఈ మేరకు ఈ ఏడాది డిసెంబర్ 19న శంబర జాతరలో ప్రధాన ఘట్టమైన పెద్ద పాలమాంబను తెచ్చేందుకు చాటింపు వేస్తారు. తదుపరి డిసెంబర్ 21న పెదపోలమాంబను గ్రామంలోకి తీసుకొస్తారు. జనవరి 4న అంపకం చేస్తారు. అదే రోజు చిన పోలమాంబను తెచ్చేందుకు సనప చాటింపు, జనవరి 9న చినపోలమాంబను గ్రామంలోకి తెస్తారు. జనవరి 23న పోలమాంబ జాతర తోలేళ్ల ఉత్సవం, 25న పోలమాంబ జాతరలో ప్రధాన ఘట్టమైన సినిమానోత్సవం, జనవరి 26న పాలమాంబ అమ్మవారి అంపకోత్సవం, జనవరి 31న పోలమాంబ వారి జాతర, మార్చి 28న చండీ హౌమం నిర్వహిస్తారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు, ఎంపిటిసి తీళ్ల పోలినాయుడు, మాజీ చైర్మన్ గంజి కాశినాయుడు, విరినాయుల్లు పొడిపిరెడ్డి శివున్నా యుడు, అక్కాన నరసింగరావు, గిరడ శ్రీనివాసరావు, కుప్పిలి గోపి, సర్పంచ్ సింహాచలమమ్మ, అల్లు తిరుపతి రావు, తీళ్ల శ్రీరాములు, గొంగాడ సింహాచలం, గంజి తిరుపతినాయుడు పాల్గొన్నారు.

## అవనాపు విక్రమ్ ఆధ్వర్యంలో అయ్యప్ప అంబలం పూజ



**విజయనగరం (ప్రభాత వార్త) :** వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు అవనాపు విక్రమ్ నిర్వహించిన అయ్యప్ప అంబలం పూజ ఘనంగా జరిగింది. అయ్యప్ప దీక్ష తీసుకున్న అవనాపు విక్రమ్ తన నివాసం వద్ద గురువారం రాత్రి అంబలం పూజ ఏర్పాటు చేశారు. ఈ పూజా కార్యక్రమానికి నగరంలోని అయ్యప్ప, భవాని, శివ దీక్షాదారులు, భారీ సంఖ్యలో హాజరయ్యారు. దీక్షాదారులు అయ్యప్ప దేవుని స్తుతిస్తూ భజన చేశారు. అనంతరం హరి హర సుతుని లీలలను కొనియాడుతూ పాటలు పాడారు. మెట్టు మెట్టుకి ప్రత్యేక పూజలు చేస్తూ, 18 మెట్లకు ఘనంగా కర్పూరహారతిని సమర్పించి, అంబలం పూజను విశేషంగా నిర్వహించారు. వేధ పండితుల మంత్రోచ్చారణల నడుమ సుమారు నాలుగు గంటల పాటు ఈ అంబలం పూజా సాగింది. పూజా మండపాన్ని రథాకృతిలో విశేషంగా అలంకరించి, అంబలం పూజను నిర్వహించారు. అయ్యప్ప స్వామివారి పవ లింపు సేవ అనంతరం దీక్షాదారులకు అల్పాహారాన్ని అందించారు. అవనాపు విక్రమ్, భావన దంపతులు దీక్షాదారులకు విశేషంగా తాంబూలాలతో ఫలదానం చేశారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## డిమ్స్ కంప్యూటర్స్‌కు ఐఎస్ఓ గుర్తింపు




**విజయనగరం (ప్రభాత వార్త) :** గత 30 సంవత్సరాలుగా విద్యార్థులకు కంప్యూటర్ రంగంలోని వివిధ కోర్సులలో శిక్షణ అందిస్తున్న డిమ్స్ కంప్యూటర్స్ సంస్థకు 'ఇంటర్నేషనల్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్' వారు దృవీకరిస్తూ సర్టిఫికెట్‌ను జారీ చేసినట్లు సంస్థ వ్యవస్థాపకులు కె.ఎస్.బి.కె.రాజు(డిమ్స్‌రాజు) తెలిపారు. తమ బ్రాంచిలు తోటపాలెం, మెంటాడ గ్రామాల్లో విద్యార్థులకు శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు. ఆర్థికంగా, ప్రతిభావంతులైన, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు తక్కువ ఫీజులుతో శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు. రోటరీ, లయన్స్, వాసవీ క్లబ్‌లు ద్వారా కూడా విద్యార్థులకు శిక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు. బీసీ వెల్ఫేర్, ఎస్సీ కార్పొరేషన్, వివిధ గవర్నమెంట్ సంస్థలకు, వారి ఎంప్లాయిస్‌కి వారిచే స్పాన్సర్ చేసిన విద్యార్థులకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. 30 సంవత్సరాలుగా 25 వేల మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ భాగ్యలక్ష్మి, ఆఫీస్ ఇన్‌ఛార్జి కోరాడ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## హిందువుల ఐక్యతా సాధనే ధ్యేయం : హిందూ ధర్మ రక్షా సమితి




**విజయనగరం(ప్రభాత వార్త) :** హిందువుల ఐక్యతా సాధన ధ్యేయమని హిందూ ధర్మ రక్షా సమితి సభ్యులు అన్నారు. శుక్రవారం స్థానిక అయోధ్య మైదానంలో హిందూ ధర్మ రక్షా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందివాడ వేణు గోపాల్, కార్యదర్శి ఆబోతుల శ్యామ్ సుందర్, జిల్లా అధ్యక్షులు రాయపాటి రామరాజు, శరగోపం పార్ధసారధి, రామ్ తరుణ్ తదితరులు మాట్లాడారు. హిందువుల ఐక్యతా సాధన ధ్యేయంగా ఈ నెల 20వ తేదీ ఆదివారం అయోధ్య మైదానంలో హైందవ శంఖారావం పేరిట భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం అఖండ హెూమం, సాయంత్రం శోభాయాత్ర ర్యాలీ, అనంతరం ప్రముఖ ఆధ్యాత్మిక గురువులైన శ్రీ రాధా మనోహర్ దాస్, భారతీయం సత్యవాణి, సురేశ్వరానంద యోగి మహారాజ్, శ్రీ యోగి అతిధేశ్వరానంద పర్వత తదితరుల ఆధ్యాత్మిక ప్రసంగాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాలనాయుడు, కళ్యాణ్ కుమార్, రామ్, రాజేష్, శివ కుమార్, గౌరీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాల ఆవశ్యకతపై వ్యాసరచన పోటీలు



**విజయనగరం (ప్రభాత వార్త) :** జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా జిల్లా గ్రంథాలయ సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు గ్రంథాలయాల ఆవశ్యకతపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. సంఘం ప్రధాన కార్యదర్శి కె.దయానంద్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు, పుస్తక పఠనం పెంపొందించేందుకు ఈ వ్యాసరచన పోటీలు దోహదపడతాయన్నారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రముఖుల చేతులమీదుగా సర్టిఫికెట్లు, బహుమతులు అందజేస్తామని తెలిపారు. విద్యార్థులంతా ఇప్పటి నుండే గ్రంథాలయాలకు వెళ్లడం అలవాటు చేసుకోవాలని, అవసరం మేరకు తప్పా సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపకులు అబ్దుల్ రవూఫ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంచన, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కియన్ కెమికల్స్ షేరు ర్యాలీ

**ముంబై, నవంబరు 18:** కరోనా వచ్చిన తర్వాత చాలా కెమికల్ కంపెనీలు వేగంగా వృద్ధి చెందుతున్నాయి. ఈ క్రమంలో వాటి షేర్ల ధరలు గణనీయంగా పెరిగాయి. అయితే ఇదే రంగంలో వ్యాపారం చేస్తున్న ఆర్కియన్ కెమికల్స్ కంపెనీ ఐపిఒగా లిస్ట్ కాబోతోంది. అయితే మార్కెట్లోకి రాక ముందే ఈ స్టాక్ తన దూకుడుతో రికార్డులు సృష్టిస్తోంది. స్పెషాలిటీ కెమికల్స్ మేకర్ ఆర్కియన్ కెమికల్ ఐపిఒలో షేర్ల కేటాయింపు ఖరారైంది. ఇప్పుడు అందరి దృష్టి షేర్ల లిస్టింగ్‌పైనే ఉంది. కెమికల్ కంపెనీ ఐపిఒ మార్కెట్లో అధిక స్పందనను పొందింది. 32.23 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. గ్రే మార్కెట్‌లో కంపెనీ షేర్లకు కూడా బలమైన స్పందన కనిపించడం దీనిని రుజువు చేస్తోంది. ఆర్కియన్‌కెమికల్ షేర్ల గ్రే మార్కెట్ ప్రీమియం నిరంతరం పెరగడం దానిపై ఆసక్తిని మరింతగా పెంచుతోంది. ఆర్కియన్ కెమికల్ గ్రే మార్కెట్ ప్రీమియం ప్రస్తుతం రూ.112 కి చేరుకుంది. దీంతో మార్కెట్ నిపుణులతో పాటు అనేక మంది రిటైలర్లను కూడా ఈ ఐపిఒ




ఆకర్షిస్తోంది. అయితే ఈ ఐపిఒ సోమవారం నుంచి స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ కావచ్చని తెలుస్తోంది. ఈ ఐపిఒ షేర్ల ధర బ్యాండ్ రూ.386-407గా కంపెనీ నిర్ణయించింది. లిస్టింగ్ సమయంలో స్టాక్ మంచి ప్రీమియం ధరను పొందగలదని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అంచనాల ప్రకారం ఇది రూ.519 స్థాయిలో లిస్ట్ చేయవచ్చు. ఆర్కియన్ కెమికల్ పబ్లిక్ ఇష్యూకి ముందు యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.658 కోట్లు సమీకరించింది. కెమికల్ కంపెనీ 16 కోట్ల షేర్లను యాంకర్ ఇన్వెస్టర్లకు ఒక్కో షేరుకు రూ.407 చొప్పున ఇప్పటికే కేటాయించింది. కంపెనీలో పెట్టుబడులు పెట్టిన వాటిలో గోల్డ్‌మన్ శాక్స్, అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ, బిఎన్‌పి పారిబాస్, గవర్నమెంట్ పెన్షన్ ఫండ్ గ్లోబల్, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్, డిఎస్‌పి స్మాల్‌క్యాప్ ఫండ్, టాటా మ్యూచువల్ ఫండ్, ఎస్‌బిఐ మ్యూచువల్ ఫండ్, నిప్పన్ ఇండియా ఎంఎఫ్, ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలున్నాయి.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 18:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం స్వల్ప నష్టాల్లో ముగిసాయి. సూచీలు ఆద్యంతం ఒడుదుడుకుల్లోనే కొనసాగాయి. అయితే కొను గోళ్ల మద్దతుతో ఇంట్రాడే కనిష్టాల వద్ద మాత్రం భారీగా పుంజుకున్నాయి. కానీ పూర్తిస్థాయి లాభాల్లోకి మాత్రం రాలేక పోయాయి. ఇటీవల గరిష్టాలకు చేరిన సూచీలు మళ్లీ దిగజారుతున్నాయి. సెన్సెక్స్ చివరికి 87.12 పాయింట్లు క్షీణించి 61,663.48 పాయింట్ల వద్ద నిలిచింది. అదేవిధంగా నిఫ్టీ కూడా 36.25 పాయింట్లు నష్టపోయి 18,307.65 పాయింట్ల వద్ద నిలిచింది. హిందుస్థాన్ యూనిలీవర్, ఏసియన్ పెయింట్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఇన్ఫోసిస్, హెచ్‌డిఎఫ్‌సి, యాక్సిస్ బ్యాంకు, టెక్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు



లాభాల్లో ముగిసాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి సుజుకీ, బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎన్‌టిపిసి, భారతీఎయిర్‌టెల్, ఐటిసి, విప్రో, అల్ట్రాటెక్ సిమెంట్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఇటీవలే మార్కెట్లో లిస్టయిన బికజీ ఫుడ్స్ ఇంటర్నేషనల్ షేర్లు శుక్రవారం 6.90శాతం క్షీణించి రూ.314.50 వద్ద నిలిచింది. యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా మార్కెట్ విలువ రూ.50 వేల కోట్లు అధిగమించింది.

## విమానయాన సంస్థలన్నీ ఎయిరిండియాలోనే !

**న్యూఢిల్లీ, నవంబరు 18:** తమ ఆధ్వర్యంలోని అన్ని విమానయాన సంస్థల్ని ఎయిరిండియాతో కలిపే యోచనలో టాటా సన్స్ ఉన్నట్లు తెలిసింది. ఈ మేరకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ఇద్దరు కీలక వ్యక్తులు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఎయిరిండియాను సొంతం చేసుకున్న టాటా గ్రూప్, దాని పునరుద్ధరణలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో విస్తారా బ్రాండ్‌ను పూర్తిగా రద్దు చేసుకునే యోచనలో టాటా సన్స్ ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం సింగపూర్ ఎయిర్‌లైన్స్‌తో కలిసి టాటా గ్రూప్ ఈ విమానయాన సంస్థను నిర్వహిస్తున్న విషయం విదితమే. ఈ మేరకు విలీనం తర్వాత ఏర్పడే పెద్ద సంస్థలో ఎస్‌ఐఎకు ఇవ్వాల్సిన వాటాపై చర్చలు కొనసాగుతున్నాయని సమాచారం. దీనిపై ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అయితే టాటాతో ఉన్న భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవడానికి చర్చలు కొనసాగుతున్నాయని ఇటీవల ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో ఎస్‌ఐఎ పేర్కొనడం విశేషం. విస్తారాతో పాటు ఎయిరేషియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌ను కూడా ఎయిరిండియాలోనే కలపాలన్నది టాటాల ప్రణాళిక.



# ట్విట్టర్ ఉద్యోగుల భోజనం వంద కోట్లు

**వాణిజ్యం**

**వాషింగ్టన్, నవంబరు 18:** ట్విట్టర్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు మధ్యాహ్న భోజన ఖర్చు కోట్లల్లో ఉంటుందని ఆ సంస్థ అధినేత ఎలాన్ మస్క్ చెప్పారు. అమెరికా శాన్ ఫ్రాన్సిస్కో కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు లంచ్ ఉచితంగా అందించేందుకు యేడాదికి దాదాపు 100 కోట్ల రూపాయలు ఖర్చు అవుతోందని తెలిపారు. ఇకపై మధ్యాహ్న భోజన ఖర్చులను ఉద్యోగులే భరించాలని మస్క్ ఇటీవలే ఆదేశాలు జారీచేశారు. ఈ నేపథ్యంలో మస్క్‌పై విమర్శలు వస్తున్నాయి. అయితే ఒక్కో ఉద్యోగికి మధ్యాహ్న భోజన ఖర్చు చాలా ఎక్కువగా ఉందని ఆయన చెప్పారు. అలాగే ఆఫీసుకు ఎవ్వరూ రాకపోవడంతో చాలా ఆహారం వృథా అవుతోందన్నారు. అందుకే ఉచిత భోజన సదుపాయం తొలగింపు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అయితే చెబుతున్న దానిలో నిజం లేదని ట్విట్టర్ మాజీ ఉద్యోగి ఒకరు తెలిపారు. కంపెనీలో పని చేస్తున్న ఉద్యోగులే భోజనానికి రోజూ 20 నుంచి 25 డాలర్లు ఖర్చు చేస్తున్నారని, అలాగే ఆఫీసుకు రోజు 20 నుంచి 50శాతం మంది ఉద్యోగులు వస్తున్నారన్నారు. కానీ సదరు మాజీ ఉద్యోగి వాదనలను ఖండించిన మస్క్ మరిన్ని వివరాలను వెల్లడించారు. శాన్‌ఫ్రాన్సిస్కోలో ఉన్న ఉద్యోగుల ఆహార సేవ కోసం సంవత్సరానికి 13 మిలియన్ డాలర్లను ట్విట్టర్ ఖర్చు చేస్తుందని ట్వీట్ చేశారు. భారత



కరెన్సీలో దీని విలువ 100 కోట్ల రూపాయలు. ఒక్కో లంచ్‌కు దాదాపు 400 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.32వేలు ఖర్చు అవుతుందని మస్క్ గతంలో పేర్కొన్నారు. ఇక రికార్డుల ప్రకారం గరిష్టంగా 25శాతం ఉద్యోగులు మాత్రమే ఆఫీసులకు వస్తున్నారని చెప్పారు. సగటు ఆక్యుపెన్సీ 10శాతం కంటే తక్కువగా ఉందన్నారు. సిద్ధంగా ఉన్న అల్పాహారం తినే వారికంటే తిరిగి అల్పాహారం తయారు చేసుకునే వారే ఎక్కువ అన్నారు. అలాగే కార్యాలయంలో రాత్రి పూట ఎవ్వరూ ఉండడం లేదు కాబట్టి వాళ్లు రాత్రి భోజనం గురించి ఆలోచించడమే లేదని అన్నారు. సంస్థలో ఖర్చులు తగ్గించేందుకు మస్క్ ఇప్పటికే కఠిన నిర్ణయాలు తీసుకున్న నేపథ్యంలో ఉద్యోగులకు భోజనానికి ఛార్జీ విధించాలనే ఆయన నిర్ణయం ఆశ్చర్యం కలిగించడం లేదు.

## డబ్బులు వృథా చేయకండి: ప్రజలకు బెజోస్ సూచన

**వాషింగ్టన్, నవంబరు 18:** ఖర్చు విషయంలో దిగ్గజ వ్యాపారవేత్త, అమెజాన్ సిఇఒ జెఫ్ బెజోస్ సూచనలు చేశారు. ఆర్థిక మాంద్యం ముంచుకొస్తుందని హెచ్చరించిన ఆయన కొన్ని చిట్కాలు చెప్పారు. ఈ హాలీడే సీజన్‌లో అనవసర ఖర్చులకు దూరంగా ఉండాలని, డబ్బు దాచుకోవాలని ఓ అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. 'మీరు ఒక పెద్ద టివి కొనుగోలు చేయాలనే ఆలోచనలో ఉన్నారా, కాస్త ఆగండి. మీ నగదును మీ దగ్గరే ఉంచుకోండి. టివి, ఫ్రిజ్ కారు ఏదైనా కావొచ్చు. రిస్క్‌కు కాస్త దూరంగా ఉండండి. వ్యాపారాన్ని విస్తరించేందుకు పెట్టుబడి విషయంలో కూడా చిన్న వ్యాపారవేత్తలు కాస్త ఆలోచించండి. కొనుగోలుకు బదులు నగదు నిల్వలు పెంచుకోండి. అంతా మంచి జరగాలని కోరుకుందాం. అలాగే కష్టకాలానికి కూడా సిద్ధంగా ఉందాం అని బెజోస్ సూచించారు.




## ఉద్యోగుల రాజీనామాల వార్తలతో 'రిప్‌ట్విట్టర్'

**వాషింగ్టన్, నవంబరు 18:** ఎలాన్ మస్క్ బాధ్యతలు చేపట్టాక ట్విట్టర్‌లో నెలకొన్న గందరగోళ పరిస్థితిపై ఇంటర్నెట్‌లో మీమ్స్ వెల్లువెత్తాయి. మస్క్ భారీ ఎత్తున ఉద్యోగులను తొలగించడం సంచలనం సృష్టించింది. ఇటీవల ట్విట్టర్‌లో ఎక్కువ గంటలు పనిచేయాలంటూ మస్క్ అల్టిమేటం జారీచేయడం వివాదాస్పదంగా మారింది. ఈ నేపథ్యంలో ఉద్యోగులు సామూహికంగా రాజీనామాలు చేస్తున్నారు.. ఇటీవల మస్క్ కీలక సభ్యులతో సమావేశం నిర్వహిస్తుండగానే కొందరు వెళ్లిపోయితున్నారు. చాలా మంది ఉద్యోగులు రాజీనామా విషయంలో ఇక టైమ్ వృథా చేయకూడదని భావిస్తున్నారు. ట్విట్టర్‌లోని ఈ పరిస్థితి మీమ్ క్రియేటర్లకు చేతినిండా పని దొరికినట్లయింది. రిప్‌ట్విట్టర్‌తో మీమ్స్ వెల్లువెత్తాయి. మరోవైపు అల్టిమేటం జారీచేస్తూ పంపిన ఫారం సమర్పించడానికి కొన్ని గంటలు మాత్రమే మిగిలి ఉండగా, మస్క్ ఉద్యోగులకు ఓ లేఖ రాసినట్లు తెలుస్తోంది. అందులో ఉద్యోగుల్ని బతిమిలాడినట్లు తెలిసింది. అలాగే కంపెనీ లోని కొంత మంది కీలక వ్యక్తులతో సమావేశం కూడా నిర్వహించినట్లు సమాచారం. అయినప్పటికీ, ఉద్యోగులు వెనక్కి తగ్గడం లేదని



తెలుస్తోంది. ఎవరూ సంస్థ కార్యకలాపాలకు సంబంధించిన విషయాలను బహిర్గతం చేయొద్దని ఉద్యోగులను కోరారు.

## టాంజానియా పోలీసులకు అశోక్ లేలాండ్ వెహికిల్స్

**టాంజానియా, నవంబరు 18:** వాహన తయారీ సంస్థ అశోక్ లేలాండ్ తాజాగా టాంజానీయి పోలీసు బలగాలకు 150 వాహనాలను సరఫరా చేసింది. వీటిలో సిబ్బంది ప్రయాణించేందుకు కావాల్సిన బస్‌లు, పోలీసు ట్రూప్ క్యారియర్స్, అంబు లెన్స్‌లు, రికవరీ ట్రక్స్, సరుకు రవాణా వాహనాలు ఉన్నాయి. టాంజానియా పోలీసు బలగాలు ఇప్పటికే అశోక్ లేలాండ్ తయారీ 475 వాహనాలను వినియోగిస్తున్నాయి. మరిన్ని వాహనాలను టాంజానియాకు సరఫరా చేయనున్నట్లు ప్రకటించింది.







Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.